



19 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

బుధవారం 26-11-2025 పేజీలు : 21


# అంతర్జాతీయ మ్యాచ్‌కు ఏర్పాట్లు

2వ పేజీలో



- మధురవాడ స్టేడియం వేదికగా డిసెంబర్ 6 న వన్ డే పోరు
- భారత్ - దక్షిణాఫ్రికా మ్యాచ్ కు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు
- ఏసీఏ-వీడీసీఏ మైదానంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం ప్రణాళిక
- క్రికెట్ జట్లు వారి బృందాల భద్రత కోసం ప్రత్యేకంగా పోలీస్ అధికారులను నియామకం
- భారీ బందోబస్తు తో మ్యాచ్ నిర్వహణ

సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చి

## త్వరలో సింహాచలం దేవస్థానం

# ట్రస్టు బోర్డు?

6 లో

- పదవుల కోసం ఎదురుచూస్తున్న ఆశావహులు
- పార్టీ జెండా మోసిన నాయకులకే పట్టం కట్టేందుకు ప్రయత్నాలు ?
- కూటమి నేతలలో కొందరికి ఛాన్స్
- సిట్టింగ్ సభ్యులకు నో ఛాన్స్..?
- అప్పుడే మొదలైన పైరవీలు
- ఎమ్మెల్యేల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న నేతలు



# ఉత్తరాంధ్ర లో అంచనాల కమిటీ పర్యటన

- విశాఖ చేరుకున్న కమిటీ చైర్మన్,సభ్యులు

6వ పేజీలో

# దూకుడు పెంచిన చిన్న శ్రీను..

- భీమిలిలో బలోపేతమవుతున్న వైసిపి
- కూటమినేతలకు చుక్కలు చూపిస్తున్న చిన్న శ్రీను
- ఘోర ఓటమి తర్వాత పార్టీ కార్యకర్తలలో జోష్ పెంచిన చిన్న శ్రీను
- మండలాల్లో జోరు పెంచిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ
- కూటమి నాయకులకు తలనొప్పిగా మారిన చిన్న శ్రీను రాజకీయ వ్యూహాలు
- ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళుతున్న చిన్న శ్రీను
- తండ్రి బాటలోనే సిరమ్మ



2వ పేజీలో

## మార్గశిర మాస తొలి గురువారం పూజలకు సర్వం సిద్ధం..





6వ పేజీలో

# అంతర్జాతీయ మ్యాచ్ కు ఏర్పాట్లు..

(విశాఖ స్పోర్ట్స్ : మేజర్ న్యూస్)

విశాఖ వేదికగా డిసెంబర్ 6న జరగనున్న భారత్-దక్షిణాఫ్రికా పురుషుల వన్డే మ్యాచ్ కు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు. భారత్-దక్షిణాఫ్రికా పురుషుల వన్డే మ్యాచ్‌ను విజయవంతం చేయడానికి చేపడుతున్న ఏర్పాట్లపై మంగళవారం సాయంత్రం విశాఖపట్నం లోని ఏసీఏ-వీడీసీఏ మైదానంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్ర ప్రసాద్, నేతృత్వంలో జరిగిన ఈ సమావేశం లో మ్యాచ్‌కు సంబంధించిన భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, మైదానం నిర్వహణ, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి కీలక అంశాలపై అధికారులు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖ బ్రత బాగ్చి మాట్లాడుతూ ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ప్రత్యేకించి ప్రవేశ ద్వారాల వద్ద రద్దీని నియంత్రించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రతను నిర్ధారించడానికి పార్కింగ్ ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని సమర్థవంతమైన కమ్యూనికేషన్ కోసం అప్ గ్రేట్ చేయబడిన కేంద్రీకృత పబ్లిక్ అడ్రెస్సింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు క్రికెట్ జట్లు వారి బృందాల భద్రత కోసం ప్రత్యేకంగా పోలీస్ అధికారులను నియమించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ అంతర్జాతీయ మ్యాచ్ నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విశాఖ నగరం ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకుని జట్లు ప్రయాణించే మార్గాల్లోనూ ఇతర ముఖ్య ప్రాంతాల్లోనూ సుందరీ కారణంగా పనులు వేగవంతం చేయాలని ఆయన సూచించారు. అనంతరం జివిఎంసీ కమిషనర్ కెతన్ గార్గ్ మాట్లాడుతూ ఈ మ్యాచ్ జీరో వేస్ట్ మేనేజ్మెంట్ తో మ్యాచ్ ను నిర్వహించడానికి ఏసీఏ తో కలిసి సన్నాహాలు చేస్తున్నామని పారిశుద్ధ సమస్యలు ఎక్కడ తలెత్తకుండా సిబ్బందిని ఏర్పాటు చేయనున్నామని స్టేడియంలో జీవీఎంసీ ఆధ్వర్యంలో త్రాగునీటిని అందించేందుకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశం లో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) కౌన్సిలర్ విష్ణు దొంతు , ఎసిఏ స్టేడియం చైర్మన్ ప్రశాంత్, విశాఖపట్నం డిసిపి - 1 సిహెచ్ మణికంఠ , డిసిపి డి.మేరీ ప్రశాంతి, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీస్, ఫైర్ డిపార్ట్మెంట్, ఎపిఈపిడిసిఎల్ విభాగం అధికారులతో పాటు ఎసిఏ సిబ్బంది పాల్గొన్నారు.

## 23 వ వార్డు పరిశీలకులుగా కన్నేటి సుబ్బారెడ్డి

**ఆరిలోవ, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,12వ వార్డు ఆరిలోవ ప్రాంతానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు, ప్రస్తుత రాష్ట్ర మునిసిపల్ విభాగం ప్రధాన కార్యదర్శి కన్నే టి సుబ్బారెడ్డి కి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జీవీఎంసీ, 23 వార్డు వైసిపి పార్టీ పరిశీలకులుగా నగర అధ్యక్షులు కేకే రాజు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు నియమితులు జారీ చేశారు. ఇంత చక్కటి అవకాశం కల్పించిన వైసీపీ నగర అధ్యక్షులు కేకే రాజుకు, విశాఖ తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావు కు, 12 వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి రామన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం అందరినీ కలుపుకొని రానున్న జీవీఎంసీ ఎన్నికల్లో 23 వార్డు లో వైసీపీ అభ్యర్థిని అఖండ విజయంతో గెలిపించే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.



# దూకుడు పెంచిన చిన్న శ్రీను

**పద్మనాభం, నవంబర్ 13, మేజర్‌న్యూస్:** విశాఖలో అత్యంత కీలకమైన నియోజకవర్గం భీమిలి. ఈ నియోజకవర్గంలో పోటీ చేసేందుకు అన్ని పార్టీల నుంచి కీలక నేతలు ఎన్నికల సమయంలో ముందుకు వస్తుంటారు. ఒక విధంగా చెప్పాలంటే విశాఖకు భీమిలి నియోజకవర్గం ఒక ఆయువుపట్టు లాంటిది. ఈ నియోజకవర్గంలో ఏ పార్టీ అభ్యర్థి గెలిస్తే, ఆ పార్టీ అధికారంలోకి వస్తుందనే సెంటిమెంట్ కూడా నడుస్తూ ఉంది. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సరే ప్రధాన పార్టీలకు చెందిన కీలక నేతలు తమకు భీములే నియోజకవర్గ కేటాయించాలని అధిష్టానం ముందు తేల్చి చెప్పడం జరుగుతూ ఉండేది. ఏ నియోజకవర్గానికి అంత డిమాండ్ ఉంది. గతంలో వైసిపి నుంచి అవంతి శ్రీనివాసరావు ఎమ్మెల్యే గెలిచారు. తర్వాత టిడిపి నుంచి గంటా శ్రీనివాసరావు గెలిచారు. వీరిద్దరూ గురుశిష్యులైనప్పటికీ కూడా వీరి గురి ఎప్పుడు భీమిలి నియోజకవర్గం పైనే ఉండేది. అయితే ఈసారి మళ్లీ వైసీపీ వస్తుందని, మెజార్టీ సీట్లు సాధిస్తుందని, జగన్ మోహన్ రెడ్డి మళ్లీ తిరిగి ముఖ్యమంత్రి అవుతారని చాలామంది భావించారు. కానీ ఊహించని విధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగింది. భీమిలి లో వైసీపీ అభ్యర్థి పై గంటా శ్రీనివాస్ రావు మెజార్టీ ఓట్ల తోనే గెలుపొందారు. భీమిలి నియోజకవర్గంలో ఎక్కడ కూడా వైసిపి అనే పేరు ప్రస్తావనకు రాకూడదని కూటమి ప్రభుత్వం భావించింది. ఈ క్రమంలోనే వైసీపీ నుంచి టిడిపికి వలసలు ప్రారంభమయ్యాయి. ఈ విషయంలో భీమిలి టిడిపి నాయకులు అలాగే ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చాలా గట్టిగా ప్రయత్నాలు చేశారు. ఇక పూర్తిగా వైసిపి ద్వితీయ నాయకత్వం అలాగే కార్యకర్తలు, పార్టీ అభిమానులు టిడిపి లేదా జనసేన పార్టీలో చేర అవకాశాలు పుష్కలంగా ఉన్నట్లు ప్రచారం జరిగింది. భీమిలి నియోజకవర్గం పార్టీ సమన్వయకర్తగా మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఎప్పుడైతే బాధ్యతలు చేపట్టారో కూటమి ప్రభుత్వానికి ముప్పు తిప్పలు తప్పలేదు. వారు ఆశించింది జరగలేదు. చిన్న శీను తనపై జగన్మోహన్ రెడ్డి పెట్టుకున్న నమ్మకాన్ని ఉమ్ము చేయకుండా భీమిలిలో వైసిపి బలోపేతానికి అహర్నిశలు కష్టపడుతూ వస్తున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో వైసీపీ భీమిలి మాజీ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు పార్టీని వదిలి వెళ్లిపోవడం వైసీపీకి గట్టి దెబ్బ తగిలింది. ఇక ఆ పార్టీ చేరుకునే అవకాశం లేదని రాజకీయ పండితులు కూడా నిర్ధారణ చేశారు. కానీ చిన్న శ్రీను రంగప్రవేశంతో అంతా తారుమారు అయింది. పార్టీ క్యాడర్ను కాపాడుకుంటూ ,పార్టీ పటిష్టతకు అహర్నిశలు కృషి చేస్తూ వస్తున్నారు. పార్టీకి వెన్ను దన్నుగా నిలిచి ద్వితీయ స్థాయి నాయకులు అలాగే పార్టీ అభిమానులు పార్టీని వీడకుండా వారికి భరోసా ఇచ్చి వారి కష్టసుఖాలలో నేనున్నానంటూ ముందు ఉండి వారి కుటుంబంలో ఒక సభ్యుడిగా మారిపోయారు. ఇప్పుడు భీమిలి నియోజకవర్గంలో చిన్న శ్రీను అంటే ఎమ్మెల్యే కంటే ఎక్కువగా చూస్తున్నారు అక్కడ ప్రజలు. చిన్న శ్రీను పట్ల ప్రజలకు నమ్మకం ఏర్పడింది. ఆయన ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తూర్పారాబడుతున్నారు. ప్రజల తరఫున ఉద్యమిస్తున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నారు. భవిష్యత్తులో ఎక్కడ మళ్లీ ఎన్నికలు ఈసారి వైసీపీ కచ్చితంగా గెలుస్తుంది అనే భరోసాని ఆయన కల్పిస్తున్నారు.

### దూకుడు పెంచిన చిన్న శ్రీను..

2024 ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఘోర ఓటమి పాలైన సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా 11 సీట్లు మాత్రమే గెలిచిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కార్యకర్తలు తీవ్ర ఆందోళనకు గురయ్యే పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో పార్టీలో ఉన్న ముఖ్య నాయకులు ఘోర ఓటమి చవిచూసిన తర్వాత, గ్రామ స్థాయిలో పనిచేసే నేతలు కూడా పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టలేని పరిస్థితి వచ్చింది. మరీ ముఖ్యంగా విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గంలో ఘోర ఓటమి చూసిన అవంతి శ్రీనివాసరావు పార్టీకి రాజీనామా చేసి, కష్టకాలంలో పార్టీని ఒంటరిగా విడిచిపెట్టి వెళ్లిపోయారు. ఇలాంటి తరుణంలో పార్టీకి దన్నుగా ఉండే నాయకుడు లేకుండా పోయారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర రాజకీయాలలో అవంతి శ్రీనివాసరావుకు సముకుచిత స్థానం కల్పించినా,పార్టీని పార్టీ కార్యకర్తలను దిక్కుతోచని స్థితిలో విడిచిపెట్టి వెళ్లిపోయారు. ఇటువంటి సమయంలో రాష్ట్ర రాజకీయాలలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన భీమిలి నియోజకవర్గం పార్టీ సమన్వయకర్తగా మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)కు జగన్మోహన్ రెడ్డి బాధ్యతలను అప్పగించారు.

### మండలాల్లో వైసిపి జోరు..!

ఘోర ఓటమి తర్వాత పార్టీని ముందుండి నడిపిస్తారనుకునే అవంతి శ్రీనివాసరావు పార్టీని విడిచిపెట్టడంతో పద్మనాభం మండలంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తీవ్ర నిరాశకు లోనయ్యారు. అప్పటికే మండల నాయకత్వం వహిస్తున్న ఎంపీపీ కంటుబోతు రాంబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గిరిబాబు , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోరాడ లక్ష్మణరావు వీరి ముగ్గురు ఆధ్వర్యంలో పార్టీ బలంగా ఉన్నప్పటికీ, రాష్ట్రస్థాయిలో పార్టీ ఘోర ఓటమి పాలవడంతో మండలంలో ఉన్న నాయకత్వం కూడా చతికిల పడినట్లు అయింది. ఇటువంటి సమయంలో భీమిలి నియోజకవర్గం సమన్వయకర్తగా బాధ్యతలు స్వీకరించిన మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) చాలా తక్కువ సమయంలో మండలంలో ఉన్న పార్టీ కార్యకర్తలలో జోష్ పెంచారు. మండల స్థాయిలోనే కాకుండా గ్రామస్థాయిలో ఉన్న కార్యకర్తలకు కూడా చిన్న శ్రీను అందుబాటులో ఉండడంతో తీవ్ర నిరాశతో ఉన్న పార్టీ కార్యకర్తలకు కొండంత ధైర్యం వచ్చినట్లు అయ్యింది. కార్యకర్తల కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా 24 గంటలు అందుబాటులో ఉండే పరిస్థితిని తీసుకొచ్చారు.

### కూటమి నాయకులకు తలనొప్పిగా మారిన చిన్న శ్రీను రాజకీయ వ్యూహాలు..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మండలంలో ఉన్న కొంతమంది కార్యకర్తలను కూటమి ప్రభుత్వం ఇబ్బంది పెట్టే పరిస్థితి వచ్చింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని విడిచిపెట్టి తమ పార్టీలో చేరాలని కూటమి ప్రభుత్వం నుండి ఒత్తిళ్లు వస్తున్నప్పటికీ పార్టీకి ముఖ్యమైన ఒక్క కార్యకర్తను కానీ,నాయకులను గాని పార్టీ నుండి తీసుకుని వెళ్లలేక పోయారు. పార్టీ ఘోర ఓటమి తర్వాత పార్టీ క్యాడర్ మొత్తం ఖాళీ అవుతుందనుకున్న సమయంలో చిన్న శ్రీను రాజకీయ వ్యూహంతో కూటమి ప్రభుత్వం కు చెక్ పెట్టారు. గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు పార్టీ క్యాడర్ ను దెబ్బ కొట్టాలన్న కూటమి ప్రభుత్వం యొక్క ఆశలపై చిన్న శ్రీను నీళ్లు చల్లటమే కాకుండా, అతి తక్కువ సమయంలో పార్టీని బలోపేతం చేశారు. పార్టీ కార్యకర్తలలో పార్టీ మారాలనే ఆలోచన రాకుండా చేశారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా నేను ఉన్నాననే ధైర్యాన్ని చిన్న శ్రీను కార్యకర్తలలో నింపారు. అంతేకాకుండా ఇంత తక్కువ సమయంలో మండలంలోనే కాకుండా గ్రామస్థాయిలో కూడా కమిటీలను నియమించి పార్టీ బలోపేతంపై దృష్టి సారించారు. ఇంత పక్కా వ్యూహంతో మండలంలో రాజకీయం చేస్తున్న చిన్న శ్రీను ను చూసి కూటమి ప్రభుత్వం యొక్క నాయకులకు తలలు పట్టుకునే పరిస్థితి వచ్చింది. మరీ ముఖ్యంగా ఏ కార్యకర్త ఇంట్లో శుభకార్యం జరిగినా, ఏ గ్రామంలో పండగ జరిగినా, ఏ కుటుంబంలో కష్టం వచ్చినా చిన్న శ్రీను హాజరవటం చూసి సొంత పార్టీ కార్యకర్తలు సహితం ఆశ్చర్యానికి గురవుతున్నారు.

### ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్న చిన్న శ్రీను..

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజలకు నష్టం కలిగించేటటువంటి ఏ నిర్ణయం తీసుకున్నా, అటువంటి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి చిన్న శ్రీను బలంగా తీసుకెళ్తున్నారు. పార్టీ తరుపున ఏ చిన్న కార్యక్రమం మండలంలో చేపట్టిన కూడా చిన్న శ్రీను హాజరవుతున్నారు. మరి ముఖ్యంగా ఉత్తరాంధ్రలోనే ప్రభుత్వ వైఫల్యాలను ఇంత బలంగా తీసుకెళ్లడంలో చిన్న శ్రీను ను మించిన నాయకుడే లేరని పార్టీ కార్యకర్తలలో సహితం చర్చకు రావడం గమనార్హం. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీని బలోపేతం చెయ్యటానికి చేపట్టిన ప్రతీ కార్యక్రమాన్ని మండలంలో దిగ్విజయంగా నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా రైతు పోరుబాట, ఎరువులపై పోరాటం, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ వంటి కార్యక్రమాలను ఉత్తరాంధ్రలో ఉన్న నియోజకవర్గాలలో భీమిలి నియోజకవర్గంలోనే ఎక్కువసార్లు నిర్వహించడం గమనార్హం. నియోజకవర్గ స్థాయిలో ఏ కార్యక్రమాలు నిర్వహించిన మండలంలో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త కూడా హాజరయ్యే విధంగా కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ప్రభుత్వ కాలేజీలను ప్రైవేటీకరణ చేయకుండా పార్టీ నవంబర్ 12 న భీమిలిలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి పద్మనాభం మండలం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీగా హాజరవ్వటం చూసి కూటమి నాయకులు సైతం చర్చించుకునేలా చేసింది. ఇంత తక్కువ సమయంలో పార్టీని బలోపేతం చేసిన చిన్న శ్రీను వంటి గొప్ప నాయకుడు భీమిలి నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా రావటం తమ పార్టీ అదృష్టంగా కార్యకర్తలు భావిస్తున్నారు.

### తండ్రి బాటలోనే సిరమ్మ..

మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె సిరి సహస్ర (సిరమ్మ) తండ్రి బాటలోనే నడుస్తుంది. చిన్న శ్రీను సోల్జర్స్ అనే ఒక ఎన్జీవోస్ ఏర్పాటు చేసి కష్టం లో ఉన్న ప్రతి కార్యకర్తకు సహాయ సహకారాలు అంది స్తున్నారు. చిన్న శ్రీను విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తుం డడం చేత, తండ్రికి చేదోడు ఓదోడుగా ఉంటూ పార్టీ కార్యక్రమంలో ఉత్సా హంగా పాల్గొనడం జరుగుతుంది. ఒక విధంగా చెప్పాలంటే కార్యకర్తలలో జోష్ నింపే విషయంలో తండ్రినే మించిపోయిందని చెప్పవచ్చు. అందరూ ఆశ్చర్యపోయే విధంగా చిన్న వయసులోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వాళ్ళ కుటుంబాలకు మాత్రమే కాకుండా ఏ పేదవాడికి ఏ కష్టం వచ్చినా ముందుండి చిన్న శ్రీను సోల్జర్స్ ద్వారా సాయాన్ని అందిస్తున్నారు. ఒకవైపు చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలుగా, మరొకవైపు రాజకీయాలలో పార్టీ కార్యకర్తలకు ఒక సోదరిగా ముందుండి తన దృష్టికి వచ్చిన ఏ సమస్యనైనా పరిష్కరిస్తున్నారు.



# పుట్టిన పిల్లలపై చిన్నతనం నుంచే తగినంత శ్రద్ధ ను తల్లిదండ్రులు వహించాలి




**విశాఖఎడ్యుకేషన్, నవంబవర్ 25, మేజర్‌న్యూస్:** పుట్టిన పిల్లలపై చిన్నతనం నుంచే తల్లిదండ్రులు శ్రద్ధవహించాలని ఆంధ్రాయూనివర్శిటీ సైకాలజీ విభాగం హెడ్, ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.వి.ఆర్. రాజు అన్నారు. మంగళవారం విశాఖ పబ్లిక్ లైబ్రరీలో హూమన్ రైట్స్ సెల్. ఓఎన్ జిఏ. ఎస్ఏహెచ్ఎస్ ఆధ్వర్యంలో ది ఇంటర్నేషనల్ డే ఫర్ ది ఎలిమినేషన్ ఆఫ్ వైలన్స్ ఎగేనిస్ట్ ఉమెన్ ఈవెంట్ పై సదస్సు జరిగింది. ఈసందర్భంగా ఆచార్య ఎం.వి.ఆర్. రాజు ముఖ్యఅతి థిగా హాజరై సురక్షితమైన, మరింత న్యాయమైన సమాజం కోసం సానుకూల సామాజిక మార్పును ప్రోత్సహించాలన్నారు. భారత దేశంలో పురుషులు, మహిళలు 67 సంవత్సరాలు మాత్రమై జీవించడం జరుగుతున్నారని, మిగతా దేశాల్లో 90 నుంచి 95 ఏళ్ల జీవిస్తున్నారని దీనికి కారణం దేశంలో మధుమేహం వ్యాది. కేన్సర్ వ్యాధి తదితర వ్యాదులకు గురి అవుతున్నారన్నారు. దీనికి కారణం హైపర్ టెన్సన్ కారణంగా తెలిపారు. లైఫ్ స్టైల్ డవలప్ మెంట్ చదవాలని చాలా మంది మేధావులు పుస్తకాలు రచించారని. తాను కూడా రాసానని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రచురించిందన్నారు. ఒకప్పుడు కుటుంబాలు కలిసి ఉండేవని. కుటుంబ పెద్దలు కుటుంబ విలువలు గురించి తెలియజేసేవారని, ఇప్పుడు ఇవన్నీకూడా దూరమయ్యాయన్నారు. పిల్లకు రామాయణం, మహా భారతం, సుమతి శతకం, చందమామ. వంటీ పుస్తకాలు గురించి కుటుంబ పెద్దలు పిల్లలుకు తెలియజేసేవారని ఇప్పుడు ఇవన్ని కనుమరుగై పోన్లు చేతికి ఇస్తున్నారని దీనివలన పిల్లలు ఫోన్లు చూసి మానసికమైన వత్తిడికి గురిహై వివిధ చెడు వ్యసనాలకు కారణంగా మారిందని, వీటిని సరియైన మార్గంలో పెట్టాలంటే ప్రభుత్వం తోపాటు ఉపాధ్యాయులు, పేరెట్స్ శ్రద్ద వహించాల్సి ఉంటుందన్నారు. చక్కని పుస్తకాలు గురించి విషదీకరించాలన్నారు. పూర్వం పెద్ద గృహాలు ఉండేవని, ప్రస్తుతం సెంట్ భూమిలో ఇళ్లు పేదవారికి ఇవ్వడం వలన కుటుంబం అంతా ఒకే గదిలో ఉండడం వలన చాలా అనర్ధాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. జిల్లా కన్జూమర్ ఫోరమ్ మెంబర్ రహీమున్నీషా




బేగం మాట్లాడుతూ పిల్లలు డిజిటల్ వైపు చూస్తున్నారని వాటిని నిరోదించాల్సిన అవసరం ఉందన్నారు. మగపిల్లల పై ఎక్కువగా శ్రద్ధ వహించే విధంగా తల్లిదండ్రులు చర్యలు తీసుకొ వాలన్నారు. వారికి మంచి మార్గంలో నడిపించే బాధ్యత పేరెట్స్ దేనన్నారు. ఆంధ్రా మెడికల్ కళాశాల పూర్వ ఆచార్యులు, గవర్నమెంట్ హాస్పిటల్ ఫర్ మెంటర్ కేర్ డాక్టర్ ఎస్ రాధా రాణి మాట్లాడుతూ పేరెంట్స్ పిల్లల దగ్గర తిటుకోవడం. కొట్టడం వంటి వాటిని చూసి పిల్లలు అవలంబిస్తారని. ఇలాంటి సంఘటనలు చూసిన పిల్లల్లో ఎక్కువగా మానసిక వత్తిడికి లోనవుతారన్నారు. విశాఖ ఉమెన్స్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ ఆర్. మంజుల మాట్లాడుతూ వైలెన్స్ ఉమెన్ ఈవెంట్ అనేది అంతర్జాతీ స్థాయిలో వచ్చిందంటే ఎంత తీవ్రతగా ఉందో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ కార్పొరేటర్ పల్లా చింతల్లి మాట్లాడుతూ మహిళలపై అరాచకాలు ఎక్కువగా ఉంటున్నాయని వీటిని నిరో దించాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న పిల్లపై 60 ఏళ్లు వయస్సుగల వృద్ధులు చేస్తున్న అరాచకం ఇటీవల సోషల్ మీడియా లో కలకలం రేపిందన్నారు. ఇవన్నీ దారణమైన సంఘటనలు గా తెలిపారు. అనంతరం పలువురు వక్తలను సన్మానించారు. ఈ హూమన్ రైట్స్ సెల్ అధ్యక్షులు కె. ఎం. నాయుడు, కార్యదర్శి జె.ఎం. నాయుడు, కోశాధికారి వి. రాము, వి. చంద్రమౌళి, ఎన్ విఎన్ విశ్వనాధం, జి.ఎస్ఎన్. రాజు తదితరులు పాల్గొన్నారు.

## మార్పు కోసం ముందడుగు
## నయి చేతన జండర్ క్యాంపస్ కార్యక్రమం



**ఆనందపురం, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండల సమాఖ్య గ్రామ సంఘం నందు నయి చేతన్ జెండర్ క్యాంపస్ కార్యక్రమం నిర్వహించారు. మార్పు కోసం ముందడుగు అనే ముఖ్యాంశంతో అన్ని డిపార్ట్మెంట్ల సమన్వయం మహిళా సాధికారిక మహిళల పట్ల వివక్షత తొలగింపు, పై అందరికీ అవగాహన కల్పించాలని ఉద్దేశంతో నాలుగు వారాలు ఒక్కొక్క థీమ్ తో మార్పు కోసం ముందడుగు కార్యక్రమం చేపట్టారు.కార్యక్రమంలో మండల సమైక్య నందు గ్రామ సంఘం ప్రెసిడెంట్, కార్యదర్శులు, పోస్టర్ల ర్యాలీతో అవగాహన కల్పించారు. వెలుగు సిబ్బంది గ్రామస్థాయి వివో లు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాములను తనిఖీ



**విశాఖ సిటీ, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** చినగదిలి మండల కార్యాలయం వద్ద ఉన్న ఈవీఎం గోదాములను మంగళవారం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తనిఖీ చేశారు. నెలవారీ తనిఖీల్లో భాగంగా ఆయన గోదాములను తనిఖీ చేశారు. చుట్టు పక్కల పరిసరాలను పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వారానికి ఉన్న సీళ్లను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలపై అక్కడ అధికారులకు, భద్రతా సిబ్బందికి పలు సూచనలు చేశారు. పర్యటనలో భాగంగా విజిటింగ్ రిజిస్టర్లో సంతకం చేశారు. స్థానిక రెవెన్యూ, ఎలక్షన్ సెల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# అంధబాలలకు ఆసరా



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 25, మేజర్ న్యూస్:** బ్రెయిలీ లెర్నింగ్ అసిస్టెంట్ పరికరాన్ని అభివృద్ధి చేసిన గీతం అధ్యాపకుడు బ్రెయిలీ నేర్చుకోవడం దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు చాలా ముఖ్యం, కానీ సాధారణంగా బ్రెయిలీ బోధనకు అధ్యాపకుల నుండి ఎక్కువ సమయం, వ్యక్తిగత దృష్టి అవసరమవుతుంది. ముఖ్యంగా ప్రాథమిక విద్యాభ్యాసం చేసే బాలలలో అన్నివేళలా అధ్యాపకులు దగ్గరే ఉండి బోధన చేయడం సాధ్యపడదు. ప్రత్యేక పాఠశాలలు లేని ప్రాంతాలలో చదువుకోవాలన్న చిన్నారులకు మరీకష్టం. ఈ సమస్యను పరిష్కరించేందుకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజి ఇఇసిఇ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ మహమ్మద్ ఖ్వాజా ముఇన్‌ద్దీన్ చిష్టి బ్రెయిలీ లెర్నింగ్ అసిస్టెంట్ పేరిట సరికొత్త పరికరాన్ని అభివృద్ధి చేశారు. కంటి చూపు లేని బాలలకు గురువు సహాయం లేకుండానే స్వయంగా బ్రెయిలీ నేర్చుకునేలా పరికరాన్ని అభివృద్ధి చేశారు. ఈ ఆవిష్కరణాత్మక లెర్నింగ్ అసిస్టెంట్ ఎంబాడిడ్ కిట్ బ్రెయిలీ విద్యను ఇంటి వద్ద ఉంటూ మరింత సులభంగా నేర్చుకోవచ్చునని డాక్టర్ చిష్టి వెల్లడిరచారు. దీన్ని పేటెంట్ కోసం ధరఖాస్తు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ పరికరంలో 3.2 ఆకారంలో ఉండే ఒక గుల్లగా ఉన్న బ్రయిలీ సెల్ ఉంటుంది. దీనిలో ఉన్న సెన్సర్లు విద్యార్ధి ఉంచిన బ్రెయిల్ ఎంబాస్డ్ డాట్స్ (గుబ్బలు) ని ఖచ్చితంగా గుర్తిస్తాయని, తరువాత సిస్టమ్ ఆ ప్యాటర్న్‌ను డికోడ్ చేసి, సంబంధిత అక్షరం, సంఖ్య లేదా సూచనను ఆడియో రూపంలో విద్యార్థులకు వినిపిస్తుందని, తద్వారా విద్యార్థులు బ్రెయిలీను స్వయంగా నేర్చుకోవడం, పునర్విమర్శ చేయుడం సులభమవుతుందని ఆయన వివరించారు. అన్ని సందర్భాలలో కంటి చూపులేని బాలలు గురువుల మీద ఆధారపడే అవసరం ఈపరికరం తగ్గిస్తుందని, విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంచుతుందని తెలిపారు. ఈ పరికరం దృష్టిలోపం ఉన్న విద్యార్ధులకు సమగ్రంగా అందుబాటులో ఉండే శాస్త్రీయమైన విద్య కోసం అత్యంత ప్రభావవంతమైన పరిష్కారంగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు.ఈ పరికరం తయారీలో తనకు డాక్టర్ చిష్టి గతంలో కూడా అంధుల కోసం వాకింగ్ అసిస్టెంట్ వంటి పరికరాలను రూపొందించారు. తన పరిశోధనకు టి.సూర్య స్వరూప్, మహ్మద్ ఎహసాన్, మహ్మద్ సమీమ్ సుల్తానా ఎంతో సహకరించారని డాక్టర్ చిస్టి తెలిపారు.

## స్వామి అయ్యప్ప సేవ లో
# నిత్య ఆధ్యాత్మిక ఆరాధికుడు

### మాకవరపాలెం అవంతి ఇంజినీరింగ్ కళాశాల అంబళం పూజ



**అనకాపల్లి, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** కార్తీక పౌర్ణమి పర్వదినాలు సందర్భంగా నిత్య దైవ ఆధ్యాత్మిక దీక్షాపరులు ఆరాదికులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు అయ్యప్ప స్వామి మాలా దారుణ ఘటించి ఈరోజు మాకవారిపాలెం అవంతి ఇంజినీరింగ్ కళాశాల లో అవంతి ఆద్వర్వంలో బ్రహ్మశ్రీ ప్రవీణ్ నంబూద్రి వారి మత్రోచ్చారణ మద్యలో ఘనంగా నిర్వహించిన “అంబళం పూజ” లో భక్తి శ్రద్ధలతో పాల్గొని అయ్యప్ప స్వామి మెండైన ఆశీర్వాదాలు తీసుకున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు – శ్రావణ్ కుమార్ – శివ నందీష్ బాబుఅంబళం పూజ లో చుట్ట ప్రక్కల ప్రాంతాల నుంచి అయ్యప్ప స్వామి మాలా దారులు వచ్చి అదిక సంఖ్య లో పాల్గొన్నారు.

# కృష్ణాపురంలో దుర్గమ్మ ఆలయ 15వ వార్షికోత్సవం

**పద్మనాభం, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలో కృష్ణాపురం గ్రామంలో ఆలయ ధర్మకర్త మొకర అప్పలనాయుడు (అన్నమయ్య) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దుర్గమ్మ తల్లి 15వ వార్షికోత్సవ వేడుకలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు విశేషంగా వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా విఘ్నేశ్వర పూజ, కుంకుమ పూజ, మండపారాధన తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం భారీగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి సుమారు 5000 మంది భక్తులు వచ్చి అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించినట్లు ఆలయ ధర్మకర్త మొకర అప్పలనాయుడు (అన్నమయ్య) తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి మాజీ మండలాధ్యక్షుడు కాళ్ల నగేష్ కుమార్ హాజరైనారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో టిడిపి మండల ఒకటవ క్లస్టర్ ఇన్చార్జి కె రామరాజు, పాండ్రంగి పిఎసిఎస్ చైర్మన్ బి సత్య శ్రీనివాసరావు, టిడిపి నాయకులు సుంకర అచ్చలనాయుడు, కంటుబోతు ఎర్రినాయుడు, ఆచారి, బొడ్డు శ్రీను, మొకర శ్రీను,హంస మహేష్,బుగత రాము,కృష్ణాపురం గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.








## ఆకులకట్ట గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం



**బాడంగి, నవంబర్ 25, మేజర్ న్యూస్ :** మండలంలోని ఆకులకట్ట గ్రామంలో మంగళవారం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ యు. సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతులకు అవసరమైన సేవలు, పంటల సమస్యల పరిష్కారంపై అధికారులతో ఇంటింటికివెళ్ళి కలిసి పంచ సూత్రాలను తెలియపరుస్తూ సూచనలు అందించారు. గ్రామ స్థాయిలో రైతుల సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమం ఉపయోగపడిందని ఆయన తెలిపారు.

## ప్రజలు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి

### – బొబ్బిలి డీఎస్పీ భవ్యారెడ్డి



**రామభద్రపురం, నవంబరు 25 (మేజర్ న్యూస్) :** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని బొబ్బిలి డీఎస్పీ భవ్యారెడ్డి తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్లో మంగళవారం ఆటో డ్రైవర్లకు, వాహనచోదకులకు, విద్యార్థులకు రోడ్డు సేఫ్టీపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపడం వలన ఎంతోమంది జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, దీనివలన కుటుంబాలు కూడా వీధిన పడుతున్నాయని తెలిపారు. కావున ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. అలాగే బొబ్బిలి సర్కిల్ పరిధిలో ఒకే వాహనంపై ముగ్గురు ప్రయాణించడం విరివిగా జరుగుతున్నాయని, వీటివలన కూడా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. అలాగే ముందున్న వాహనంను ఓవర్టేక్ చేయడం, మలుపుల వద్ద వేగంగా వెళ్లడం వల్లకూడా ప్రమాదాలు సంభవిస్తున్నాయని, వీటిని నిరోధించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఇటువంటి సంఘటనలు జరుగుతున్నప్పటికీ వాహనచోదకులు స్పందించకపోవడం ఘోరమని అన్నారు. అలాగే రోడ్డు మధ్యన వాహనాలను నిలపడం వలన రాత్రివేళల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనిపై వాహనాల వెనుక రేడియం స్టిక్కర్లు అంటించాలని సూచించారు. ఈ రోడ్డు ప్రమాదాల నివారణకు త్వరలోనే స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. వ ఎద్యం తాగి వాహనాలు నడిపిన వారికి ఇక నుంచి ఫైన్లు కాకుండా జైలు శిక్షలు విధించడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. ఇప్పటికైనా వాహనచోదకులు రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాల నివారణలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే.నారాయణరావు, ఎస్ఐ వెలమల ప్రసాదరావు, ఏఎస్ఐ ఆర్.అప్పారావు, ట్రైనీ ఎస్ఐ బి. సాయిరాంపడాల్, సామాజిక కార్యకర్త బండారు నాగరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## బాడంగిలో ముమ్మరంగా పారిశుధ్య పనులు



**బాడంగి, నవంబర్25, (మేజర్ న్యూస్) :** బాడంగి గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను గత రెండు రోజులుగా వేగవంతం చేస్తూ సర్పంచ్ కండి రమేష్ ఆధ్వర్యంలో చెత్త, (సిల్ట్) తొలగింపు పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఎస్.టి కాలనీ, ఎస్.సీ కాలనీ, సినిమా కాలనీ, ముస్లిం కాలనీతో పాటు ప్రధాన రహదారిలో తదుపరి పెద్ద వీధి తదితర వీదిల్లో డ్రెయినేజీలను శుభ్ర పరిచే పనులకు ప్రత్యేక సమన్వ యంతో చర్యలు చేపట్టారు.వర్షం మరియు వాడుక నీరు నిల్వ ఉండకుండా గ్రామ ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కోకుండా చూడటమే లక్ష్యంగా, డ్రెయినేజీలు మూసుకుపోకుండా ముందస్తు చర్యలుగా ఈ కార్యక్రమాలను ప్రారంభించినట్లు సర్పంచ్ రమేష్ తెలిపారు.పారిశుధ్య పనుల కోసం సుమారు 25 మంది శానిటేషన్ కార్మికులను నియమించి, గ్రామంలోని ప్రతి ప్రాంతంలో పరిశుభ్రతను మెరుగుపరచేందుకు కృషి చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

## మాదకద్రవ్యాల నియంత్రణే ధ్యేయం

### – భోగాపురం సిఐ దుర్గాప్రసాద్



**భోగాపురం, నవంబర్ 25: మేజర్ న్యూస్ :** మాదకద్రవ్యాల నియంత్రణకు సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరం కలిసి కట్టుగా ఉంటే ఇదికలిసి కట్టుగా ఉంటే సాధ్యపడు తుందని భోగాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ కూన. దుర్గాప్రసాద్ తెలిపారు. మంగళవారం భోగాపురం మేజర్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సైకిల్ ర్యాలీగా వచ్చిన పోలీసు శాఖ సిబ్బందిని సాదరంగా ఆహ్వానించి పలు అంశాలను వివరించారు. ప్రధానంగా యువత చెడు మార్గం గుండా వెళ్లకుండా ఉండాలని, అలాకాకుండా ఉన్నట్లయితే జీవిత కాలం జైలు జీవితం అనుభవించాలని హెచ్చరించారు. నిన్ను నమ్ముకున్న నీవారంతా నిన్ను విడిచి పెట్టడమే కాకుండా సమాజంలో నీ విలువ దిగజారుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు వి.పాపారావు, ఐ.దుర్గాప్రసాద్, ఏఎస్ఐలు అప్పారావు, తవుడు, కొమ్మూరు.సుబోషణరావు, పడాల. భాను ప్రకాష్, వరుపుల సుధాకర్, మాతా నవీన్, గుండపు సూరిబాబు, ఉదయబాబు, రౌతు వాసు, ఎంఈఓ చంద్రమౌళి, నాయకులు పాల్గొన్నారు.

## మంచినీటి బావులలో క్లోరినేషన్ చేయాలి : మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి



**బొబ్బిలి, నవంబర్ 25: మేజర్ న్యూస్ :** పట్టణంలో ఉన్న మంచినీటి బావులలో క్లోరినేషన్ చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్, శానిటరీ ఇన్స్పెక్టర్, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో గొల్ల వీధి, పల్లా వీధి మరియు స్మశానం రోడ్డులో పర్యటించారు. అనంతరం గొల్ల వీధిలో శానిటేషన్ పరిశీలించి బ్లాక్ స్పాట్లను గుర్తించి వాటిని వెంటనే క్లియర్ చేయించి ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మున్సిపల్ బావులను పరిశీలించి వాటి క్లోరినేషన్ చేయించి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని శానిటరీ ఇన్స్పెక్టర్ వారికి ఆదేశించారు. స్మశానం రోడ్లో నిర్మాణంలో ఉన్న కాలువలను పరిశీలించి మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్కి సూచనలు జారీ చేశారు.

## రైతు సంక్షేమ కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది : కిమిడి



**గుర్ల, నవంబర్ 25 మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి కోటమ్మ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని రాష్ట్ర కార్యదర్శి రామ్ కిమిడి రామలింగ నాయుడు అన్నారు మంగళవారం గూడెం గ్రామంలో జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.అన్నదాతలకు పెట్టుబడి సాయం అందించడంతో పాటు, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. అంతేకాకుండా హామీల మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతుల కోసం అన్నదాత సుఖీభవన అందజేశారు. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కూటమిపాలన ముందుకెళ్తుందని అన్నారు.ఈ సందర్భంగా గూడెం గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెన్నె సన్యాసినాయుడు, చనమల్ల మహేష్,తిరుమల రాజు కిరణ్ కుమార్, సుంకరి రమణమూర్తి, దాసరి శివప్రసాద్,సంచాన సన్యాసినాయుడు, మండల అప్పలనాయుడు స్థానిక నేతలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం



**పూసపాటిరేగ, నవంబరు 25, మేజర్ న్యూస్ :** పంటలకు మద్దతు కల్పించి రైతులకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశ్యం అని తాసిల్దార్ ఎన్వి రమణ అన్నారు. మండలంలోని పూసపాటి పాలెం పంచాయితీ కార్యాలయం వద్ద రైతుల కోసం ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని పంచాయతీ సర్పంచ్ రౌతు స్వామి నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ ఎన్వి రమణ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం అనేక కార్యక్రమాలను నిర్వహించి రైతులకు లాభసాటి పంటలను అందించే విధంగా చర్యలు తీసుకుంటున్న విషయాన్ని రైతులకు వివరించారు. పంటల సాగు విషయంలో భూసారాన్ని అనుసరించి పంటలను వేసుకోవడంతోపాటు, వేసిన పంటలనే వేయకుండా పంట మార్పిడి చేపట్టే విధంగా రైతులు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం రైతులు వేసే పంటల విషయంలో రసాయనక ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రియ వ్యవసాయ సాగు రైతులు అనుసరించే విధంగా చూడాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యం అన్నారు. ఇప్పటికే రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పంటల పెట్టుబడి సాయంతో పాటు రాయితీలపై యాంత్రీకరణ పరికరాలను అందిస్తున్న విషయాన్ని రైతులకు వివరించారు.

రైతులు దళారుల నుంచి మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర కల్పించడంతోపాటు సకాలంలో రైతులకు సొమ్మును అందజేస్తున్న విషయాన్ని వివరించారు. రైతులు మరింత అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో ప్రత్యేక యాప్ ద్వారా సర్వే నిర్వహిస్తున్నారని ఆ సర్వేలో రైతుల వివరాలను అందించడం ద్వారా మరింత ప్రయోజనం రైతులకు ఉంటుందన్న ఆశాభావాన్ని తాసిల్దార్ రమణ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో కృష్ణ, పంచాయతీ సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు పేర్లు నమోదు చేయాలి



**– జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. అనిత**



**శ్రీకాకుళం, నవంబరు 25, మేజర్‌న్యూస్:** గర్భిణీ స్త్రీల పేర్లు నమోదు తప్పనిసరని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె అనిత తెలిపారు. డిఎంహెచ్ఓ మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి ఐ. విమల ఆధ్వర్యంలో సంయుక్తంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ సమావేశ మందిరంలో ఇచ్ఛాపురం, సారవకోట, ఎల్.ఎన్.పేట మండలాలకు సంబంధించిన ఎ.ఎన్.ఎమ్, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలతో గర్భిణీ సంరక్షణ, సురక్షిత ప్రసవాలు గూర్చి మరియు అబార్షన్లపై, సమీక్షా సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు. గర్భిణీ స్త్రీని మొదటి మూడు నెలలలోపు నమోదు చేసి, పరీక్షలు నిర్వహించి తగు సూచనలు, సలహాలు ఇవ్వాలని, అబార్షన్ అయినచో ఆర్.సి. హెచ్.నందు అప్లోడ్ చేయాలని, అబార్షన్ జరుగుటకు గల కారణాలను సేకరించి, తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ మూడు మండలాలలో లింగ నిష్పత్తిపై వ్యత్యాసానికి గల కారణాలు గూర్చి చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ మేరీ కేథరిన్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా? రామ్‌ఎసు, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ నోడల్ అధికారిణి పి. మణెమ్మ, వైద్యాధికారులు, డిప్యూటీ డెమో కె. ఎర్రన్న , గణాంక విభాగం, డెమో విభాగం, సూపర్వైజర్లు, ఎ.ఎన్.ఎమ్ లు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ సరుకులు ఎప్పుడు పంపిణీ చేస్తారో..

**– సర్వసభ్య సమావేశంలో సర్పంచులు ,ఎంపీటీసీలు నిలదీత**



**సంతబొమ్మాళి, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** మెంతా తుఫాన్ వెళ్లిపోయి సుమారు నెలరోజులు కావస్తున్న మత్స్యకార గ్రామాలకు వచ్చిన బియ్యం, ఉల్లిపాయలు, బంగాళదుంపలు ఎందుకు పంపిణీ చేయలేదని ఇంకా ఎప్పుడు చేస్తారని మత్స్యశాఖ ఎఫ్డిఓ ధర్మరాజు పాత్రోను సర్పంచ్ లు, ఎంపీటీసీలు నిలదీశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మేరుగ రాజేశ్వరి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. మత్స్య శాఖపై జరిగిన చర్చలో మత్స్యశాఖ ఎఫ్డిఓపై ప్రశ్నల వర్షం సభ్యులు కురిపించారు. తుఫాన్ సమయంలో వచ్చిన ఉల్లిపాయలు, బంగాళదుంపలు కుళ్ళు పోయావని కనీసం పందులు కూడా తినవని ఎంపీపీ రాజేశ్వరి, సర్పంచ్ జోగి రాములమ్మ ఎంపీటీసీ సూరాడ రాజారావు తదితరులు మండిపడ్డారు. వచ్చిన సరుకులను ఇంతవరకు పంపిణీ చేయకుండా జాప్యం ఎందుకు చేస్తున్నారని మండిపడ్డారు. తుఫాన్ సమయంలో అనర్హులైన మత్స్యకారులకు డబ్బులు ఇచ్చారంటూ జగన్నాధపురం సర్పంచ్ రాములమ్మ మండిపడ్డారు. ఎంపీటీసీ లకు గౌరవం వేతనం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని దీనిపై ఎంపీడీవో సమాధానం చెప్పాలని సభ్యులు కోరారు. దీనిపై ఎంపీడీవో జయంతి ప్రసాద్ మాట్లాడుతూ గౌరవ వేతనం సంబంధించి బడ్జెట్ ను అప్లై చేయడం జరిగిందని సమాధానం ఇచ్చారు .అప్లోడ్ చేస్తే ఎక్కడ ఆగిపోయావో చెప్పాలని సభ్యులు కోరారు. దీనిపై న్యాయ పోరాటం చేస్తామని ఎంపీటీసీ సభ్యులు తెలియజేశారు. కోటపాడు పంచాయతీలో రాజకీయ కక్షతో పౌజ్ పింఛన్లు ఆపుతున్నారని సర్పంచ్ కోత. ఇందిర సభ దృష్టికి తెచ్చారు. ఉమీలాడ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు కుళ్ళిన గుడ్లను పంపిణీ చేస్తున్నారని, మా మనవడు కే అరవై కుళ్ళిన గుడ్లు ఇచ్చారని ఎంపీపీ మేరుగ రాజేశ్వరి అన్నారు. దీనిపై చర్యలు చేపట్టాలని ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులు ఈనెల 30వ తేదీ లోపు గ్రామీణ ఆవాస్ యోజన పథకం కింద ఇళ్ల కోసం అప్లై చేసుకోవాలని గృహ నిర్మాణశాఖ అధికారులు కోరారు. సీతానగరంలో తాగునీటి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని నౌపడ సర్పంచ్ పి .బృందాదేవి రవికుమార్ కోరారు. నౌపడ పంచాయితీకి రెండు కోట్ల 20 లక్షల రూపాయలు ఉపాధి హామీ నిధులు మంజూరైనట్లు సర్పంచ్ కు తెలియజేయకపోవడంపై స్థానిక సర్పంచ్ పి. బృందాదేవి రవికుమార్ మండిపడ్డారు. సర్పంచ్ లేకుండానే తీర్మానాలు తీసుకున్నారని, టిడిపి నాయకులు చేతకానితనం వల్ల అభివృద్ధి పనులు చేయలేక చేతులు ఎత్తేసారని మండిపడ్డారు. గ్రామ సభ అనేది సర్పంచ్ ఆధ్వర్యంలో జరగాలని, అలాంటిది అధికార పార్టీ నాయకులు ఎప్పుడు చెప్తే అప్పుడు గ్రామ సభ నిర్వహించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. టిడిపి నాయకులు చేసే ఏ పనికి అడ్డు చెప్పలేదని, గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పొందల తులసమ్మ, తహసీల్దార్ హేమ సుందర్ రావు, ఎంపీడీవో జయంతి ప్రసాద్, పిఏసిఎస్ అధ్యక్షుడు కే .కాంతారావు తదితరులు ఉన్నారు.

# విద్యుత్ మోటర్ దొంగతనానికి విఫల యత్నం..





**నరసన్నపేట, నవంబర్ 25 , మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల విద్యాశాఖ కార్యాలయం ఆవరణలోని భవిత కేంద్రం వద్ద ఉన్న విద్యుత్ మోటర్ ను దొంగిలించేందుకు సోమవారం రాత్రి విఫల యత్నం జరిగినట్లు నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు తెలియజేశారు. మంగళవారం మధ్యాహ్నం కార్యాలయ సిబ్బంది విద్యుత్ మోటార్ ను ఆన్ చేసేందుకు ప్రయత్నించగా మోటర్ పైపులన్నీ విరిగి ఉండడాన్ని గమనించారు. విషయాన్ని మండల విద్యాశాఖ అధికారికి తెలియజేశారు. ఆయన పరిశీలించారు. విద్యార్థుల త్రాగునీటి అవసరాల కోసం ఏర్పాటుచేసిన పైప్లైన్ విరిసివేయడం, మోటర్ దొంగలించేందుకు ప్రయత్నించడంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు.

# రైతులు ప్రత్యామ్నాయ పంటలు పండించాలి

**– జాయింట్ కలెక్టర్ పి పృథ్వి రాజ్ కుమార్**

**రణస్థలం, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం రణస్థలం పంచాయతీలో మంగళవారం జాయింట్ కలెక్టర్ డి. పృథ్వి రాజ్ కుమార్ రణస్థలం గ్రామం నందు రైతన్న... మీ కోసం కార్యక్రమం అమలు జరుగుతున్న తీరు గురించి స్థానిక రైతులు మరియు వ్యవసాయ అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. రైతుల ఆదాయం పెంచేలా, వరి పంట నుండి ఇతర పంటల వైపు రైతులను ప్రోత్సాహించేలా వారికి అవగాహన కల్పించి ప్రణాళికలు తయారు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానిక ధాన్యం సేకరణ కేంద్రం నందు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఆఫీసర్ , అగ్రికల్చరల్ ఏవో , ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు, ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకట్రావు , ఎక్స్ సర్పంచ్ మహాదాసు రమణయ్య, జనసేన నాయకులు సువ్వాడ రామారావు, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి

**– పంటలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి – రైతులకు ఉచితంగా టార్పలిన్ సరఫరా – రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడులి – తుఫాన్ ప్రభావాన్ని ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులకు సూచన**



**కోటబొమ్మాళి, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** దక్షిణ అండమాన్ సముద్రంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం పశ్చిమ వాయుదిశగా కదులుతూ తీవ్ర వాయుగుండంగా మారునుందని వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. ముందస్తు జాగ్రత చర్యలతో తక్షణం సన్నద్ధం కావాలని సూచించారు. బంగళాఖాతంలో నెలకొన్న ప్రతికూల పరిస్థితులు కారణంగా తుఫాన్ ప్రభావం రానున్న 48 గంటల్లో తీవ్రత పేరిగే అవకశాం ఉండడంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని క్షేత్ర స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు పర్యటించి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలకు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని నిర్ధేశించారు. వ్యవసాయ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, ఇటువంటి తరుణంలో ముందస్తు జాగ్రత్తులు తీసుకోవలన్నారు. ముఖ్యంగా వరి పంట కోతలు కోసిన రైతులు పంటను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. రైతులు ధాన్యాన్ని జాగ్రత్త చేసుకోవాలని, రైతాంగానికి ఉచితంగా టార్పలిన్ పట్టాలను ప్రభుత్వం తరపున సరఫరా చేస్తున్నామని అన్నారు. వాటిని జిల్లా యంత్రాంగం నుంచి రైతులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాయలసీమ ప్రాంతంతో పాటు ఉత్తర కొస్తా అంతటా ఈ ప్రభావం ఉంటుందని ఇప్పటికే విపత్తుల నిర్వహణ సంస్థ నుంచి హెచ్చరికలు వస్తున్న నేపథ్యంలో ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులు గమనించి రైతులు సమాచారం అందివ్వాలని చెప్పారు. వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు రైతులు పాటించాలని సూచించారు. సముద్రం అలజడిగా మారుతున్న నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లరాదని వాతావణ శాఖ హెచ్చరిక జారీ చేసిందని, ఇప్పటికే చేపలు వేళ్లిన మత్స్యకారులు ఒడ్డుకు చేరుకోవాని సూచించడం జరిగిందని అధికారులు సూచనలు పాటించాలని చెప్పారు. అదేవిధంగా విపత్తు నిర్వహణ బృందాలు పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు, రైతాంగానికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని చెప్పారు.

# గంజాయి రవాణాపై ఉక్కు పాదం

**– 20.860 కిలోల గంజాయి స్వాధీనం**

**– సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీనివాసరావు**



**నరసన్నపేట నవంబర్ 25 మేజర్ న్యూస్:** నరసన్నపేట మండలం మడపం టోల్‌ప్లాజా వద్ద మంగళవారం నరసన్నపేట పోలీసులు వాహనాలు తనిఖీలు సమయంల నిందితుడు షేక్ రియాజ్ అహ్మద్ (మండి మొహల్లా, మైసూర్) గంజాయి రవాణా చేస్తుండగా ఎస్సై శేఖర్ నరసన్నపేట వారి బృందం అదుపులోకి తీసుకున్నారు.నిందితుడు ఒడిశా బరంపురం ప్రాంతం నుండి 20 కేజీలకు పైగా గంజాయి ఒక లక్ష రూపాయలకు కొనుగోలు చేసి,కర్ణాటకలోని హుబ్బాళి ప్రాంతానికి విక్రయించడానికి తీసుకువెళ్తుండగా పట్టుబడ్డాడు. కేసు నమోదు అనంతరం మొత్తం 20.860 కిలోల గంజాయి, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. జాతీయ రహదారి పై వాహనాలు తనిఖీలు భాగంగా పోలీసుల వేగవంతమైన చర్యతో గంజాయి అక్రమ రవాణాను అరికట్టే చర్యలు చేపట్టడం జరుగుతుంది అని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పేర్కొన్నారు. అక్రమ గంజాయి పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్సై పోలీసు సిబ్బందిని అభినందించారు.

# త్వరలో సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు..?

(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)

విశాఖలోని సింహాచలం దేవస్థాన ట్రస్ట్ బోర్డు ఏర్పాటు త్వరలో ప్రకటించనున్నట్లు ప్రచారం జరుగుతుంది.ఇప్పటికే ఈ విషయం అందరికీ తెలియడంతో చాలా మంది ఆశావహులు తమ అదృష్టం పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు.స్థానిక ఎమ్మెల్యే నుంచి అలాగే ఎంపీలు అదే విధంగా మంత్రుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ పదవుల కోసం ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం.ఈ దేవస్థానం బోర్డులో మొత్తం 20కి పైగా సభ్యులతో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది.ఇప్పటి వరకు ఉమ్మడి విశాఖ జిల్లాలోని వారినే బోర్డులోకి తీసుకునే వారు.అయితే ఈసారి ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు గోదావరి జిల్లాలు,కృష్ణ జిల్లా లకు చెందిన వారిని కూడా బోర్డులో తీసుకునే అవకాశాలున్నాయనే ప్రచారం జరుగుతుంది.అయితే సింహాచలం దేవస్థానంలో అనువంశిక ధర్మకర్తను ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా పూసపాటి వంశస్థులనే నియమిస్తూ వస్తున్నారు. ఇంతకు ముందు చైర్మన్ గా ఉన్న అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్ గా నియమితులైన విషయం తెలిసిందే.గవర్నర్ గా చేసే వారు ఇతర స్థానాల్లో కీలక బాధ్యతల్లో ఉండరాదనే నిబంధనలు వల్ల ఆయన చైర్మన్ గా కొనసాగడంపై తర్జనబర్జనలు జరిగాయి. కొత్త బోర్డు నియామకం ద్వారా ఈ అంశంపై కూడా స్పష్టత వచ్చే అవకాశం ఉందని బావిస్తున్నారు.

### ప్రయత్నాలు మొదలెట్టిన నేతలు..!

సింహాచలం దేవస్థానం బోర్డులో సభ్యులుగా పదవులు పొందేందుకు అప్పుడే కూటమి నేతలు తమ ప్రయత్నాలలో మునిగిపోయారు.ఎవర్ని పట్టుకుంటే తమకు పదవి కన్ఫామ్ అవుతుందో వారి చుట్టూనే తిరుగుతున్నారు.ఈసారి టిడిపి ,జనసేన పార్టీతో పాటు బిజెపి నేతలు కూడా ఆ బోర్డులో ఉండేందుకు ఆశపడుతున్నారు.అయితే ఈసారి ఉత్తరాంధ్ర పరిధిలో వారికే దేవస్థానం బోర్డులో చోటు ఉండేది.ఈసారి ఇతర జిల్లాల వారికి కూడా ఈ బోర్డులో చోటు కల్పించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. దీంతో స్థానిక నేతలకు చాలామందికి అవకాశాలు లభించవని తెలుస్తుంది.అవసరమైతే బోర్డులో పదవుల కోసం కొందరు ముడుపులు చెల్లించేందుకైనా సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది.విశాఖలో పుణ్యక్షేత్రాలలో ప్రజలకు అతి చేరువైన అప్పన్న స్వామి ఆలయంలో కమిటీ సభ్యులుగా పని చేసేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారు.ఇప్పటికే 50 మంది సభ్యులకు పైగా రికమండేషన్లు ఉన్నట్లు సమాచారం..!

### ఇంటెలీజన్సీ నివేదిక ఆధారంగా..ఛాన్స్

ఈసారి కొత్తగా ఏర్పాటు చేయబోయే బోర్డులో తీసుకునే వారికి నిఘా వర్గాలు నివేదికలో రిమార్కు ఉన్నవారికి ఎట్టి పరిస్థితిలోనూ అవకాశాలు కల్పించకూడదని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తుంది.కూటమి నేతలతో పాటు కొంతమంది ప్రముఖులను కూడా బోర్డులో సభ్యులుగా నియమించే అవకాశం ఉంది.ఇప్పటికే బీజేపీ నుంచి ఒత్తిళ్లు వస్తున్నాయి.జనసేన పార్టీకి తప్పకుండా అవకాశం ఉంటుందని ఆ పార్టీ నేతలు కూడా భావిస్తున్నారు.ఈసారి ముఖ్యమంత్రి మాత్రం బోర్డు ఏర్పాటు విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.ఏ పార్టీ వారైనా సరే ఇంటెలీజన్సీ నిఘా వర్గాలు నివేదికలు ఆధారంగాఅలాగే క్రిమినల్ బ్యాగ్రౌండ్ లేకుండా ఉండాలి,పూర్తిస్థాయిలో ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి,ఆలయ ప్రతిష్టకు ఎటువంటి భంగం కలుగకుండా విధులు నిర్వహిస్తూ ఉండాలి. అటువంటి వ్యక్తులకే బోర్డులో చోటు కల్పించాలని ప్రభుత్వం కూడా భావిస్తుంది.త్వరలో ఈ దేవస్థానం కొత్త బోర్డు నియామకానికి సంబంధించి ప్రభుత్వ అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

# బీపీఎస్ కు రంగం సిద్ధం

**– అనధికార భవనాల క్రమబద్దీకరణకు దరఖాస్తులు స్వీకరణ – జీవీఎంసీ సీసీపీ ఎ. ప్రభాకరరావు**



**విశాఖపట్నం, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు నగరంలో 1985 నుండి ఆగస్టు 31, 2025 లోపు నిర్మించిన అనధికార భవనాలను క్రమబద్ధీకరణ చేయుటకు దరఖాస్తులు స్వీకరించనున్నట్టు జీవి ఎం సీ సీసీపీ ప్రభాకర్ స్పష్టం చేశారు,రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన బి పి ఎస్ సదవకాశాన్ని వినియోగించుకోవాలని మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.మహా విశాఖపట్నం నగరపాలకసంస్థ పరిధిలో గల పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించి, ప్రభుత్వం జీవో ఎం.ఎస్.నెంబర్ 225 ఈ నెల 12న జారిచేసారు. దీనిప్రకారం అనుమతి లేకుండా నిర్మించిన బిల్డింగ్స్, ఫ్లాట్స్ కి డివియేషన్ ఉన్న బిల్డింగ్స్ ఒకేసారి రెగ్యులరైజ్ చేసుకునే అవకాశం ప్రభుత్వము కల్పించిందని తెలిపారు. 1985 నుండి ఆగస్టు 2025 మధ్య నిర్మించిన బిల్డింగ్స్, మున్సిపాలిటీ, కార్పొరేషన్ ,యుడిఏ, సిఆర్డీఏ, విఎంఆర్డీఏ, ఐఏఎల్ఏ పరిధిలో ఉన్నవారికి ఈ అవకాశం వర్తిస్తుందని, ప్రభుత్వ భూములు/ఎండోమెంట్స్/ సాగర్ / నది వాగు / ట్యాంక్ బెడ్, మాస్టర్ ప్లాన్ రోడ్/ ఓపెన్ స్పేస్ /పార్కు వినియోగించే భూములు ఆగస్టు 2025 తర్వాత కట్టిన నిర్మాణాలు, భూ వివాదం ఉన్నవాటికి అవకాశం లేదని తెలిపారు. వెబ్సైట్ www.bps.ap.gov.in ద్వారా రిజిస్టర్డ్ సేల్ డీడ్ కాపీ, ఈసీ, మార్కెట్ వాల్యూ సర్టిఫికేట్, ప్లాన్ ,బిల్డింగ్ ఫోటోలు, స్ట్రక్చర్ స్టెబిలిటీ సర్టిఫికేట్, ఇండెమ్నిటీ బాండ్ తదితర పత్రాలు అప్ లోడ్ చేయాలని, స్థలం యొక్క కొలతలు, డివియేషన్ విస్తీర్ణం, ల్యాండ్ మార్కెట్ విలువ, అలాగే అప్లై చేయుట కొరకు రూ.10,000 ముందస్తు చెల్లింపు తప్పనిసరని తెలిపారు. 31డిసెంబర్1997 లోపల ఉన్న భవనాలకు 25% , మురికి వాడల ప్రాంతాల నిర్మాణాలకు 50% తగ్గింపు ఉంటుందని, నోటిఫికేషన్ వచ్చిన తేదీ నుంచి 120 రోజుల్లోగా ధరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన తెలిపారు.ఇదే తుది అవకాశమని ప్రభుత్వ ఉత్తర్వుల లో పేర్కొన్నారని తెలిపారు.. కావున, మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలో గల ప్రజలు, భవన నిర్మాణదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగము చేసుకోగలరని ఆయన తెలిపారు .

# 460 కోట్లు బకాయి బిల్లులు చెల్లించండి

**– అభివృద్ధి పేరుతో పనులు చేయించుకున అప్పుల్లోకి నెట్టేశారు.. – బిల్లులు చెల్లుంచకపోతే డిసెంబర్ 1నుంచి సమ్మె – జీవీఎంసీ కాంట్రాక్టర్ల ఆవేదన..**



విశాఖపట్నం :

జీవీఎంసీ కాంట్రాక్టర్లకు 13 నెలలగా బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని, అప్పుల బాధతో అనేకమంది ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిలో ఉన్నారని తమ బాధను అర్థం చేసుకోవాలని కోరుతూ జీవీఎంసీ కాంట్రాక్టర్లు కన్నీరు మున్నీరై విలపించారు. మంగళవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో గల జీవీఎంసీ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పి వి నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఎం సంజీవరెడ్డి తో పాటు కార్యవర్గ సభ్యులు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. 13 నెలలగా జీవీఎంసీ లో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపులు జరగడంలేదని, రూ 460 కోట్లు బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 75 ద్వారా తమకు మేలు జరుగుతుందని భావించామని, ఎక్కడ నిధులు అక్కడే వాడుకోవాలని చెప్పినప్పటికీ, జీవీఎంసీలో అధికంగా ఆదాయం వస్తున్నప్పటికీ జీవీఎంసీ ఆదాయం రాష్ట్ర ఖజానాకు వెళ్లిపోవడంతో తమ బిల్లులు చెల్లింపు కష్టతరంగా మారిందని కాంట్రాక్టర్లు అంతా ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల నిర్వహించిన సిఐఐ సమ్మిట్ కాంట్రాక్టర్లు దాదాపు 50 కోట్లకు పైగా ఖర్చు చేశారని, త్వరలో నిర్వహించబోతున్న ఐఎఫ్ ఆర్ వంటి పనులకు ముందుకు వెళ్లాలంటే తమకు బకాయి బిల్లులు కనీసం ఆరు నెలలైనా కాంట్రాక్టర్లకు చెల్లించాలని లేదంటే పనులు ఇక నిర్వహించలేమని చేతులెత్తేశారు. అనేకసార్లు జివిఎంసి కమిషనర్ కు పాలకవర్గ సభ్యులకు, ఎమ్మెల్యేలకు విన్నవించుకున్నామని, ఆందోళనలు చేసిన మీడియా ముఖంగా తమ బాధను తెలియజేసిన రాష్ట్ర ప్రభుత్వం, జీవీఎంసీ అధికారులు పట్టించుకోవడంలేదని కాంట్రాక్టర్లు మండిపడ్డారు. ఆర్థికంగా తీవ్రంగా చితికిపోయామని, ఇక పనులు నిలిపివేస్తామని హెచ్చరించారు. నిధి పోర్టర్ వల్ల బిల్లులు చెల్లింపుల్లో ఆలస్యం జరుగుతున్నాయని , నిధి పోర్టర్ తమ పాలిట శాపంగా మారిందని తెలియజేశారు. జీవీఎంసీ కి కోట్లాది రూపాయలు ప్రజలు పన్నుల ద్వారా ఆదాయాన్ని సమకూరుస్తున్నారని, అభివృద్ధి పనులు చేస్తున్నప్పటికీ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా, సంవత్సరాలు తరబడి కాలయాపన చేయడం వల్ల తాము ఆర్థికంగా తీవ్ర అప్పుల పాలవుతున్నామని తెలియజేశారు. తక్షణం కనీసం 6 నెలల బిల్లులు కాంట్రాక్టర్లకు చెల్లించాలని లేదంటే ఎలాంటి పనులు చేయలేమని సమ్మె చేయాల్సి వస్తుందని,పెండింగ్లో ఉన్న కోట్ల బిల్లుల విడుదల కోసం కాంట్రాక్టర్లు డిసెంబర్ 1 నుండి సమ్మె చేయడానికి నిర్ణయించామని తెలిపారు. స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ మద్దాల రమేష్, ఉపాధ్యక్షులు జి సింహాచలం తోపాటు కార్యవర్గ సభ్యులు, కాంట్రాక్టర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మార్గశిర మాస తొలి గురువారం పూజలకు సర్వం సిద్ధం

- నేటి అర్ధరాత్రి 12 గంటల నుంచి తొలి గురువారం పూజలు
- డిప్యుటేషన్ పై 150 మంది ఉద్యోగులు నియమకం
- 300 మంది సేవ వాలంటీర్లు సేవలు
- 600 మంది పోలీసులతో బందోబస్తు
- ఐదు చోట్ల ప్రసాదాల కౌంటర్లు ఏర్పాటు
- 50,000 లడ్డు ప్రసాదం సిద్ధం చేసిన దేవస్థానం

**విశాఖపట్నం, నవంబవర్ 25, మేజర్‌న్యూస్:** మార్గశిర మాస తొలి గురువారం పూజలకు కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం సర్వం సిద్ధమైంది. బుధవారం అర్ధరాత్రి 12 గంటల కు తొలి గురువారం పూజలు ప్రారంభం కానున్నాయి. అమ్మవారికి ఉభయ దాతలచే విశేష పంచామృత అభిషేకాలు నిర్వహించి స్వర్ణాభరణాలతో ప్రత్యేక పూజ చేస్తారు. అనంతరం గురువారం తెల్లవారుజామున రెండు గంటల ప్రాంతంలో భక్తులకు దర్శనాలకు అనుమతించనున్నారు. తొలి గురువారం అమ్మవారిని వేలాదిమందిగా భక్తులు దర్శనం చేసుకోనున్నారు. అందుకు అనుగుణంగా దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేశారు. అలాగే వివిధ శాఖల అధికారులు ఉత్సవాల్లో తమ వంతు పాత్ర పోషించనున్నారు. మార్గశిర తొలి గురువారం పూజలకు ఉత్తరాంధ్రలోని వివిధ ఆలయాల్లో పనిచేస్తున్న 150 మంది ఉద్యోగులను డిప్యూటీషియన్ పై దేవాదాయ శాఖ నియమించింది. అలాగే ఆలయం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా నాలుగు స్విఫ్ట్ లో 600 మంది పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించనున్నారు. వివిధ ఆధ్యాత్మిక సేవా సంఘాలకు చెందిన 300 మంది వాలంటీర్ల సేవలను దేవస్థానం వినియోగించుకుంటుంది. మరోవైపు భక్తులకు అమ్మవారి ప్రసాదం విక్రయాల ఐదు కౌంటర్లను ఏర్పాటు చేశారు . ఇప్పటికే 50,000 లడ్డులను విక్రయాలకు సిద్ధం చేశారు. అలాగే చక్ర పొంగలి పులిహోర ప్రసాదాలను అప్పటికప్పుడు తయారుచేసి ఎటువంటి కొరత లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. క్యూలైన్లో భక్తులకు త్రాగునీరు మజ్జిగ చిన్న పిల్లలకు పాలు బిస్కెట్లు పంపిణీ చేయనున్నారు.

# ఉత్తరాంధ్ర లో అంచనాల కమిటీ పర్యటన

**విశాఖ సిటీ : నవంబర్ 25 : మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అంచనాల కమిటీ ఈ నెల 25 నుంచి 29వ తేదీ వరకు ఉత్తరాంధ్ర జిల్లాల్లో పర్యటించనుంది.నేడు నగరానికి చేరుకొని,కమిటీ నాలుగు రోజుల పాటు ఉత్తరాంధ్ర పరిధిలో పర్యటించనున్నారు.26వ తేదీ ఉదయం సింహాచలం లక్ష్మీనరసింహ స్వామిని దర్శనం చేసుకుంటారు. తదుపరి ఈవో కార్యాలయంలో దేవాదాయ శాఖ అధికారులతో సమావేశం అవుతారు. అనంతరం కలెక్టరేట్ కు చేరుకొని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులతో సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించనున్నారు. విశాఖ,విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో పర్యటించి పలు అధికారిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం కానుంది. 29వ తేదీ రాత్రికి శ్రీకాకుళం నుంచి నేరుగా రైలు మార్గంలో కమిటీ విజయవాడ చేరుకోనుంది. ఏపీ లెజిస్లేటివ్ సెక్రటరీ జనరల్ ఈ మేరకు షెడ్యూల్ తో కూడిన ఓ ప్రకటన విడుదల చేశారు. ఛైర్మన్ వేగుళ్ల జోగేశ్వరరావు అధ్యక్షతన కమిటీ సభ్యులైన భూమా అఖిల ప్రియ, నిమ్మక జయకృష్ణ, బండారు సత్యానందరావు, కందుల నారాయణరెడ్డి, మద్దిపాటి వెంకటరాజు, పార్థసారథి వాల్మీకి, పాసిం సునీల్ కుమార్, యేలూరి సాంబశివరావు, పెనుమత్స వి.వి. సూర్యనారాయణరాజు, వరుదు కళ్యాణిలు నాలుగు రోజుల పాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లో పర్యటించనున్నట్లు వివరించారు.2019-20, 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాల్లో జరిగిన పనులకు సంబంధించిన అంశాలపై సమీక్షిస్తారు.




## కసింకోట మండలంలో పాఠశాల భవనాలను తనిఖీ చేసిన కొణతాల



అనకాపల్లి ప్రతినిధి ,నవంబర్ 25 ,మేజర్ న్యూస్: అనకాపల్లి నియోజకవర్గం కసింకోట మండలం తేగడ లో కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం నూతనంగా నిర్మిస్తున్న స్కూలు భవన నిర్మాణ పనులు, జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల కసింకోట, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కసింకోట లను పరిశీలించిన మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ . ఈ కార్యక్రమంలో భాగంగా నూతన నిర్మాణ పనులు పరిశీలించి స్కూల్ ప్రిన్సిపల్స్ మరియు డి ఇ ల నుండి వివరాలు అడిగి తెలుసుకుని భవన నిర్మాణం పనులు వేగవంతం చేయాలని నాణ్యత విషయంలో రాజీ పడవద్దు అని, అతి ముఖ్యంగా బాత్రూంలోకి క్వాలిటీ మెటీరియల్ వాడాలని, క్రీడా ప్రాంగణాలకు ప్రాముఖ్యత ఇవ్వాలని, నిధులు వృధా చేయకుండా సద్వినియోగ పరచాలని డి ఇ కి, కాంట్రాక్టర్ కు సూచనలు ఇచ్చారు. కసింకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోడల్ స్కూల్స్ గా తీర్చిదిద్దే విధంగా చర్యలు కొనసాగుతుందని అన్నారు. అనంతరం విద్యార్థినీలతో ముచ్చటించి వాళ్లకున్న సమస్యలను అడిగి తెలుసుకుని, పిల్లలు చేసిన యోగ విన్యాసాల్ని వీక్షించి, పిల్లలందరూ నిత్యం యోగా, ప్రాణాయామం, శారీరక దారుఢ్యం పెంపొందించు కొరకు క్రీడలు ఆడాలని, మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని, తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు, స్కూల్ కి మంచి పేరు తెచ్చే విధంగా విద్యావంతులు కావాలని, అంతకంటే ముఖ్యంగా కిచెన్ గార్డెనింగ్ చేయాలని, పిచికారి మందులు లేని ఆహార పదార్థాలను తినాలని పిల్లలందరినీ ప్రోత్సహించే విధంగా సూచనలు ఇచ్చారు. అలాగే ఉత్తీర్ణత సాధించిన పిల్లలను, అత్యంత అద్భుతంగా యోగ విన్యాసాలు చేసిన పిల్లలను అభినందన తెలిపి సత్కరించి, ఎవరైతే స్టేట్ ర్యాంకులు సాధిస్తారో వాళ్ల చేతే ఈ నూతన స్కూల్ భవనాలను ప్రారంభోత్సవం జరుపబడుతుందని అన్నారు. ఇప్పటివరకు కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం నకు 3.26 కోట్లు, జడ్.పి.హెచ్.ఎస్ స్కూళ్లకు బాలికల రూ. 30.58 లక్షలు, బాలురు రు. 46.60 లక్షలు మంజూరు కాబడ్డాయి.

# 15 రోజులకు ఒకసారి తాగునీటి పరీక్షలు తప్పనిసరి

**: జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అన్ని సంక్షేమ వసతి గృహాలు మరియు అంగన్వాడీలలో సరఫరా అయ్యే తాగునీటిని 15 రోజుల ఒకసారి తప్పనిసరిగా పరీక్షలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్యం మిషన్ కమిటీ జిల్లా స్థాయి సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటి వనరుల వద్ద మురుగు చేరకుండా, పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. క్రమం తప్పకుండ తాగునీటి పరీక్షలు, ట్యాంకుల శుభ్రత, క్లోరినేషన్ తప్పనిసరిగా జరగాలన్నారు. బహిరంగ మల విసర్జన జరగకుండా చర్యలు చేపట్టాలని, కాచిన నీటిని తాగడం, ఆహారం తినే ముందు, మల విసర్జన తరువాత శుభ్రంగా చేతులు కడుక్కోవడంపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. భూగర్భ జలాలు పెంచడానికి కమ్యూనిటీ సోక్ పిట్స్ నిర్మాణం, చెరువు గట్ల పటిష్టం చేయడంపై దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో ఉన్న 1539 గ్రామాల్లో నూరు శాతం గృహాలకు కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేసి 'హర్ ఘర్ జల్' గ్రామాలుగా చేయడానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో జల జీవన్ మిషన్ పనులను సక్రమంగా అమలు చేయాలని జిల్లా గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్యం కార్యనిర్వాహక ఇంజనీర్ అనిల్ కుమార్ కు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్యం కార్యనిర్వాహక ఇంజనీర్ జె. అనిల్ కుమార్, డీ.ఈ., ఎ. సావిత్రి, జెడ్పి సి ఈ ఓ. శివ నారాయణ మూర్తి, జిల్లా పంచాయతీ అధికారి సందీప్ , జిల్లా అటవీ శాఖ అధికారి ఎం శ్యామ్ సుందరామ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆశా దేవి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మంగవేణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హైమావతి, డీఆర్డీఏ పీడీ శచి దేవి, తదితరులు పాల్గొన్నారు.

# తమకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం

**- కె.ఎం పాలెం దళితులు స్పష్టం**

**- నేటి నుంచి తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన**



**దేవరాపల్లి, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** మండలంలోని ముసిడిపల్లి రెవెన్యూ పరిధిలో ఉన్న తమ భూమిని అప్పగించే వరకు ఆందోళన చేపడుతామని కె ఎం పాలెం ఎస్సీ కులానికి చెందిన కణితి అర్జునరావు, అతడి భార్య వరలక్ష్మి స్థానిక విలేకరులతో మంగళవారం మాట్లాడారు. అర్జున రావు భూమిని ఇతరులకు దారాదత్తం చేసేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో దేవరాపల్లి మండల కేంద్రంలో తన కుటుంబం తో కలిసి కణితి అర్జున రావు మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో అర్జున రావు ఆయన కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ సాగులో ఉన్న భూమికి మండల రెవెన్యూ అధికారులే సమస్యలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. ముసిడిపల్లి రెవెన్యూ లో తన సాగులో ఉన్న భూమి ఆన్లైన్ 1బి లో ఉన్నప్పటి తనది కాదని రెవెన్యూ అధికారులు బుకాయించడాన్ని ఆయన తప్పుపట్టారు. ముసిడిపల్లి రెవెన్యూ సర్వే నెంబరు 583/4లో 0.72శెంట్ల భూమికి సబ్ డివిజన్ అయ్యి ఖాతా నెంబరు 100588 యెలా ఏర్పడింది అని ప్రశ్నించారు. ప్రభుత్వానికి చెందిన డి పట్టా భూమిని రక్షించవలసిన అధికారులు రక్షించకపోగా సాగులో తనకు రక్షణ లేదని వాపోయారు. తన సమస్య పరిష్కారం కోరుతూ నేడు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన దీక్షను తమ కుటుంబ సభ్యులతో కలిసి చేపడతామన్నారు. పై సీలింగ్ భూమి ప్రధాన రహదారిని (డాబా పక్కన) అనుకొని ఉండడంతో కొంతమంది భూకబ్జా రాయుళ్లు రెవెన్యూ అధికారులతో చేతులు కలిపి నా స్వాధీన హక్కు అనుభవంలో ఉన్న భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కబ్జాదారులు తమపై దాడి చేయడానికి కూడా ప్రయత్నించారని దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసు కూడా నమోదు అయిందని చెప్పారు. దీనిపై తమకు పూర్తి న్యాయం జరిగే వరకూ పోరాడుతామని భూమి డి పట్టా లబ్ధిదారులు అర్జునరావు, వరలక్ష్మి హెచ్చరించారు.

# వార్డుకో రేటు... అక్రమ నిర్మాణాలకు రూటు...ఇదీ టౌన్ ప్లానింగ్ మాయాజాలం

**- రెసిడెన్షియల్ ప్లానుతో కమర్షియల్ షాపులు నిర్మాణం**

**- జీవీఎంసీ అధికారుల కనుసన్నల్లోనే అక్రమ నిర్మాణాలు**

**- మామూళ్ల మత్తులో సచివాలయ సిబ్బంది**



**అనకాపల్లి, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** పట్టణంలోని జీవీఎంసి టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల రూటే సెప'రేటు'. నిర్మాణాన్ని బట్టి రేటు ఫిక్స్ చేసి అక్రమ దందా దర్జాగా చేస్తుండడం విశేషం. సచివాలయం, జీవీఎంసీ అధికారులకు మధ్యలో కొంతమంది బ్రోకర్లు ఉన్నారు. ఎవరైనా ప్రభుత్వ అనుమతులతో నిర్మాణం చేపడదామని అనుకుంటే వారి వద్ద గెద్దల్లా వాలిపోయి, అధికారికంగా అయితే లక్షల్లో ఖర్చు అవుతుందని, అదే పని అనధికారింగా జీవీఎంసీ, సచివాలయ సాక్షిగా మీ పనులు మేం చేసిపెడతాం అంటూ దందాలకు బ్రోకర్లు తెర తీస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మచ్చుకు ఒక ఉదాహరణ చూస్తే....పట్టణంలోని ఇండోర్ స్టేడియం ప్రాంతంలో ఇటీవల రెసిడెన్షియల్ ప్లానుతో కమర్షియల్ షాపులు నిర్మించినదీ దీనిలో భాగమేనని ఆరోపణలు ఉన్నాయి. దీనికి ప్రధాన పాత్ర సచివాలయ సిబ్బందిదే కాగా కథ, దర్శకత్వం, స్క్రీన్ ప్లే వహించింది మాత్రం టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు కావడం విశేషం. అక్రమ కట్టడాలను తొలగించేందుకు ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా దాడులు చేసి కట్టడాలు తొలగించినా పాపం అనకాపల్లి టౌన్ ప్లానింగ్ అధికారులకు షాపులు కానరాకపోవడం శోచనీయం. నెల రోజులుగా పలు ఫిర్యాదులు చేసినా అధికారుల చెవికెక్కకపోవడం వెనుక మామూళ్ల వ్యవహారమే కారణంగా తెలుస్తోంది. దీనికి తోడు స్థానిక ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు ఈ దందాల వెనుక కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తుంది. రాజకీయ పలుకుబడి ఉంటే జీవీఎంసీ నిబంధనలు ఉల్లంగించినా పర్వాలేదా? ప్లానులతో పనిలేదా? ఈ దందా ఇలా కొనసాగుతూ పోతే పట్టణంలో అనధికార నిర్మాణాలు పెరగడమే కాకుండా భారీ స్థాయిలో ప్రభుత్వ ఆదాయానికి కూడా గండి పడుతుంది. దీనిపై జీవీఎంసీ అధికారులు దృష్టి సారించాల్సి ఉంది.

# చిట్టి వాని పాలెం గ్రామంలో విషాదఛాయలు

**- కల్లుగీత కార్మికుడు చెట్టు ఎక్కి కళ్ళు గీస్తున్న చెట్టు నుండి జారిపడి మృతి**



**అచ్చుతాపురం, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం మండలం, ఇరువాడ పంచాయతీ పరిధిలోని చిట్టివానిపాలెం గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో దొడ్డి నాగరాజు (40) అనే వ్యక్తి తాడిచెట్టు ఎక్కి గీత తీస్తుండగా, ప్రమాదవశాత్తూ చెట్టు నుండి జారి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామస్థులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో. ఘటనా స్థలానికి చేరుకొనిగ్రామస్తులు తెలిపారు దర్యాప్తు చేస్తున్న అచ్చుతాపురం పోలీసులు. మృతున్ని ఎన్టీఆర్ హాస్పిటల్ కి తరలించారని గ్రామస్తులు తెలిపారు.




## నేడు సీతంపేట ఐటీడీఏలో సెంట్రల్ నోడల్ అధికారిని సుజాత శర్మ పర్యటన

**సీతంపేట నవంబర్ 25మేజర్ న్యూస్ :** ఆస్పిరేషన్ బ్లాక్ ప్రోగ్రాం కింద రేపు ఢిల్లీ నుంచి సెంట్రల్ నోడల్ ఆఫీసర్ సుజాత శర్మ, ఐఏఎస్ గారు సీతంపేట ఐటిడిఏలో పర్యటించనున్నారని ఐటీడీఏ పీఓ పవార్ స్వప్నికల్ జగన్నాథ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పర్యటనలో గోరపాడు, మోహన్ కాలనీ గ్రామాల్లో హార్టికల్చర్ కు సంబంధించిన జీడి, పైనాపిల్ (మారిసస్ వెరైటీ) పంటలను పరిశీలించనున్నారు.హడ్డుబంగి బాలికల ఆశ్రమ పాఠశాలను పరిశీలించనున్నారు.జిల్లా అధికారులతో పీవో ఛాంబర్లో అంతర్గత రివ్యూ మీటింగ్ నిర్వహించబడునుమధ్యాహ్నం భామిని మండలం లో మనుమకొండ, బొడ్డగూడ, బత్తిలి పీహెచ్‌సీలను పరిశీలించనున్నారు.

## నాగూరులో ధాన్యం కొనుగోలు ప్రారంభం

### ప్రారంభించిన రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ మధు



**గరుగుబిల్లి, నవంబర్ 21, మేజర్ న్యూస్ :** ధాన్యం కొనుగోలు కేంద్రాల ను రైతులు సద్వినియోగం చేసు కోవడంతో పాటు ప్రభుత్వం ప్రకటిం చిన మద్దతు ధరల పొందాలని రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు అన్నారు. మండల పరిధిలోని నాగూరు గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రమును మంగళవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సమా వేశంలో రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు సూదనరావు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం కొనుగోలు కేంద్రాలకు ధాన్యమును విక్రయించి మద్దతు ధరను పొందాలన్నారు.రైతుల కష్టాలను తెలుసుకున్న కూటమి ప్రభుత్వం రైతులే దేశానికి వెన్నె ముకగా భావించి రైతుల సంక్షేమం కోసం పండించిన ధాన్యము విక్రయించేందుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన ధాన్యమును కొనుగోలు కేంద్రాలకు విక్రయించాలన్నారు. ఈకార్యక్రమంలో అక్కేన వెంకటనాయుడు, బొత్స తాతబాబునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## లింగవివక్ష వ్యతిరేక మాసోత్సవాలు.. డ్రగ్స్ సామూహిక బహిష్కరణలపై ర్యాలీ



**సీతానగరం, నవంబర్ 25, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ (డిఆర్డిఎ) ఎం.సుధారాణి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని వెలుగు అధికారి కె.భారతి ఆధ్వర్యంలో నెలరోజులు నిర్వహించనున్న లింగ వివక్ష వ్యతిరేక మాసోత్సవాలు కార్యక్ర మంలో భాగంగా మంగళవారం నుంచి ప్రారంభమ య్యాయి అలాగే పార్వతీపురం మన్యం జిల్లాఈగల్ తరఫున ఈగల్ సభ్యులు పి.కృష్ణమోహన్, ఎం.జగదీష్ గార్ల ఆధ్వర్యంలో ఈగల్ తరఫున డ్రగ్స్ సామూహిక బహిష్క రణ చేయాలని అలాగే డ్రగ్స్ వద్దు బ్రో నినాదంతో సంయుక్తంగా ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ర్యాలీలో ఈ కార్యక్రమాల యొక్క ఆవశ్య కతను తెలియజేసేందుకు మండల కేంద్రంలో అధికారులు, వెలుగు సిబ్బంది అంగన్వాడి వర్కర్లు,ఈగల్ సభ్యులు కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంఎల్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ భయం, వివక్ష మరియు హింస లేకుండా గౌరవప్రదమైన జీవితానికి నిర్భాఘా తృక అడ్డంకులను పరిష్కరించడం ద్వారా మహిళలు, లింగ వైవిధ్య వ్యక్తుల హక్కులను,సంస్థలను ముందుకు తీసుకువెళ్లడం"ఇతి వృత్తంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు చెప్పారు. మండల వెలుగు ఏపీఎం కె భారతి మాట్లాడుతూ లింగవివక్ష అనే ఆలోచన ఉండరాదని ఆడ, మగ అందరూ సమానమనే భావన తీసుకురావలసిన అవసరం ఉంద న్నారు. అనంతరం ఈగల్ సభ్యులు పి.కృష్ణమోహన్, ఎం.జగదీష్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వాడడం వల్ల జరిగే నష్టం అనర్థాలపై క్షుణ్ణంగా వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ రాజలక్ష్మి, అంగన్వాడి సిబ్బంది సునీత. మేరీశైలజ.వెలుగు సిబ్బంది సీసీలు ఆనంద్. ప్రసాద్. వివోఏలుతోపాటు ఆయా శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తవ్వకాలపై సబ్ కలెక్టర్ కొరడా





**పాలకొండ, మేజర్ న్యూస్ :** మండలం లోని చిన మంగళా పురం గ్రామంలో జరుగుతున్న అక్రమ ఇసుక త్రవ్వకాలపై సబ్ కలెక్టర్ స్వప్నిల్ పవార్ సోమ వారం రాత్రి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో అక్రమంగా ఇసుక తవ్వుతున్న విషయాన్ని గుర్తించి, తక్షణమే ఒక జేసీబీ యంత్రాన్ని సీజ్ చేశారు. ఆకస్మిక తనిఖీలో కీలక చర్యలు మంగళాపురం గ్రామంలోని నాగవల్లి నది వద్ద ఇసుక త్రవ్వకాలు జరుగుతున్నట్లు అందిన సమాచారం మేరకు సబ్ కలెక్టర్ స్వప్నిల్ పవార్ స్వయంగా ఘటనా స్థలానికి చేరుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న వైనాన్ని పరిశీలించి, జేసీబీని స్వాధీనం చేసుకున్నారు. సీజ్ చేసిన జేసీబీని తదుపరి చర్యల నిమిత్తం, పాలకొండ ఎస్.ఐకి అప్పజెప్పారు. దీనిపై కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రోజూ తనిఖీ చేయాలని ఎస్.ఐ.కి ఆదేశాలు అంతేకాకుండా, మంగళాపురం గ్రామంలోని అక్రమ ఇసుక త్రవ్వకాలు జరగకుండా ఉండేందుకు ప్రతిరోజూ తనిఖీలు నిర్వహించాలని సబ్ కలెక్టర్ స్వప్నిల్ పవార్ పాలకొండ ఎస్సైకు ఆదేశించారు. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠినంగా వ్యవహరించాలని, ఇసుక మాఫియా కార్యకలాపాలను అరికట్టడంలో ఏమాత్రం అలసత్వం వహించకూడదని స్పష్టం చేశారు. ప్రకృతి వనరులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. అక్రమంగా ఇసుకను తవ్వుతున్న వారిపై కఠిన చర్యలు తప్పవు. అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి," అని సబ్ కలెక్టర్ స్వప్నిల్ పవార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అక్రమ ఇసుక త్రవ్వకాలపై సబ్ కలెక్టర్ తీసుకున్న ఈ తక్షణ చర్యలు స్థానికంగా హర్షం వ్యక్తం అవుతోంది. ఈయన తో పాటు పార్వతీపురం సబ్ కలెక్టర్ వైశాలి కూడా వున్నారు.

## పలు గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

### – బొబ్బిలి కమిటీ అధ్యక్షులు అప్పల నాయుడు ఆధ్వర్యంలో ప్రచారం



**గరుగుబిల్లి, నవంబర్ 25, మేజర్ న్యూస్ :** త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక బొబ్బిలి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని ఆయా గ్రామాలలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచార కార్యక్రమమును కమిటీ సభ్యులు చేపట్టారు. ఈమేరకు త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక బొబ్బిలి కమిటీ అధ్యక్షులు సిహెచ్ అప్పలనాయుడు ఆధ్వర్యం లో ప్రచారం నిర్వహించారు.మండల పరిధిలోని చినగుడబ, పెదగు డబ, వల్లరిగుడబ, గడబవలస, దళాయి వలస, ఉద్దవోలు తదితర గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేయడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు.

### రైతులు భరోసా కేంద్రాల ద్వారా

## తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలి : రైతు సంఘం నాయకులు



**సీతానగరం నవంబర్ 24 మేజర్ న్యూస్ :** రైతు భరోసా కేంద్రాల ద్వారా తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలని రైతు సంఘ నాయకులు డిమాండ్ చేశారు ఈ మేరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయం నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి లక్ష్మం నాయుడు మాట్లాడుతూ,మండలంలో రైతులు వరి కోతలు పూర్తి చేసి ధాన్యం తయారు కూడా అయ్యాయి, కొన్నిచోట్ల కొనుగోలు కేంద్రాలు తెలిసినప్పటికీ మరికొన్నిచోట్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదు, రైతులకు(గన్ని బ్యాగులు) గోనె సంచులు ఎక్కడ కూడా పూర్తిస్థాయిలో ఇవ్వలేదు, మండలంలో యంత్రాల ద్వారా తయారైన ధాన్యం దళారులకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు లేక,అతి తక్కువ ధరకు 100 కేజీల బస్తా రూ,1400 /-నుండిరూ, రూ 1700/- రూపాయలకు అమ్ముకోవాల్సి వచ్చింది. రైతు పెట్టుబడి కూడా రావడం లేదు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలకు రూ,2369/-లుగా ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించింది. అందుకు అనుగుణంగా ఎక్కడ కొనుగోలు చేయడం లేదు,దళారులు రైతులను నిలువునా మోసం చేస్తున్నారు కావున ఇప్పటికైనా స్పందించి మండలంలో రైతులు వద్ద నిలువ ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా వెంటనే కొనుగోలు చేయాలని, మరోపక్క ప్రకృతి కూడా రైతులకు సహకరించడం లేదు, రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ మొదటి వారం నుండి ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో 24 గంటల్లో సొమ్మును జమ చేస్తామని చెప్పింది, కానీ మండలంలో ఎక్కడా కూడా రైతు వద్ద నుండి ఒక్క గింజ కూడా కొనుగోలు చేయక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండల తాసిల్దార్ వారి కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బి.అప్పారావు, ఉపాధ్యక్షులు,చిట్టి సూర్యనారాయణ, మండల అధ్యక్షులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి ఈశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి రమణమూర్తి. సీఐటీయూ మండల కార్యదర్శి గవర వెంకటరమణ,రైతులు బల్ల నారాయణస్వామి, మూడడ్ల రాఘవ, రెడ్డి సింహాచలం, చంద్రి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పారసాం ఉన్నత పాఠశాలకు
# పూర్వ విద్యార్థులు ఫర్నిచర్ వితరణ



**నెల్లిమర్ల, నవంబరు 25, మేజర్ న్యూస్ :** మండలంలోని పారసాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు ఫర్నిచర్ ను మంగళవారం వితరణగా అందించారు. పూర్వ విద్యార్థులు బూర్లె పైడితల్లి, తర్లాడ శంకరరావు, సంఘం రెడ్డి జగన్నాథం, గొలజాన నారాయణరావు, మీసాల గురువులు, సంఘం రెడ్డి శ్రీను, గొలజాన సూర్యనారాయణ పాఠశాలకు రూ.32వేలు ఫర్నిచర్ ప్రధానోపాధ్యాయులు ఎస్ త్రినాథరావుకి అందించారు. అలాగే పాఠశాలలో రూ.60 వేలు వ్యయంతో నిర్మాణం చేసిన కళావేదికను ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 'ప్రియ'మైన మాటల తూటాలు

**– మధుప్రియను అభినందించిన పోలీసు అధికారులు**
**– శ్రీ సాయి నారాయణ స్కూల్ విద్యార్థిని ప్రతిభ**



**భోగాపురం, నవంబర్ 25, మేజర్ న్యూస్ :** ఆ చిన్నారి మాటల తూటాలు అమోఘం.. మూడు నిమిషాల వ్యవధిలోనే ఆ బాలిక నోటి నుంచి వచ్చే ప్రతి పదం సమాజ మార్పుకు నిదర్శనం. భోగాపురం పంచాయతీ కార్యాలయం వద్ద పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదక ద్రవ్యాల నియంత్రణ ర్యాలీలో శ్రీ సాయి నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. అక్కడ ఉన్న ప్రముఖుల ప్రసంగం తో పాటు ఇదే పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న ఎస్.మధుప్రియ భావోద్వేగ ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. మత్తు విడరా సమాజాన్ని బాగు చేయరా అంటూ తన మనసులోంచి పదునైన భావజాలం అక్కడికి విచ్చేసిన వందలాది మందిని తట్టి లేపింది. చిన్నారి అద్భుత ప్రతిభను అక్కడున్న వారంతా హర్షధ్వానాలతో అభినందించారు.

# డియుఎస్ఇవిఎ ఏర్పాటు

**అధ్యక్షుడిగా బూసాల శ్రీను ప్రధాన కార్యదర్శిగా శివ ప్రసాద్ రెడ్డి**



**విజయనగరం కార్పొరేషన్ నవంబర్ 25, మేజర్ న్యూస్ :** విజయనగరం జిల్లాలో అర్బన్ ప్రాంతాల్లో వార్డు సచివాలయాల కార్యదర్శులు కొత్తగా డిస్ట్రిక్ట్ అర్బన్ సచివాలయ ఎంప్లాయిస్ అసోసియేషన్ (డియుఎస్ఇవిఎ) ఏర్పాటు చేశారు. విజయనగరం నగర పాలక సంస్థ, బొబ్బిలి, రాజాం పురపాలక సంఘాలు, నెల్లిమర్ల నగర పంచాయతీల్లో పనిచేస్తున్న కార్యదర్శులతో అసోసియేషన్ ఏర్పాటు చేశారు. ఈ అసోసియేషన్ అధ్యక్షుడిగా బూసాల శ్రీను, ప్రధాన కార్యదర్శిగా శివప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం. కమలాకర్, సిహెచ్. రమాదేవి, ఎం.రాజేశ్, సహాయ కార్యదర్శులుగా ఎంజె దాశరథి, ఎం.నారాయణరావు, కోశాధికారిగా గొంపన సజీత్, సహాయ కోశాధికారిగా ఎ. సన్యాసినాయుడు, కార్యవర్గ సభ్యులుగా జి.ఉమామహేశ్వరి, ఎస్. మధు, ఆర్. రాజశేఖర్, శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్యను మర్యాద పూర్వకంగా కలిశారు.

# రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది "డాక్టర్ సుంకరి రమణమూర్తి"



**గుర్ల, నవంబర్25, మేజర్ న్యూస్ :** రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఉత్తరాంధ్ర వ్యవస్థాపక అధ్యక్షులు సీనియర్ నాయకులు డాక్టర్ శంకర్ రమణమూర్తి తెలిపారు.మంగళవారం పాలవలస గ్రామంలో "రైతన్నా! మీ కోసం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుంకరి రమణమూర్తి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి రైతుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, గత 50 సంవత్సరాల రాజకీయ ప్రస్థానంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు రైతు సంక్షేమం కోసం కృషి చేశారని పేర్కొన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు "అన్నదాత సుఖీభవ" పథకంలో భాగంగా అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి రెండు విడతలుగా వారి ఖాతాల్లో 14000 రూపాయలు జమ చేయడం జరిగిందని, ఎవరికైనా జమ కానిచో సంబంధిత అధికారులను లేదా పార్టీ కార్యకర్తను సంప్రదించాలని తెలియజేసారు.రైతు పండించే ప్రతి గింజ ప్రతి పంట మన రాష్ట్రానికి బలమని, రాష్ట్రానికి నిజమైన సంరక్షకులు రైతులేనని, వారి బాగోగులు, అభివృద్ధి, సంక్షేమం చూడాల్సిన బాధ్యత అటు సంబంధిత అధికారులపైన, ఇటు ప్రతి కార్యకర్త పైన ఉందన్నారు. చంద్రబాబు గారి పిలుపు మేరకు స్వర్ణాంధ్ర సాధన 2047 అనుగుణంగా మన రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించేదుకు 20047 నాటికి ప్రజల తలసరి ఆదాయం 55 లక్షలు గా చేయదానికి ప్రభుత్వ సహకారం తీసుకుంటూ, ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. దీనిలో భాగంగానే వ్యవసాయ రంగంలో "పంచ సూత్రాల" ను రూపొందించడం జరిగిందని తెలిపారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రభుత్వం నుంచి మద్దతు వంటి పంచ సూత్రాలు అమలు చేస్తే రైతు సంపన్నుడు కాగలడని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గేదెల అప్పలనాయుడు, సుంకరి ఉపేంద్ర, వల్లూరు భాస్కరనాయుడు, చిన్నంనాయుడు, రైతు సోదరులు పల్లేడ సూర్యనారాయణ, కొండ్రోతు సీతంనాయుడు, తాడి నారాయణరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాల్య లైంగిక వేధింపులుపై పరిచయ శిక్షణా కార్యక్రమం

**– ప్రతీ శాఖ సమన్వయంతో పనిచేయాలి – మెరకముడిదాం పిహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అజిత్ బాబు**



**మెరకముడిదాం నవంబర్ 25 మేజర్ న్యూస్ :** చైల్డ్ సెక్సువల్ అబ్యూస్ అనగా బాల్య లైంగిక వేధింపులు పై ప్రతి శాఖ సమన్వయ పరచుకుని లక్ష్యాలు సాధించే దిశగా వెళ్లాలని, మెరక ముడిదాం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ అజిత్ బాబు అన్నారు. మంగళవారం సమన్వయం ఎలా అలవర్చుకోవాలి, శాఖలు ఇవ్వవలసిన కమిట్మెంట్లు ,స్పందించాల్సిన విధానంపై మంగళవారం మండల స్థాయి శిక్షణలో భాగంగా మెరకముడిదాం మండల పరిషత్ కార్యాలయం లో ఓరియంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించ బడినది. ఈ కార్యక్రమంలో సమన్వయం ఎలా అలవర్చుకోవాలి, ఎలా స్పందించాలి, వంటి అంశాలతో పాటు ఇవ్వవలసిన కమిట్మెంట్ల పైన, డాక్టర్.ఎస్. ఉదయ్ కుమార్ గైనకాలజిస్ట్, వై శ్రీనివాస్ సోషల్ వర్కర్, వైద్యాధికారి డాక్టర్ పూజ సిహెచ్ఓ రామారావు, మండల పరిషత్ ఇన్చార్జ్ ఎంపీడీవో సుధాకర్ పట్నాయక్ మండల విద్యాశాఖ అధికారి ఎం.చంద్రశేఖర్ టీం సభ్యులు ఈఈ కింద పేర్కొన్న విషయాలు పట్ల అవగాహన కల్పించారు. వీటితో పాటు బాల్య లైంగిక వేధింపుల పైన అవగాహన, అపోహలు స్థానికంగా నమోదు అవుతున్న కేసుల ఉదాహరణలు, చట్టపరమైన వ్యవస్థలో పోక్సో చట్టం జెజె చట్టం అనగా పిల్లల సంరక్షణ మరియు రక్షణ చట్టం పైనా, ట్రామా చట్టం అనగా భయానకంతోను, ఒత్తిడితో కూడిన సంఘటనల పైన బాల్యంలో జరిగిన ఒత్తిడి తో కూడిన అనుభవం మరియు ప్రభావం పైన, బాల్యంలో జరిగిన హింస, దుర్వినియోగం పిల్లలపై చూపించే ప్రభావం పైనా, పిల్లలను మోసం చేసి దగ్గరవ్వడం, నమ్మకం వారు సంపాదించడం పైన, శాఖల పాత్ర మరియు నివేదికలు, మొదలగు అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో, ఐ సి డి ఎస్, విద్యాశాఖ ప్రధానోపాధ్యాయులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, పోలీస్ శాఖ, ఎన్ జి ఓ లు, డా.ఎస్. ఉదయ్ కుమార్ సైకాలజిస్ట్ వై. శ్రీనివాస్ సోషల్ వర్కర్, వైద్యాధికారి డా. బి.పూజ, సిహెచ్ఓ రామారావు, మండల ఇంచార్జ్ ఎంపిడిఓ సుధాకర్ పట్నాయక్, ఎం.ఇ.ఓ. చంద్ర శేఖర్& టీమ్ సభ్యులు అవగాహన కల్పించారు.

# భారతీయుల ఆత్మగౌరవానికి ప్రతీక భారతరాజ్యాంగం : డాక్టర్ ఎ.కృష్ణప్రసాద్




**విజయనగరం టౌన్, నవంబరు 25, మేజర్ న్యూస్ :** భారతీయుల ఆత్మగౌరవానికి భారత రాజ్యాంగం ప్రతీక అని అత్యంత పవిత్రమైనదని సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి డాక్టర్ ఏ కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం జిల్లాశాఖ అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురజాడ పాఠశాలలో మంగళవారం ఉదయం ఏర్పాటు చేసిన అవగాహనాసదస్సులో పాల్గొని మాట్లాడుతూ మన రాజ్యాంగం సార్వభౌమ, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగమని, ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగం మన దేశందేనని అన్నారు. గురుప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ స్వరూప స్వభావాన్ని తెలిపే లిఖిత పత్రం రాజ్యాంగం, రాజ్యాంగమంటే స్వేచ్ఛ, సమానత్వం సోదరభావాలు, మూలస్తంభాలుగా దేశ ప్రజల సర్వతోముఖాభివృద్ధిని కాంక్షించే సమున్నత ఆశయమని అన్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ గొటేటి హిమబిందు, జనవిజ్ఞాన వేదిక జాతీయ నాయకులు డాక్టర్ కృష్ణాజీ, రాష్ట్ర కోశాధికారి డాక్టర్ పైలా రమేష్ రాజులు మాట్లాడుతూ అన్ని తరగతుల ప్రయోజనాలు రక్షించే దృఢ్కథం మన భారత రాజ్యాంగం కలిగి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఎం సుభద్రాదేవి, న్యాయవాది పి బి ఎస్ పవిత్ర, పాఠశాల కరస్పాండెంట్ ఎం స్వరూప, ప్రిన్సిపాల్ పూడి శేఖర్, రచయిత కాగుపాటి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు అందని రైతు భరోసా సహాయం త్వరలో వేస్తారు అంటున్న అధికార ఘనం



**లక్క వరపు కోట, నవంబర్ 25 (మేజర్ న్యూస్) :** మండలం లోనిఅర్హులు అయిన రైతుల ఖాతాలలో రైతు భరోసా డబ్బులు వేయడం సంతోషించ దగిన విషయం అయితే అర్హత వున్నా కౌలు రైతులకు అలాగే దేవాలయాల భూములు సాగు చేసుకుంటున్న రైతులకు ఇప్పటికి రైతు భరోసా డబ్బులు పడక పోవడం తో సంబంధించిన రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఈ విషయం పై ఎల్ కోట మండల వ్యవసాయ అధికారి డాక్టర్ హరి కృష్ణ ని వివరణ అడుగగా ప్రభుత్వం రెండవ జాబితా లో కౌలు రైతులకు ఎండోమెంట్ భూములు సాగు చేస్తున్న అర్హత వున్నా రైతులకు రైతు భరోసా డబ్బులు ప్రభుత్వం త్వరలో వేస్తుంది అని తెలిపారు. ఈ విషయంలో రైతులు ఆందోళన చెందనవసరం లేదు అని తెలిపారు.

# ఆధునిక పద్ధతుల ద్వారా వ్యవసాయం సాగుచేయాలి

**– బొబ్బిలి వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మధుసూదనరావు**



**రామభద్రపురం, నవంబరు 25 మేజర్ న్యూస్ :** ఆధునిక సాంకేతికతలను ఉపయోగించి వ్యవసాయ పంటలు సాగుచేయాలని బొబ్బిలి వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. మధ సూదనరావు కోరారు. మండల పరిధిలోని నాయుడువలస గ్రామంలో మంగళవారం రైతన్న– నీకోసంపై రైతులకు అవగాహనా సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు వచ్చే పంటలను ఎంపిక చేసి సాగుచేయాలన్నారు. ముఖ్యంగా రసాయనిక ఎరువుల వాడకం గణనీయంగా వాడకం తగ్గించాలని, సేంద్రీయ వ్యవసాయంపై దృష్టిసారించాలని కోరారు. డ్రోన్లు ద్వారా పురుగు మందులు పిచికారి, స్ప్రింక్లర్ల వినియోగం పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. ఏపి ఎయిమ్స్ యాప్ ద్వారా పంటల్లో చీడపీడల నివారణ, పంటల సాగు తదితర వాటిపై అవగాహన పెంపొందించాలన్నారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను సాగుచేయాలన్నారు. ముఖ్యంగా మిల్లెట్స్, మొక్కజొన్న వంటి లాభసాటి పంటలను సాగుచేసి నీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అమరాశివ కూడా పాల్గొన్నారు.

# మానవత్వానికి చెదలు పడుతున్నాయి..!

**– సూఫీ అభిషిక్తులు ఖలీల్ బాబు ఆవేదన – వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ**




**విజయనగరం టౌన్, నవంబర్ 25, మేజర్ న్యూస్ :** ప్రపంచంలో ఎక్కడైనా అనాధ ఆశ్రమాలు, వృద్ధాశ్రమాలు పెరిగిపోతున్నాయంటే..అక్కడ మానవత్వానికి చెదలు పడుతున్నాయన్న సంకేతాన్ని సూచిస్తుందని సూఫీ అభిషిక్తులు, హజరత్ ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్ ముతవల్లి డాక్టర్ ఎండీ ఖలీల్ బాబు తన ఆవేదన వ్యక్తం చేశారు. మానవత్వానికి మాతృకగా నిలిచే సూఫీ పరంపర దక్షిణ భారత సూఫీ సామ్రాట్, దైవాంశ సంభూతులు, మహర్షి ఖాదర్ బాబా వారి ప్రియ శిష్యులు హజరత్ ఖ్వాజా మొహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా (ర.ఆ.) వారి 89 వ జన్మ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సామాజిక సేవకులు, వైద్యులు, బాబా ప్రేమికులైన డాక్టర్ అవసరాల శ్రీధర్ , సంతోష్ సోదరులతో కలిసి ఖలీల్ బాబు ఏటికే వెలుగు ఆశ్రమంలోని వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంచిపెట్టారు. పరిసరాల పిల్లలకు, యువకులకు పండ్లు పంచారు. ఈ సందర్భంగా ఖలీల్ బాబు మాట్లాడుతూ, మనసుల్లో ప్రేమ దూరమైతే, మనుషుల మధ్య బంధాలు దూరమవుతాయని, మనిషి హృదయం మలినమైపోతూ ఉంటే మానవత్వం చచ్చిపోతూ ఉంటుందని అన్నారు. ఎవరైతే తమ హృదయాల్లో ప్రేమను నింపుకుని సత్ కార్యాలు చేస్తారో వారిపై దైవం కరుణ తప్పక ఉంటుందని ఖలీల్ బాబు ఉద్బోధించారు. సాటి మనిషిని ప్రేమిస్తూ, వారి బాధల్లో పాలు పంచుకోవాలని ప్రతీ ఒక్కరినీ కోరుకుంటూ, సూఫీ చంద్ర బింబం ఖాదర్ బాబా వారి దయ, కరుణ, కటాక్షం ప్రతీ ఒక్కరిపై ప్రసురించాలని, అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఖలీల్ బాబు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాబా సేవకులు రంగారావు బాబాయ్, సోషల్ సర్వీస్ యూత్ అంబాసిడర్ ఎండీ అహమ్మద్ బాబు, జుజ్జూరు ఖాదర్, నాగూర్, జర్నలిస్ట్ జైరాజ్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ బాస్కెట్ బాల్ అండర్-19 పోటీలకు ఎంపికైన చందలూరు విద్యార్థులు



**లక్క వరపు కోట, నవంబర్ 25 (మేజర్ న్యూస్) :** ఎల్.కోట మండలం చందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సింగపరపు హేమంత్,వాడబోయిన లాస్య లు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 19 బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు తెలిపారు. ఈ ఎంపిక పోటీలు విజయనగరం విజ్జి స్టేడియంలో అక్టోబర్ 27 వతేదీన ఎస్‌జిఎఫ్ సమక్షంలో టీంలను ఎంపిక చేయడం జరిగిందని, ఈ ఎంపిక పోటీల్లో జిల్లా మొత్తం నుండి 110 మంది క్రీడాకారులు పాల్గొన్నారు అని, ఈ ఎంపికైన క్రీడాకారులు ఈనెల 26 వ తేది నుండి 28 వ తేదీ వరకు విజయవాడ ఎన్టీఆర్ జిల్లాలో జరగబోవు రాష్ట్ర స్థాయి అండర్19 బాల బాలికల బాస్కెట్ బాల్ పోటీలలో విజయనగరం జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని శ్రీరాములు తెలిపారు. ఎంపికైన ఈ క్రీడా కారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సగుబండి శివరామకృష్ణ ఉపాధ్యాయులు, అభినందనలు తెలియజేస్తూ రాష్ట్ర జాతీయ స్థాయిలో పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తావాలని ఆకాంక్షించారు.

# సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా శ్రీ వీరభద్ర స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**లక్క వరపు కోట, నవంబర్ 25 (మేజర్ న్యూస్) :** లక్క వరపు కోట మండల కేంద్రం లో గల శ్రీ వీరభద్ర స్వామి ఆలయం లో ఈ నెల 26 వ తేదీన సుబ్రహ్మణ్యం స్వామి షష్ఠి సందర్భంగా ఉదయం 6 గంటల నుండి శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి లీలా కళ్యాణ మహోత్సవము అత్యంత వైభవంగా నిర్వహించ బడును అని ఆలయ అర్చకులు వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ తెలిపారు ఆ రోజు ఉదయం 9 గంటల నుండి స్వామివారికి ప్రత్యేక అభిషేకము నిర్వహించబడు తుంది అని అయన తెలిపారు ఈ సందర్భంగా 25వ తేదీ మంగళవారం ఉదయం 8 గంటలకు పంచామృత అభిషేకం మరియు శ్రీ సుబ్రమణ్యేశ్వర పాశుపత హోమం ఆలయ అర్చకులు శ్రీహరి శర్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది అలాగే గ్రామ దేవత శ్రీ పట్టాలమ్మ అమ్మ వారికీ సామూహిక కుంకుమ పూజలు నిర్వహించడం జరిగింది బుధవారం జరుగబోయే పూజలో భక్తులు పాల్గొనాలని శ్రీ హరి శర్మ విజ్ఞప్తి చేశారు.





# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**రామభద్రపురం, నవంబరు 25 (మేజర్ న్యూస్) :** రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పాలకొండ అసంబ్లీ టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ కరణం విజయభాస్కర్ తెలిపారు. మండల పరిధిలోని ఇట్లా మామిడిపల్లి గ్రామంలో మంగళవారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే నిశ్చయంతో ఎన్నో కార్యక్రమాలు రూపొందిస్తుందని అన్నారు. ముఖ్యంగా రైతన్న నీకోసం అనే కార్యక్రమం రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఆధు నిక పద్ధతుల ద్వారా వ్యవసాయం చేయడం వల్ల రైతులకు గిట్టుబాటు ధర వస్తుందన్నారు. దీనిపై ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు రైతులకు అవగాహనా సదస్సులు నిర్వహిస్తుందని, వీటిని రైతులు వినియోగించుకోవాలన్నారు. అలాగే రాయితీపై ఎన్నో యంత్ర పరికరాలు, స్ప్రింక్లర్లు మంజూరు చేస్తుందని తెలిపారు. మండలం లోని ఇట్లామామిడి పల్లి గ్రామం రోడ్డు మరమ్మతులకు గురికావడంతో సొంత నిధులతో గోతులు, గుమ్ములు కప్పి పాచ్వర్కు చేశామని తెలిపారు. బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన ఆధ్వర్యం లో అన్ని గ్రామాల అభివృద్ధి పనులు మంజూరుకు ప్రణాళికలు రూపొందించామని, త్వరలోనే అన్ని గ్రామాలకు ఈ పనులు మంజూరవుతాయన్నారు. రావివలస పంచాయతీ లొల్లరపాడు నుంచి మల్లు వరకు రహదారి మరమ్మతులకు రూ.20వేలు తన సొంత నిధులతో మరమ్మతులు చేపట్టినట్టు తెలిపారు. ఈ సమావేశంలో తెలుగుదేశం కార్యకర్తలు చింతారపు సంతోష్, లంక సురేష్లు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి : డాక్టర్ బొత్స సందీప్



**గుర్ల, గరివిడి,నవంబర్ 25 (మేజర్ న్యూస్) :** వైద్య కళాశాలలు ప్రైవేటుకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసహరించుకోవాలని శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ తనయులు, యువ నాయకులు డాక్టర్ బొత్స సందీప్, బొత్స అనూషలు కోరారు. మంగళవారం గెడ్డపువలస, దేవడ, దుమ్మెద గ్రామాల్లో పర్యటించి కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా యువ నాయకులు డాక్టర్ బొత్స సందీప్, బొత్స అనూషలుకు ఆయా గ్రామాల నుండి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కళాశాలలు మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి ఏర్పాటు చేయబడ్డాయనీ. వీటిని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టడం పేద విద్యార్థుల భవిష్యత్తుకు తీరని నష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజల నుండి సంతకాలు సేకరించడంలో చురుకుగా పాల్గొన్నారు.యువ నాయకుల రాకతో ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు, గ్రామ పెద్దలు, విద్యార్థులు తమ కృతజ్ఞతలను తెలియజేశారు. కోటి సంతకాల సేకరణలో ఈ మూడు గ్రామాల ప్రజలు చూపిన ఉత్సాహం ఈ ఉద్యమం పట్ల వారికున్న చిత్తశుద్ధిని, నిబద్ధతను తెలియజేస్తోందని డాక్టర్ సందీప్ అభినందించారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ఈ ఉద్యమానికి మద్దతుగా పెద్ద సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మీసాల విశ్వేశ్వరరావు, జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు,మాజీ ఎంపీపీ కొనిసి కృష్ణం నాయుడు,యలకల అప్పల నాయుడు,వైస్ ఎంపీపీ శ్రీరాములు నాయుడు, మండల ఉపాధ్యక్షులు కొనిసి కళ్యాణ్, దేవడా సర్పంచ్ అప్పల నాయుడు,జగదీష్,వెదుల్లవలస సర్పంచ్ తమ్మీనాయుడు, ఎంపీటీసీ పోలీస్, సర్పంచ్లు ఎంపీటీసీలు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## లక్కవరపుకోట మండల పీఏసీఎస్ చైర్మన్ డైరెక్టర్ల పేర్లు ఖరారు చేసిన ప్రభుత్వం

### – ఎమ్మెల్యే కోళ్లకి కృతజ్ఞతలు తెలిపిన అభ్యర్థులు





**లక్కవరపు కోట, నవంబర్ 25 (మేజర్ న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం పీఏసీఎస్ చైర్మన్ మరియు డైరెక్టర్లను ప్రకటించడము జరిగింది ఈ జాబితాలో ఎల్ కోట మండలం నుంచి పిఏసిఎస్ ఎల్.కోట మండల చైర్మన్‌గా ఎల్ కోట తలారీ గ్రామంకి చెందిన మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకులు మరోతి రామారావు ను అలాగే డైరెక్టర్‌లుగా టీడీపీ మండల పార్టీ సెక్రటరీ గండి రామ్మూర్తి అలాగే మరో డైరెక్టర్‌గా శీరం శెట్టి రామారావుల పేర్లు ఖరారు అయ్యాయి. ఈ ఉత్తర్వులు రావడం పట్ల మారౌతి రామారావు అలాగే డైరెక్టర్‌లు సంతోషం వ్యక్తం చేయడంతో పాటు తమకి ఈ పదవులు వచ్చేందుకు తమ పేర్లు ప్రభుత్వంకి సూచించిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కి తమ కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పీఏసీఎస్ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ, రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, సహకార పరపతి సంఘంని బలోపేతం చేసి రైతులకు అండగా నిలవాలన్నారు. రైతులకు ఎరువులు, రుణాలు, విత్తనాలు సకాలంలో అందజేసే బాధ్యత పీఏసీఎస్‌పై ఉందన్నారు.

## గ్రామాల్లో జరుగుతున్న వివిధ పనులను పరిశీలించిన ఎంపిడిఓ రవికుమార్



**బొబ్బిలి, నవంబర్ 25, మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలంలో దెబ్బగుడి వలస గ్రామంలో గార్బేజి కలెక్షన్ ఎంపిడిఓ పి.రవికుమార్ మంగళవారం పరిశీలించారు. అనంతరం బొబ్బిలి మండలం లో సిహెచ్ బొడ్డవలస గ్రామంలో బౌండరీ ట్రెంచ్ సందర్శించారు.అలాగే సిహెచ్ బొడ్డవలస గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్‌లో మంజూరైన ఐదు లక్షలు సీసీ రోడ్డు సందర్శించి నాణ్యత ఉండేలా చూడాలని తెలిపారు. స్థానిక ఎంపీడీవో రవి కుమార్. వారి వెంట ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉన్నారు. బొబ్బిలి మండలం లో పెంట గ్రామంలో రైతన్న మీకోసం సర్వేలో పాల్గొన్నారు. రైతులతో మాట్లాడారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి, సచివాల సిబ్బంది, అగ్రికల్చరు అసిస్టెంట్ పాల్గొన్నారు. మండలంలో రంగరాయపురం గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎంపీడీవో డిప్యూటీ ఎంపీడీవో అల్లు భాస్కరరావు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి అగ్రికల్చర్ అసిస్టెంట్ అందరు సచివాలయ సిబ్బంది సర్వేలో పాల్గొన్నారు.

## రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : ఏఓ శ్యాం సుందర్ రావు



**బొబ్బిలి, నవంబర్ 25: మేజర్ న్యూస్ :** రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలు ద్వారా తీసుకుంటామని వ్యవసాయ శాఖ ఏఓ మజ్జి శ్యాం సుందర్ రావు తెలిపారు.ఈ మేరకు మంగళవారం మండలం లోని పిరిడి గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ఏఓ శ్యాం సుందర్ రావు, మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని. గత ఏడాది కన్నా మద్దతు ధర ఎక్కువ ఇస్తుందని తెలిపారు. సకాలంలో రైతులకు డబ్బును వారి ఖాతాల్లో జమ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# పత్రికలు ప్రజాస్వామ్య సౌధానికి మూలస్తంభం

### – డియుఎస్ఇవిఎ అధ్యక్షుడు బూసాల శ్రీను



**విజయనగరం కార్పొరేషన్ నవంబర్ 25 (మేజర్ న్యూస్) :** పత్రికలు ప్రజాస్వామ్య సౌధానికి మూలస్తంభం లాంటివని డిస్ట్రిక్ట్ అర్బన్ సచివాలయ ఎంప్లాయిస్ అసోసియేషన్ (డియుఎస్ఇవిఎ )అధ్యక్షుడు బూసాల శ్రీను అన్నారు. అందుకే పత్రికలను ఫోర్త్ ఎస్టేట్ గా చెబుతారని ఆయన తెలిపారు. విజయనగరం జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు లింగాల నరసింగరావు, ప్రధాన కార్యదర్శి వేదుల సత్యనారాయణను మంగళవారం సాయంత్రం నగరంలో ఎన్జీవో హోంలో అభినందించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికలు బహుముఖ పాత్ర పోషిస్తాయని చెప్పారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో అనేక సమస్యలను, రుగ్మతలను వెలుగులోకి తెచ్చి పాత్రికేయులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళుతున్నారని చెప్పారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎం కమలాకర్,సిహెచ్ రమాదేవి, సహాయ కార్యదర్శి దాశరథి మాట్లాడుతూ పాత్రికేయులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ పేదల కష్టాలను, ప్రజల సమస్యలను, నిరుద్యోగుల వెతలను, అధికారుల అవినీతిని ఎండగడుతూ ప్రభుత్వం ముందు ఉంచుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా : సిఐ సతీష్ కుమార్

**బొబ్బిలి, నవంబర్ 25, మేజర్ న్యూస్ :** వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా విధిస్తామని పట్టణ సిఐ కె సతీష్ కుమార్ తెలిపారు.ఈ మేరకు మంగళవారం బొబ్బిలి పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె సతీష్ కుమార్ నేతృత్వంలో బొబ్బిలి ట్రాఫిక్ ఎస్.ఐ. వి.జ్ఞాన ప్రసాద్ నిర్వహించిన వెహికల్ చెకింగ్ లో మద్యం సేవించి ఆటోను నడుపుతున్న అద్దంకి శంకర్రావు S/o నారాయణస్వామి, తారక రామ కాలనీ, బొబ్బిలి పట్టణం చెందిన వ్యక్తిని అను అదుపులోకి తీసుకొని గౌరవ స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్, బొబ్బిలి వారి ఎదుట హాజరు పరచగా సదరు నిందితునికి మూడు రోజులపాటు జైలు శిక్ష విధించి రిమాండ్‌కు పంపడమైనది.

అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన మరో నలుగురు నిందితులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున కోర్టు వారిచే జరిమానా విధించబడినది. కావున బొబ్బిలి పట్టణ, మండల ప్రజలకు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, జైలు శిక్ష కూడా విధింపబడతాయని బొబ్బిలి పట్టణ సి.ఐ. కె.సతీష్ కుమార్ తెలియజేశారు.

# మత్స్యకార సొసైటీ అధ్యక్షునిగా అరజల్ల



**భోగాపురం, నవంబర్ 25: మేజర్ న్యూస్ :** మత్స్యకార సొసైటీ ద్వారా సంఘాన్ని ఐక్యతగా నడిపించి అభివృద్ధి దిశగా తీసుకెళ్ళేందుకు కృషి చేస్తానని చేపల కంచేరు మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు అరజల్ల నరసింహులు తెలిపారు. మంగళవారం నిర్వహించిన సొసైటీ ఎన్నికల్లో తెదేపా నాయకుడు, అందరికీ ఆప్తుడైన నరసింహులను అధ్యక్షుడిగా, ఎరుపిల్లి ఎల్లయ్యను ఉపాధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికైన వారికి పుష్ప మాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరజల్ల నర్సింగరావు, పార్లమెంట్ బీసీ సెల్ కార్యదర్శి అరజల్ల ఎర్రొడుతాత తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో రెవెన్యూ సమస్యలు పరిష్కారించాలి : ఎమ్మెల్యే లోకం నాగ మాధవి



**నెల్లిమర్ల, నవంబరు 25, మేజర్ న్యూస్ :** గ్రామాలలో రెవెన్యూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అధికారులను ఆదేశించారు. మధుపాడ, జోగిరాజుపేట గ్రామాలలో మంగళవారం మన ప్రజలతో మన ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించారు. రెండు గ్రామాలు ప్రజలు రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని వినతులు అందించారు. సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రూ.2.90 లక్షలు నిధులతో నిర్మాణం చేపట్టిన బిటి రోడ్డును ప్రజలకు అంకితం చేశారు. జోగిరాజు పేట అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మధుపాడలో తాగునీటి సమస్య పరిష్కారానికి వాటర్ ట్యాంకు నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని అధికారులకు సూచించారు. గ్రామంలో సీసీ రహదారులు నిర్మాణ పనులను ప్రారంభించాలని సూచించారు. అర్హులైన వితంతువులకు పింఛన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాలలో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కూటమి పాలన సాగుతుందని చెప్పారు. కార్యక్రమంలో జనసేన నాయకులు చనమల్లు వెంకటరమణ, కరిమజ్జి గోవిందరావు, అంబళ్ల అప్పలనాయుడు, పతివాడ అచ్చింనాయుడు పాల్గొన్నారు.

## సోమలింగాపురం సబ్ స్టేషన్‌లో 27న విద్యుత్‌కు అంతరాయం



**మెరకముడిదాం, నవంబర్ 26 (మేజర్ న్యూస్) :** ఈ నెల 27 వ తేదీన సోమలింగాపురం 33 కెవిలో బ్రేకర్ అరేంజ్ మెంట్ పనులు జరగనున్నాయి. ఈ కారణంగా గురువారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విధ్యుత్ అంతరాయం కలుగుతుందని ఏపీఈపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.త్రినాథ తెలిపారు. ఆ రోజున సోమలింగాపురం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు అనగా సోమలింగాపురం, మెరకముడిదాం, ఎం.పాలెం, ఎం.రావివలస, రామాయవలస, గాతాడ, పాండ్రంకి పేట, గొల్లల మర్రివలస, గోపన్నవలస, కొండాలావేరు, భగీరదిపురం, బాదాం, ఊటపల్లి, శ్యామయవలస, కొమ్మానివలస, గాదెల మర్రివలస, బద్నాయని వలస, గ్రామాలకి ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ఆపరేషన్/విజయనగరం పి. త్రినాద్ తెలియజేశారు.

# రైతులను అన్ని విధాలుగా ఆదుకు నేందుకే "రైతన్నా..మీకోసం"

**- మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు - పంచ సూత్రాలపై ఈనెల 29 వరకు కార్యక్రమాలు**

**- అగ్రిటెక్‌పై అన్నదాతల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యం - వచ్చేనెల 3వ తేదీన రైతు సేవా కేంద్రాల్లో వర్క్ షాప్‌లు**



**గరుగుబిల్లి, నవంబర్ 25, మేజర్ న్యూస్ :** రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు అదే విధంగా పంచ సూత్రాలతో లాభసాటి వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు కూటమి ప్రభుత్వం రైతన్నా...మీకోసం కార్యక్రమమును ప్రస్తుతం గ్రామపంచాయతీలో నిర్వహించడం జరుగుతోందని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అన్నారు. మండల పరిధిలోని మరుపెంట గ్రామంలో మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లా డారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం రైతుల కోసం "రైతన్నా మీకోసం" అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింద న్నారు. ఈనేపధ్యంలో వ్యవసాయంలో పంచ సూత్రాలపై రైతన్నా...మీకోసం కార్య క్రమంను వారం రోజులు పాటు గ్రామ పంచాయతీల వారీగా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పలు కార్యక్ర మాలను ప్రస్తుతం నిర్వహించ డం జరుగుతుందన్నారు. అదే విధం గా వ్యవసాయంలో పంచ సూత్రాలు అమలు ద్వారా రైతులకు కలిగే మేలుపై ఇంటింటికి వెళ్లి ప్రజాప్రతి నిధులు, అధికారులు వివరించడం జరుగుతుంద న్నారు. ఈనెల 29వ తేదీ వరకు ఈకార్యక్రమము గ్రామ పంచాయతీల్లో చేపట్టడం జరుగు తుందని ఎంపీపీ రామారావు వెల్లడించారు. డిసెంబరు 3వ తేదీన రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్ షాపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ మరియు అను బంధ రంగాలకు చెందిన అధికారులు పంచ సూత్రాలపై రైతులకు అవగాహ న కల్పిస్తున్నారన్నారు. మారుతున్న ఆహారపు అలవాట్లకు తగ్గట్టుగా రైతులు పంటలు పండించాలని డిమాండ్ ఆధారిత పంటలపై దృష్టి పెడితే ఎన్ని విపత్తులు వచ్చినా తట్టుకోగలమన్నారు. రైతు సంక్షేమ మే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పలు కార్య క్రమాలను అమలు చేయడం జరుగుతుందని ఎంపీపీ ఉరిటి రామారావు పేర్కొన్నారు.

# లింగవివక్ష వ్యతిరేక మాసోత్సవాలు సందర్భంగా ర్యాలీ



**గరుగుబిల్లి, నవంబర్ 25, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ (డిఆర్‌డిఏ) ఎం.సుధారాణి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని వెలుగు అధికారుల ఆధ్వర్యంలో నెలరోజులు నిర్వహించనున్న లింగ వివక్ష వ్యతిరేక మాసోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియజేసేం దుకు మండల కేంద్రంలో అధికారు లు ,వెలుగు సిబ్బంది అంగన్వాడి వర్కర్లు, ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి మాట్లాడుతూ భయం, వివక్ష మరియు హింస లేకుండా గౌరవప్రదమైన జీవితానికి నిర్మాణా త్మక అడ్డంకులను పరిష్కరించడం ద్వారా మహిళలు, లింగ వైవిధ్య వ్యక్తుల హక్కులను, సంస్థలను ముందుకు తీసుకువెళ్లడం"ఇతి వృత్తంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. లింగ వివక్ష వ్యతిరేక మాసోత్స వాలు సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొ న్నారు. మండల వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పెదిరెడ్ల అప్పలనా యుడు మాట్లాడుతూ లింగవివక్ష అనే ఆలోచన ఉండరాదని ఆడ, మగ అందరూ సమానమనే భావన తీసుకురావలసిన అవసరం ఉందన్నారు.

ఈకార్యక్రమంలోవెలుగు సిబ్బంది సీసీలు చందాన తిరుపతి రావు, బొంగు రామినాయుడు, వి.లక్ష్మణరావు,తోయక చంద్రమోహన్, కోటిపల్లి మరియదాసు, ఉడమల శాంతికుమారి, కొప్పర రమేష్, అంగన్వాడీ వర్కర్లు పల్ల కృష్ణవేణి, మూడడ్ల స్వాతి తదితరులు పాల్గొ న్నారు.

# రహదారుల సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లిన ఎంపీపీ

**- ఎమ్మెల్యే జగదీశ్వరి దృష్టికి తీసుకు వెళ్లిన ఎంపీపీ రామారావు - రహదారుల సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చిన ఎమ్మెల్యే జగదీశ్వరి**



**గరుగుబిల్లి, నవంబరు 25, మేజర్ న్యూస్ :** మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని రహదారు లు పూర్తిస్థాయిలో మరమ్మత్తు లకు గురవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందు లకు గురవుతున్నారని ఈమేరకు రహదారులు మెరుగుపరిచేందుకు నిధులు మంజూరు అయ్యేలా తగు చర్యలు చేపట్టాలని కురుపాం నియో జకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరిని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు కోరారు. మండల పరిష త్తు సర్వసభ్య సమావేశంకు ముఖ్య అతిథిగా హాజరైన శాసనసభ్యులు తోయక జగదీశ్వరికి మండలానికి సంబంధించిన పలు సమస్యలు పరిష్కరించాలని ఎంపీపీ రామారావు తెలియజేశారు. మండలంలోని మరుపెంట గ్రామ సమీపం లోని తోటపల్లి పాత రెగ్యులేటర్ కుడి కాలువపై గతంలో నిర్మాణం చేపట్టిన స్లాబ్ కల్వర్టు మరమ్మతులకు గురవడంతో రైతులు పంట పొలాల నుంచి వ్యవసాయ ఉత్పత్తులు తెచ్చుకునేందుకు తీవ్ర ఇబ్బం దులకు గురవుతున్నారని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి దృష్టికి తీసుకువెళ్లారు.

కుడి కాలువపై ఉన్న కల్వర్టు ప్రస్తుతం ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి నెలకొందని ఇది ఏ మాత్రం కూలిన కాలువ అవతల ఉన్న పంటలను రైతులు తెచ్చుకోలేని పరిస్థితి ఉందన్నారు. గొల్లవానివలస గ్రామ సమీ పంలో కల్వర్టు లేని కారణంగా గ్రామస్తులు ఇబ్బందులకు గురవుతున్నారని ఎంపీపీ రామారావు ఎమ్మెల్యే జగదీశ్వరికి తెలియజేశారు. మరు పెంట, గొల్లవానివలస గ్రామాల పరిధిలోని కల్వర్టుల సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఈసందర్భంగా ఎంపీపీ రామారావు ఎమ్మెల్యే జగదీశ్వరిని కోరారు. గరుగుబిల్లి నుంచి బురద వెంకటాపురం పార్వతీపురం శ్రీకాకుళం ప్రధాన రహదారి నుంచి చిలకం గ్రామం వరకు రావు పల్లి నుంచి కొత్తూరు గ్రామ రహదారితో పాటు సన్యాసి రాజుపేట గ్రామముకు వెళ్లే రహదారి పూర్తిస్థాయిలో మరమ్మతులకు గురయ్యాయన్నారు. కొంకడి వరం గ్రామ రహదారి మరమ్మతులకు గురవడంతో రహదారి మీదుగా వెళ్లే వాహన చోదకులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు. ఈ మేరకు రహదారులను మెరుగు పరిచేందుకు నిధులు మంజూరి అయ్యేలా కృషి చేయాలని ఎమ్మెల్యే జగదీశ్వర్ కి ఎంపీపీ రామారావు కోరారు. కొత్తూరు గ్రామా నికి ప్రస్తుతం ఇన్చార్జిగా ఉన్న గ్రామ రెవెన్యూ అధికారిని మార్పు చేసి నూతనంగా గ్రామ రెవెన్యూ అధికా రిని నియమించేందుకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరిని తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దింటి శ్రీధర్ కోరారు. అనంతరం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మాట్లాడుతూ గరుగుబిల్లి మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామా రావుతో పాటు, పలువురు తెలుగు దేశం పార్టీ నాయకులు తెలియజేసిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు చేపట్ట నున్నామని తెలిపారు. అదే విధంగా నియోజకవర్గ పరిధిలోని ఆయా గ్రామాలలోని ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమమును నిర్వహిస్తున్నామ న్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజలు తెలియజేసిన ప్రతి సమస్య కు తక్షణ పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నామన్నారు.

## జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షకు మెగా మోడల్ టెస్ట్

**- పాఠశాల కరస్పాడెంట్ రౌతు సరళ కుమారి**




**గరుగుబిల్లి, నవంబర్ 23, మేజర్ న్యూస్ :** ఉమ్మడి విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల పరిధిలో జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షల్లో అత్యధికంగా సీట్లు సాధించ డంలో శ్రీతిరుమలసాయి హైస్కూల్ ప్రత్యేక పేరు సంపాదించుకుంది. జవహర్ నవోదయ పరీక్షల్లో అత్య ధిక సీట్లు సాధిస్తున్న శ్రీతిరుమల సాయి హైస్కూల్ యాజ మాన్యం విద్యార్థుల తల్లిదండ్రుల మన్ననల ను పొందుతు న్నారు. ఈనేపథ్యంలో జవహర్ నవోదయ సీట్లు సాధించ డంలో ఉమ్మడి విజయనగరం, పార్వతిపురం మన్యం జిల్లాలో ప్రత్యేక గుర్తింపు పొందిన శ్రీతిరుమల సాయి హైస్కూల్లో డిసెంబర్ 7వ తేదీన కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో నిర్వహిస్తున్న జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలకు మెగా మోడల్ టెస్ట్ ను నిర్వహించడం జరుగుతుందని శ్రీతిరుమలసాయి హైస్కూల్ కరస్పాండెంట్ రౌతు సరళకుమారి వెల్లడించారు. జియ్యమ్మవలస మండలం పెదమేరంగి జంక్షన్ లోని శ్రీతిరుమలసాయి హైస్కూల్ లో జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలకు సంబంధించి విద్యార్థులకు మెగా మోడల్ టెస్ట్ (నమూనా పరీక్ష)ను నిర్వహించడం జరుగుతుందని శ్రీతిరుమల సాయి హైస్కూల్ కరస్పాండెంట్ రౌతు సరళకుమారి తెలిపారు. శ్రీతిరుమలసాయి హైస్కూల్లో ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. నవోదయ మెగా మోడల్ టెస్ట్ కు సంబంధించి తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంలో పరీక్ష ఉంటుందన్నారు. నవోదయ మోడల్ టెస్ట్ లో జనరల్ విభాగంలో అత్యు త్తమ ప్రతిభ కనబరిచిన అయిదు గురు విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని కరస్పాండెంట్ రౌతు సరళ కుమారి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల నుండి హాజరైన అయిదుగురు విద్యార్థులు, ప్రైవేటు పాఠశాలల నుంచి హాజరైన ఐదుగురు విద్యా ర్థులకు బహుమతులను అంద జేయడం జరుగుతుందన్నారు. మండల విద్యాశాఖ అధికారి(1) ధనుకొండ గౌరునాయుడు, విద్యా శాఖ అధికారి(2) ముదిలి శ్రీనివాస రావులు బహుమతులు అందజేయ నున్నారని కరస్పాండెంట్ సరళ కుమారి పేర్కొన్నారు. డిసెంబర్ 13వ తేదీన జరగనున్న జవహర్ నవో దయ ప్రవేశ పరీక్షలు వ్రాసే విద్యా ర్థులకు పరీక్షలంటే భయం పోగొ ట్టేందుకు మోడల్ టెస్ట్ ను నిర్వహిం చడం జరుగుతుందని శ్రీతిరుమల సాయి హైస్కూల్ కరస్పాండెంట్ రౌతు సరళకుమారి వెల్లడించారు. ఉమ్మడి విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల పరిధిలోని ఆయా మండ లాలకు చెందిన విద్యార్థులు మెగా మోడల్ టెస్ట్‌లో పాల్గొనాలని కోరారు.

## సివిల్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

**సీతంపేట నవంబర్ 25 (మేజర్ న్యూస్) :** సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్య, కుల, ఆదాయ ధ్రువపత్రాలు, ఆధార్, పాన్ కార్డు, రెండు ఫోటోలతో ఈనెల 26వ తేదీ లోపు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని పీవో ఆ ప్రకటనలో పేర్కొన్నారు. విశాఖపట్నం, విజయవాడ తిరుపతి కేంద్రాల్లో ఉచిత శిక్షణ ఉంటుందని పీవో తెలిపారు. కుటుంబ ఆదాయం రూ.8 లక్షలు లోపు ఉండాలని తెలిపారు.

## స్త్రీ-పురుష సమానత్వంపై జిల్లా వ్యాప్త అవగాహన ర్యాలీ



**పార్వతీపురం (మేజర్ న్యూస్) :** కలెక్టరేట్ నుండి ఎంపీడిఓ కార్యాలయం వరకు మెప్మా మరియు డిఆర్డిఏ ఆధ్వర్యంలో జెండర్ సమానత్వ ర్యాలీ నిర్వహించ బడింది. ఈ ర్యాలీకి జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. "సమాజంలో స్త్రీ-పురుషులిద్దరూ సమానమే" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రధాన ఉద్దేశ్యం అని, స్త్రీ-పురుష సమానత్వంపై అవగాహన పాఠశాలలు మరియు కళాశాలల స్థాయిలోనే ప్రారంభం కావాలని కలెక్టర్ గారు సూచించారు. చిన్నప్పటి నుంచే సమాన హక్కులపై అవగాహన పెంపొందితేనే సమాజం సరికొత్త దిశలో ముందుకు సాగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రతి గ్రామం, ప్రతి వీధిలో ప్రజలకు అర్థమయ్యేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడైనా వివక్ష కనిపించినా వెంటనే అధికారులకు తెలియజేయాలని, సమానత్వ సందేశం సమాజమంతా వ్యాప్తి చెందాలని ఆయన ఆకాంక్షించారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

- రాష్ట్ర ప్రజలను నిండా ముంచేస్తున్న కూటమి ప్రభుత్వం
- భీమిలి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు



**పద్మనాభం, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** భీమిలి నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ ఆద్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కి భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు, యం యల్ సి వరుదు కళ్యాణి,విశాఖ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పేదాడ రమణ కుమారి ముఖ్య అతిథులు హాజరైనారు. డబ్బీర్ ప్రశాంతి పట్నాయక్ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వందల సంఖ్యలో విద్యార్థులు స్వచ్ఛందగా పాల్గొని సంతకాలు చేసి తమ నినాదాన్ని చాటారు. డబ్బీర్ ప్రశాంతి మజ్జి శ్రీనివాసరావు ని గజమాల తో,కళ్యాణి, రమణ కుమారి లను దుస్సాలు వాలు తో సన్మానించి ఆధ్యాత్మిక దైవ చిత్ర పటాలను బహుకరించారు. అనంతరం వైయస్సార్ విగ్రహం కి పూల మాలలు వేసి సుమాంజలి తెలపగా జై జగన్ అంటూ నినాదాలతో హోరెత్తింపజేసారు. కార్యక్రమం ను ఉద్దేశించి మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎలక్షన్ కి ముందు బూటకపు హామీలతో అధికారం లోకి వచ్చిన తర్వాత హామీలు అటకెక్కించడం అన్ని వర్గాల వారు ఇబ్బందులకు గురి అవుతున్నారని. విద్య విషయం లో చూసుకుంటే జగన్ మోహన్ రెడ్డి పాలనలో 17 మెడికల్ కాలేజ్ లను కట్టించి అందులో 5 కళాశాల ను నిర్వహించి పేద మధ్యతరగతి విద్యార్థులు కు ఉన్నత విద్య ను అందిస్తే కూటమి పాలనలో చంద్ర బాబు నాయుడు వాటిని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నాలు చేయడం ఏదైతే ఉందో అది విద్యార్థులు భవిష్యత్తు ను నాశనం చేయడమే సమంజసం కాదని ఈ నిర్ణయం వెంటనే వెనుకకు తీసుకోవాలని లేదంటే వైసిపి పార్టీ మరింత నిలసనలతో పేదవారి పక్షాన గళం విప్పి నిలబడుతుంది అని ఈరోజు దిగ్విజయంగా కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. యంయల్సి వరుదు కళ్యాణి మాట్లాడుతూ జగనన్న పాలన పేదల జీవితాల్లో వెలుగులు నింపితే కూటమి లో చంద్రబాబు నాయుడు పాలన పేదల బతుకులు చీకట్లో కి నెట్టి పేదవారిని చేసి ధనికులు ను అందలం ఎక్కించే విదంగా ఉందని,ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో ప్రజలే ఖచ్చితం బుద్ది చెబుతారని అన్నారు. పేదాడ రమణ కుమారి మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలబడతా వారి పక్షాన ప్రశ్నిస్తా అని ఎలక్షన్ కి ముందు ప్రచారం లో ఓట్లు అడిగిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈరోజు ఆంధ్ర ప్రదేశ్ ప్రజల సంక్షేమం నిర్వీర్యం అవుతుంటే ఎక్కడికి పోయారు. మెడికల్ కళాశాలలు ప్రేవీటీకరణ పై నోరు మెదపకపోవడం అతని విజ్ఞతికే వదిలేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బెందల పద్మావతి, చేకూరి రజని,వైస్ యంపిపి బోని బంగారు నాయుడు, అక్కర మాని రాము నాయుడు,చిల్ల భాస్కర్ రెడ్డి, గాడు శ్రీను,జీరు వెంకటరెడ్డి, అక్కర మాని మంగరాజు,బింగి హరికిరణ్ రెడ్డి, భాగం స్వాతి సుధాకర్, చిప్పాద వెంకటేష్, చెట్ల ఎల్లయ్య రెడ్డి,గుండాసి మధు నాయుడు,సరగడ రఘునాథ రెడ్డి,మద్దెల వెంకట రమణ, వెంపాడ రమణ,పందిరి విజయ్, చిల్ల సూరిబాబు,పీతల వెంకట అప్పారావు,ఉప్పాడ నాగేశ్వరావు,గంటాన సృజన , జీరు చిన రమణ,రామాయమ్మ, నాయకులు కార్యకర్తలు మహిళలు భారీగా పాల్గొన్నారు.

# రైవాడ కాలువపై రోడ్డు, కల్వర్టు నిర్మాణానికి మేయర్ శంకుస్థాపన



**విశాఖపట్నం, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** విశాఖ నగర ప్రజల దాహార్తి తీర్చే ప్రధాన నీటి వనరులైన రైవాడ నుండి విశాఖకు నీరు అందించే రైవాడ కాలువపై కొత్తవలస, దేవరపల్లి రోడ్ లో కృష్ణ రాయుడుపేట వద్ద సుమారు రూ . 91 లక్షలు జీవీఎంసీ సాధారణ నిధులతో రోడ్డు, కల్వర్టు నిర్మాణానికి మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తితో కలిసి శంకుస్థాపన చేశామని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఎంతో అభివృద్ధి చెందుతున్న విశాఖ నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం జలాశయాల అభివృద్ధికి ఎంతో కృషి చేయడం జరుగుతుందని, జలాశయాలలో నీటి నిలువ సామర్థ్యం పెంచి ప్రజలకు అవసరమయ్యే తాగునీరు కాలువలు , పైపుల ద్వారా నగరానికి తీసుకురావడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా జీవీఎంసీ నిధులతో కృష్ణ రాయుడుపేట వద్ద రూ . 91 లక్షల రైవాడ కాలువపై రోడ్డు, కల్వర్టు నిర్మాణం చేపట్టేందుకు మాడుగుల శాసనసభ్యులు ప్రతిపాదన మేరకు శంకుస్థాపన చేశామన్నారు. అనంతరం మాడుగుల శాసనసభ్యులు మాట్లాడుతూ రైతులకు, పట్టణ ప్రజలకు ప్రాణాధారమైన జలాశయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి డ్యాములు, చెరువులు, ఆనకట్లు నిర్మించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. విశాఖ ప్రజల దాహార్తి తీర్చేందుకు రైవాడ రిజర్వాయర్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విశాఖ నగరానికి వచ్చే కాలువపై కృష్ణరాయుడిపేట వద్ద రోడ్డు, కల్వర్టు లు నిర్మించేందుకు శంకుస్థాపన చేసామని తెలిపారు. కార్యక్రమంలో జీవీఎంసీ తాగునీటి విభాగం కార్యనిర్వ హక ఇంజనీరు మురళీకృష్ణ, ఉప కార్య నిర్వాహక ఇంజనీరు, సహాయక ఇంజనీరు,దేవరపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష డైరీ



**పలాస, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** పలాస శాసనసభ్యులు గౌతు శిరీష కార్యక్రమాల వివరాలు. బుధవారం ఉదయం 9.00 గంటలకు పలాస పార్టీ కార్యాలయంలో మంజూరైన సి.ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 10.00 గంటలకు పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ రెడ్డికి వీధి లో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 10.30 గంటలకు పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పురుషోత్తపురం వీధిలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 11.00 గంటలకు పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ తాళబద్రలో "రైతన్న మీకోసం" కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12.00 గంటలకు మందస మండలం నారాయణపురంలో బొంగు దామోదర్ కుమార్తె ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మందస మండలం అంబుగాం లో ముడిమించి నవీన్ యాదవ్ ఇంట్లో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1.00 గంటకు మందస మండలం లోహారిబంద లో దాసరి తాతారావు ఇంట్లో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.00 గంటలకు పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ ఎస్.ఎం.సి ఫంక్షన్ హాల్ లో జరిగే మూల ఉపేంద్ర కుమారుడు వివాహ రిసెప్షన్ కార్యక్రమం లో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.30 గంటలకు పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ నర్సిపురం వెంకట్రావు కుమారుడు వివాహ రిసెప్షన్ లో పాల్గొంటారు. మధ్యాహ్నం 3.00 గంటలకు పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ చిన్నబడం లో కామినాల గోవింద్ కుమారుడు వివాహ రిసెప్షన్లో పాల్గొంటారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో సత్తాచాటిన కోటబొమ్మాళి పాఠశాల విద్యార్థులు



**కోటబొమ్మాళి, నవంబర్ 25, మేజర్ న్యూస్:** మచిలీపట్నం లో ఈనెల 22 నుండి 24 వరకు జరిగిన 69 వ రాష్ట్రస్థాయి బాల, బాలికల అండర్-14 కబడ్డీ పోటీలలో శ్రీకాకుళం బాల, బాలికల జట్లు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. ఈ ఘన విజయంలో భాగస్వామ్యులైన కోటబొమ్మాళి విద్యార్థులు ఆర్. అపర్ణ,ఐ. ముకుంద లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. గోవింద రావు, వ్యాయామ ఉపాధ్యాయులు సి. హెచ్. వాసుదేవరావు, ఎస్. గణేష్, బీసీ హాస్టల్ వార్డెన్ బి. ప్రసాద్, ఉపాధ్యాయ సిబ్బంది మరియు పాఠశాల ఎస్.ఎం.సి చైర్మన్ బోయిన. వెంకటరమణ ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు.

## పద్మావతి అమ్మవారికి విశాఖ నుంచి పువ్వులు



**విశాఖపట్నం, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** పద్మావతి అమ్మవారి పుష్పయాగానికి విశాఖ నుంచి పువ్వులు పంపించారు. శ్రీవారి సేవకులు హిమాంశు ప్రసాద్ నేతృత్వంలో మంగళవారం ఉదయం టీటీడీ కల్యాణ మండపంలో ప్రత్యేకం గా పూజలు జరిపారు. టీటీడీ స్థానిక దేవాలయాల చైర్మన్ పట్టాభి రామ్ పాల్గొని పూజలు చేశారు. వివిధ రకాల పువ్వులు తిరుమల కి పంపించారు. శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలి

– మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు



**పలాస, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో గల సచివాలయాల పని తీరు వ్యవస్థను మెరుగుపరచడానికి గాను మంగళవారం పురపాలక సంఘ కార్యాలయంలో సచివాలయ నోడల్ అధికారులతో మున్సిపల్ కమిషనర్ ఇ. శ్రీనివాసులు సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని మరియు ప్రజలకు జవాబుదారి తనంగా సచివాల సిబ్బంది ఉండేటట్లు చూడవలసిందిగా నోడల్ అధికారులను కోరారు. అలాగే పలు సమస్యలపై వచ్చే వినతులపై ప్రజలకు అక్కడ త్రాగునీటికి ఇబ్బంది లేకుండా ఉండేటట్లు చూడవలసిందిగా నోడల్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ కనకరాజు,రెవిన్యూ ఇన్స్పెక్టర్ అమర్,అసిస్టెంట్ ఇంజనీర్లు మరియు కార్యాలయ సీనియర్ సహాయకులు, జూనియర్ సహాయకులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘ అభివృద్ధికి చిరు వ్యాపారులు సహకరించాలి

– మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు



**పలాస, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ అభివృద్ధికి చిరు వ్యాపారాలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఇ. శ్రీనివాసులు కోరారు. ఫీల్డ్ ఇన్స్పెక్షన్ లో భాగంగా మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు తో కలిసి మంగళవారం ఉదయం పలాస కాశీబుగ్గ ప్రధాన రహదారి కేటి రోడ్డును పరిశీలించారు. ట్రాఫిక్ కు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వ్యాపారాలు చేసుకోవాలని రోడ్డుపై వ్యాపారాలు చేసుకుంటున్న చిరు వర్తకలను కోరారు. అలాగే చిరు వ్యాపారులు తమ వ్యర్థాలను రోడ్లపై వేయకుండా ఉండాలని వ్యాపారులతో పాటు ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బడగల మధు,మున్సిపల్ సిబ్బంది,సానిటరీ ఇన్స్పెక్టర్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈలను బలోపేతానికి ప్రభుత్వం తో వాల్‌మార్ట్ వృద్ధి

: ఎంఓయూ

విశాఖపట్నం: వాల్‌మార్ట్ వృద్ధి, దాని ప్రోగ్రామ్ భాగస్వామి ‘ ఐడియాస్ టు ఇంపాక్ట్ ఫౌండేషన్’ ద్వారా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమలు & వాణిజ్య శాఖతో ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయు)పై సంతకం చేసింది. వాల్‌మార్ట్ వృద్ధి ద్వారా రాబోయే మూడు సంవత్సరాలలో ఉచిత శిక్షణ , వ్యక్తిగతీకరించిన మార్గదర్శకత్వంతో రాష్ట్ర ఎంఎస్ఎంఈ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఈ ఒప్పందం సహాయపడనుందని వాల్‌మార్ట్ ఇంటర్నేషనల్ సోర్సింగ్, సప్లయర్ డెవలప్మెంట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జాసన్ ఫ్రెమ్‌స్టాడ్ అన్నారు. విశాఖపట్నంలో జరిగిన సిఐఐ భాగస్వామ్య సదస్సు 2025లో జరిగిన నిర్ణయం మేరకు తాజాగా ఈ అవగాహన ఒప్పందం చేసుకున్నామన్నారు. 2028 నాటికి అదనంగా 100,000 ఎంఎస్ఎంఈలను శక్తివంతం చేయడానికి వాల్‌మార్ట్ వృద్ధి ప్రయత్నాలలో ఒక ముఖ్యమైన ముందడుగును సూచిస్తుందన్నారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా మాస్టర్‌క్లాస్‌లు మరియు వర్క్‌షాప్‌లను నిర్వహించనుందని, ఫ్లిప్‌కార్ట్ మరియు వాల్‌మార్ట్ మార్కెట్‌ప్లేస్ వంటి దేశీయ మరియు అంతర్జాతీయ ఇ కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలోకి ఎంఎస్ఎంఈలు చేరటానికి, తమ వ్యవస్థలను




ఆధునీకరించడానికి, వ్యాప్తి చెందటానికి మరియు విస్తరించడానికి అవసరమైన సాధనాలతో వాటిని సన్నద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఏపి ఎంఎస్ఎంఈ మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ పాలసీ (2024-29) –ఒక కుటుంబం, ఒక వ్యవస్థాపకుడు కింద ఎంఎస్ఎంఈ వృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యంకు అనుగుణంగా ఈ కార్యక్రమం 2030 నాటికి వ్యవస్థాపక గృహ సంస్కృతిని నిర్మించే లక్ష్యానికి తోడ్పడనుందని చెప్పారు.

## ఈనాడు ఉపన్యాస పోటీల్లో విక్టరీ విద్యార్థుల ప్రతిభ




**పాతపట్నం, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** ఈనాడు, ఈ టీవీ ఆధ్వర్యంలో, విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసెందుకు నిర్వహించిన “నేటి విద్యార్థుల జీవితం పై సెల్ఫోన్ ప్రభావం” అనే అంశంపై ఉపన్యాస పోటీలలో విక్టరీ పాఠశాల విద్యార్థులు తమ వాక్చాతుర్యంతో, హావభావాలతో ఉపన్యసించి నిర్వాహకులను ఆకట్టుకున్నారు. విజేతలుగా పి లక్ష్మీ ప్రసన్న, టి జ్యోత్స్న, యస్ జస్మిత లు మొదటి మూడు స్థానాలు సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శంకర నారాయణ మాట్లాడుతూ ప్రపంచ సమూల అభివృద్ధి కి సాంకేతికత అవసరమని, దాన్ని మంచికి ఉపయోగించాలని తెలిపారు. విద్యార్థులు అదేపనిగా స్క్రీన్ చూడం వలన అనేక మానసిక రుగ్మతలు వస్తాయని ఏ వో శ్రీనివాస్ అన్నారు. విద్యార్థులు సెల్ఫోన్ ను తమ విద్యాభివృద్ధికి ఉపయోగించాలని, దాన్ని దుర్వినియోగం చేయకూడదని డైరెక్టర్ అప్పారావు, తారకేశ్వర రావు గార్లు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఈనాడు ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సి ఆర్ పి లకు ఒకరోజు శిక్షణ



**అరకులోయ, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** పాడేరు డివిజన్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో పనిచేస్తున్న సి ఆర్ పి లకు ఒకరోజు సామాజిక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పాడేరు కాఫీ హౌస్ లో శిక్షణా తరగతులు నిర్వహించి పలు అంశాలపై సిఆర్పి లకు మంగళవారం అవగాహన కల్పించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ స్వామి నాయుడు ఆధ్వర్యంలో డివిజన్ సిఆర్పి లకు పాఠశాల పనితీరు మూల్యాంకనంపై శిక్షణ ఇచ్చారు. సమగ్ర శిక్ష సీఎంవో జ్ఞాన ప్రకాష్ శిక్షణా తరగతుల నిర్వహించగా, డి ఆర్ పి లుగా జి.వాసుదేవ్, ఎం. శ్యాంసుందర్, గంగరాజు వ్యవహరించారు. సామాజిక శిక్షణ పొందిన సిఆర్పిలు పాఠశాలల్లో సామాజిక తనిఖీ చేపడుతారు.

## పడవ బోల్తా పడి గల్లంతు..!

**– మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఆర్థికంగా, ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలి**







**అనంతగిరి, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం జినబడు సమీపంలో పడవ బోల్తాపడి, మృతిచెందిన దెబర రమేష్, గంజాయ్ జీవన్ను ఫారెస్ట్ డిపార్ట్మెంట్ పని నిమిత్తం గాలి అప్పలరాజు(వాచర్) తీసుకుని వెళ్లి తిరిగి వచ్చే సమయంలో ప్రమాదం జరిగింది. చేతికి అందివచ్చిన వారు మృతి చెందడంతో, ప్రభుత్వం వారు ఆర్థికంగా, మరియు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని మృతి చెందిన వారి యొక్క కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారు.

## గంగరాపు దంపతులు గృహ నిర్బంధం



**కొత్తూరు, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా సరుబుజ్జిలి మండలం వెన్నెలవలస థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు కు వ్యతిరేకంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట తలపెట్టిన ఆందోళన కు వెళ్లకుండా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగరాపు సింహాచలం, ఆయన సతీమణి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు ఈశ్వరమ్మ మంగళవారం ఉదయం కొత్తూరు పోలీసులు గృహనిర్బంధించారు. కొత్తూరు మండలం మెట్టూరు బిట్ 3 (ఇరపాదు )లో నివాసానికి ఉదయం నాలుగు గంటలకే పోలీసులు చేరుకోని వారు ఆందోళన కు వెళ్లకుండా పోలీసులు గృహ నిర్భందించారు. కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన తర్వాత ప్రజా ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతుందని వారు ఆరోపించారు. నిర్బందాలతో ప్రజా ఉద్యమాలు ఆపలేరని గంగరాపు అన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ గా ఉన్నప్పుడు మీ హయాం లో బషీరాబాద్ విద్యుత్ ఉద్యమం ఒక సారి గుర్తుకు తెచ్చుకోవాలని గంగరాపు అన్నారు. అధికారం లాఠీలు , తూటలతో ఉద్యమాలు అణచివేస్తామని విర్రవీగితే గిరిజనులు, ఇతర ప్రజానీకం చూస్తూ ఊరుకోరని థర్మల్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కువ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని గంగారపు ప్రభుత్వానికి హెచ్చరించారు.

## అభివృద్ధి పనుల పరిశీలన



**టెక్కలి, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆర్డీఓ ఎం. కృష్ణ మూర్తి మంగళవారం పరిశీలించారు. శ్రీనివాస హాల్ నుంచి లక్ష్మీన రసింహస్వామి ఆలయం వరకు 20 అడుగుల రోడ్డు విస్తీర్ణానికి కొలతలు వేశారు. భవానీనగర్లో రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణ పనులను పరిశీలించారు. పంచాయతీరాజ్ డీఈ సుధాకర్, తహసీల్దార్ సత్యం, ఎంపీడీఓ రేణుక, ఈఓ వెంకటశ్రీనివాస్లకు పలు సూచ నలు చేశారు. ప్రస్తుతం రూ. 14 లక్షల నిధులు ఉన్నాయని, మరో రూ.20 లక్షలకు ప్రతిపాదనలు పంపిస్తామని డీఈ సుధాకర్ తెలిపారు. కార్యక్రమంలో బూత్ టీడీపీ ఇన్చార్జ్ కోరాడ రాంప్రసాద్, సుదర్శనరావు, మోనింగి కృష్ణారావు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం




**సంతబొమ్మాళి, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** మండలంలో యామలపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు విశ్వేశ్వరరావు, లక్ష్మణరావు, మురళీకృష్ణ లను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు చేసిన సేవలను పాఠశాల అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్య కమిటీ చైర్మన్ గోవిందరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కు దుప్పట్లు పంపిణి



**సంతబొమ్మాళి, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** మండలంలో ఆరికివలస ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ తల్లి సరస్వతమ్మ జ్ఞాపకార్థంగా 30 మంది విద్యార్థులకు దుప్పట్లను మండల విద్యాశాఖఅధికారి జలుమూరు చిన్నవాడు చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గున్న దండాసి పొన్నాడ రామారావు, పంగ మురళి, ఉపాధ్యాయులు హరిప్రియ తదితరులు పాల్గొన్నారు

## కృష్ణరాయుడుపేట కల్వర్టు పనులకు శంకుస్థాపన



దేవరాపల్లి, నవంబర్ 25, మేజర్‌న్యూస్: దేవరాపల్లి-కొత్తవలస రోడ్డులో దెబ్బతిన్న కృష్ణరాయుడుపేట కల్వర్టు పునర్నిర్మాణానికి జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మంగళవారం శంకుస్థాపన చేశారు. ప్రయాణికుల ఇబ్బందుల దృష్ట్యా జీవీఎంసీ నిధులు రూ.95 లక్షలతో పనులు చేపట్టినట్లు తెలిపారు. నెలలోగా కల్వర్టు పూర్తి చేస్తామని ప్రజాప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్, ఆర్.వై అగ్రహారం గ్రామ సర్పంచ్ కన్నూరు లక్ష్మి నాగభూషణం, ఉప సర్పంచ్ లెక్కల అచ్చిబాబు, గేదెల బంగారు నాయుడు, దేవరాపల్లి మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కర రావు, రైవాడ ప్రాజెక్ట్ చైర్మన్ పోతల పాత్రు నాయుడు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, రొంగలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆరు గ్రామాలకు విద్యుత్ కు అంతరాయం



దేవరాపల్లి, నవంబర్ 25, మేజర్‌న్యూస్: మండలంలోని పలు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తు పనులు చేపట్టడం కారణంగా నేడు ఆరు గ్రామాలకు విద్యుత్తు సరఫరా నిలిపేయడం జరుగుతుందని స్థానిక సబ్ స్టేషన్ ఏఈ కర్రీ శంకర్రావు తెలిపారు. దేవరాపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ పనుల్లో భాగంగా తెనుగుపూడి, వెంకటరాజుపురం, గరిసింగి, చిన గంగవరంకు అదేవిధంగా బోయిల కింతాడ సబ్ స్టేషన్ పరిధిలోని ములకలాపల్లి, కొత్త పెంట గ్రామాలకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు. ఈ అంతరాయానికి వినియోదారులు సహకరించవలసిందిగా కోరారు.

## జల వనరుల శాఖ మంత్రి వర్యులను మర్యాదపూర్వకంగా కలిసి నియోజవర్గ సమస్యలను తెలియపరచిన

**- రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు**



అచ్చుతాపురం, నవంబర్ 25, మేజర్‌న్యూస్: విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రివర్యులు శ్రీ నిమ్మల రామానాయుడు ని రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి, యలమంచిలి నియోజకవర్గంలో మెంతా తుఫాన్ కారణంగా శారదా నది పరివాహక ప్రాంతాలలో కోతకు గురైన గట్లను మరియు మరమ్మతులకు గురైన ఆయికట్టుల గేట్లను నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని , యలమంచిలి నియోజకవర్గంలో పర్యటించి, శారదా నది పరివాహక ప్రాంతాలను పరిశీలించాలని కోరడం జరిగింది.

# రైవాడ జలాశయాన్ని

**: సందర్శించిన జీవీఎంసీ మేయర్ పీలా**



దేవరాపల్లి, నవంబర్ 25, మేజర్‌న్యూస్: విశాఖ జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు మంగళవారం రైవాడ జలాశయాన్ని సందర్శించారు. జలాశయం అందాలు పర్యాటకులను ఆకర్షిస్తున్నాయని చెప్పారు. విశాఖకు త్రాగునీరు అందించే ఈ జలాశయం కొండ, వాగుల నుండి వస్తున్న నీరు పరిశుభ్రంగా ఉండటం వలన క్లోరినేషన్ అవసరం తక్కువగా ఉంటుందన్నారు. జలాశయం అభివృద్ధికి సహకారం అందిస్తామని మేయర్ వెల్లడించారు. జలాశయం స్థితిగతులను ప్రాజెక్ట్ చైర్మన్ పోతల పాత్రు నాయుడు,మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు వివరించారు. ఈయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ, రైవాడ మాజీ సర్పంచ్ చల్లా తాతయ్యలు, అల్లు అబద్దం, కూటమి నాయకులు ఉన్నారు.

## సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి

**: గోడపత్రిక ఆవిష్కరణ**



అచ్చుతాపురం, నవంబర్ 25, మేజర్‌న్యూస్: సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) అఖిలభారత 18వ మహాసభలు విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుంచి 2026 జనవరి 4 వరకు జరుగుతున్న సందర్భంగా ఈరోజు అచ్చుతాపురంలో గోడపత్రిక ఆవిష్కరించడం జరిగింది. సిఐటియు ఏర్పడిన 55 ఏళ్ల చరిత్రలో మొట్టమొదటిసారి విశాఖపట్నంలో జరుగుతున్నాయి. ఈ మహాసభ జయప్రదానికై కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు కార్యదర్శి ఆర్ రాము, మండల కన్వీనర్ కే సోమునాయుడు పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలంబిస్తున్న ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలపై ఈ మహాసభల్లో పలు తీర్మానాలు చేయడంతో పాటు భవిష్యత్తు పోరాటాలకు రూప కల్పన జరుగుతుందని అన్నారు. అనకాపల్లి జిల్లాలో ఉండే ఫార్మా, బ్రాండిక్స్ తదితర పారిశ్రామిక కార్మికుల ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, పని గంటల పెంపు వంటి అంశాలపై ఎప్పటికే పలు పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. అసంఘటితర కార్మికులు, స్కీం వర్కర్స్ సమస్యలపై సిఐటియు నిరంతరంగా పోరాడుతుందని అన్నారు. ఈ మహాసభలు జయప్రదానికై అందరూ తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వి చంటి, కె పైడిరాజు, వి శ్యాము, టి రాజు, శ్రీను,బాబు నాయుడు,దొరబాబు, వెంకీలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ కు అచ్యుతాపురం విద్యార్థులు



అచ్చుతాపురం, నవంబర్ 25, మేజర్‌న్యూస్: ఈనెల 23న జరిగిన జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో అచ్యుతాపురం మండలానికి చెందిన ఎం జె పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తారకేష్, గోవర్ధన్, జోషిత రోహన్ (ప్రభుత్వ పాఠశాలల విభాగంలో), భవాని స్కూల్ విద్యార్థునులు లోకజ్ఞ, కుందన, సహస్ర (ప్రైవేట్ స్కూల్స్ విభాగంలో) ఉత్తమ ప్రతిభను కనబరచి ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా అచ్యుతాపురం మండల విద్యాశాఖ అధికారి సి ఆర్ కె దేవరాయల్ ఆ విద్యార్థులను, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులను అభినందించారు. రెండు విభాగాలలోనూ అచ్యుతాపురం మండల విద్యార్థులే ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణమని తెలిపారు. డిసెంబర్ 21నుండి 23 వరకూ కాకినాడ జె ఎన్ టీ యు లో జరిగే రాష్ట్ర స్థాయి చెకుముకి పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభను కనబరచి మండలానికి పేరు తీసుకురావాలని కోరారు. చెకుముకి టాలెంట్ టెస్ట్ ద్వారా పాఠశాల విద్యార్థులలో సైన్స్ పట్ల, పరిశోధనల పట్ల ఆశక్తిని పెంపొందించేందుకు చేస్తున్న జనవిజ్ఞాన వేదిక కృషి ఎంతో అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని బి .రజిని.జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు మారిశెట్టి వెంకట అప్పారావు, ఉప్పాడ రాము, బొడ్డేడ రామ్ కుమార్, ఉపాధ్యాయులు ధర్మిరెడ్డి రాజు, సలీం పాల్గొన్నారు.

## మునగపాక లో రైతన్న మీకోసం



మునగపాక, నవంబర్ 25, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన మునగపాక లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ జోత్స్న కుమారి గ్రామాలలో రైతులతో ఈనెల 24 నుంచి 30 వరకు రైతన్న మీకోసం అను కార్యక్రమం నిర్వహిస్తుందని అన్నారు, రైతు ఖాతాలలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, ద్వారా జమైన 7000 రూపాయల నగదు రైతులు పెట్టుబడి సాయం లాగా ఉ యోగించాలని, పెట్టుబడులు తగ్గించి, యూరియా వాడకం తగ్గించే, సేంద్రియ ఎరువులు వాడి, రైతులు అధిక దిగుబడి వచ్చేలాగా, అంతర్ పంటలు, వేయాలని, నీరు వృధా కాకుండా డ్రిప్ ఇరిగేషన్ ద్వారా వ్యవసాయం చేసి అధిక దిగుబడి సాధించాలని అన్నారు, ప్రభుత్వం యొక్క ఉద్దేశం తక్కువ పెట్టుబడి తో అధిక ఆదాయం వచ్చేలాగా వ్యవసాయం చేయాలని రైతులకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో మునగపాక లలిత, పద్మిని, తోటాడలో సింధుజ, నాగులపల్లి లో భాషిత, అరబుపాలెం సింధు,పాటిపల్లి సరిత,నాగవరం సంతోషి, గంటవానిపాలెం మాధవి, చెర్లోపాలెం తులసి, చూచుకొండ పార్వతీ, గణపర్తి నవ్య శ్రీ, ఆర్.బి.కె కేంద్రాలలో రైతులతో సమావేశం లో అవగాహన కల్పిస్తున్నారు.

## దేశీయ కార్ల కి ఇక్కడ తుప్పు రక్షణ కల్పించే చర్యలు తీసుకోవాలి

**- ఎగుమతి కార్ల కి మాత్రం తుప్పు నుంచి రక్షణ**

విశాఖపట్నం, నవంబర్ 25, మేజర్‌న్యూస్: ఎగుమతి మార్కెట్లకు తయారు చేసే కార్లకు తుప్పు నిరోధక రక్షణ బలంగా ఉండగా, దేశీయ మార్కెట్లో అమ్మే కార్లకు అది చాలా తక్కువగా ఉందని ఇండియా లీడ్ జింక్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ (ఐఎల్ జెడ్డీఏ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎల్. పుగజ్‌హెంథి అన్నారు. ఈ విషయంలో భారత ఆటోమొబైల్ పరిశ్రమ విమర్శలు ఎదుర్కొంటుందన్నారు. యూరప్, జపాన్, ఉత్తర అమెరికా, ఆఫ్రికాకు పంపే కార్లలో 70 శాతం పైగా గాల్వనైజ్డ్ స్టీల్ వాడుతూ, 6 నుంచి12 సంవత్సరాల తుప్పు నిరోధక వారంటీ ఇస్తారు. కానీ భారత మార్కెట్లో అమ్మే ఎక్కువ కార్లలో గాల్వనైజేషన్ తక్కువగా ఉండి, తుప్పు వారంటీ దాదాపు ఉండదు. ఈ తేడా వినియోగదారుల హక్కులు, వాహన భద్రత, అలాగే తుప్పు వల్ల భారతదేశానికి కలిగే భారీ ఆర్థిక నష్టంపై ఆందోళనలను రేపుతోంది. అధ్యయనాల ప్రకారం, తుప్పు కారణంగా దేశానికి ప్రతి సంవత్సరం జిడిపిలో దాదాపు శాతం అంటే యూ ఎస్ 100 బిలియన్ డాలర్ల పైగా నష్టం జరుగుతోంది. ఇది వాహనాలు, మౌలిక సదుపాయాలు, పరిశ్రమల వ్యవస్థలపై ప్రభావం చూపుతోంది. సాధారణ కార్ యజమానులకి ఇది పెరుగుతున్న రిపేర్ ఖర్చులు, వేగంగా కూలిపోతున్న నిర్మాణం, అలాగే కొన్ని వర్షాకాలాల్లోనే తగ్గిపోతున్న రీసేల్ విలువ రూపంలో కనిపిస్తోంది. నిపుణుల ప్రకారం, వాహనాన్ని గాల్వనైజ్ చేయడం మొత్తం ఖర్చులో 0.1 శాతం కన్నా తక్కువే పెంచుతుంది. కానీ ఇది యజమానులకు వేల రూపాయల రిపేర్ ఖర్చులను తప్పించగలదు. గాల్వనైజేషన్‌ను వదిలేయడం వినియోగదారులపై భారాన్ని మోపినట్టే అవుతుంది. భద్రత కూడా పెరుగుతున్న ఆందోళన. వాహనం నిర్మాణంలో దాదాపు 70 శాతం స్టీల్ ఉండటంతో, తుప్పు చాసిస్ భాగాలు, సస్పెన్షన్ మౌంట్స్, నిర్మాణ జాయి ంట్లను బలహీనపరచి, డిజైన్ చేసిన క్రాష్ నిరోధను దెబ్బతీయగలదు. ఈ చర్చ మధ్యలో వాహనాల దీర్ఘకాలిక మన్నికను పెంచడంలో జింక్ పాత్రనుఐఎల్ జెడ్డీఏ మరోసారి గుర్తు చేసిందన్నారు.

## గొంతెండుతున్న దాహార్తి తీర్చరా?

### – ఆదివాసీ గిరిజన సంఘం నేత సూటి ప్రశ్న!



**అరకులోయ, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** గత కొన్ని రోజులుగా గొంతెండి పోతున్న దాహార్తి తీర్చే నాథుడు కరువయ్యారని ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు. బాలదేవ్ వాపోయారు. ప్రముఖ పర్యాటక కేంద్రంగా పేరొందిన అరకులోయలో మంచినీటి ఎద్దడి ఏర్పడడంతో స్థానికులు నానా అవస్థలు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అరకు లోయలో ఆయన విలేకరులతో మంగళవారం మాట్లాడుతూ గ్రామీణ నీటి సరఫరా విభాగం (ఆర్డబ్ల్యూఎస్) ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అరకులోయ పరిసరాల్లో మంచినీటి సరఫరా ప్రక్రియ నిలిచిపోయిందని ఆయన విమర్శించారు.ఆర్డబ్ల్యూఎస్ శాఖ నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమన్నారు.గత వారం రోజులుగా కుళాయిల ద్వారా నీటి సరఫరా జరగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు ఆయన తెలిపారు.అరకులోయ మండల కేంద్రంలోని సి. కాలనీ,బి.కాలనీ, పోస్టాఫీస్ కాలనీ,శరభగుడ హౌసింగ్ కాలనీ, రెంటల్ హౌసింగ్ కాలనీ,ప్రభుత్వ ఆసుపత్రి కాలనీ,శరభగుడ,ఆదివాసి కాలనీ,కొండవీధి,అరకులోయ టౌన్షిప్ పరిధిలో సుమారు పదివేల మంది జనాభా కలిగి ఉన్నారని,గత వారం రోజుల నుండి ఆర్డబ్ల్యూఎస్ శాఖ,పెదలబుడు మేజరు పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం వల్ల నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయిందని ఆయన చెప్పారు.మంచినీటి సరఫరాకు,మంచి నీటి ట్యాంకు నిర్వహణ, మరమత్తులపేరుతో లక్షలాది రూపాయలు ఖర్చు పెడుతున్నా అరకులోయలో రక్షిత మంచినీటి సరఫరా పథకంకు శాశ్వత పరిష్కారం జరగడంలేదని ఆయన పేర్కొన్నారు.ఇప్పటికైన సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మంచి నీటి సరఫరా సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని లేని పక్షంలో మంచి నీటి కోసం అల్లాడిపోతున్న ప్రజలతో కలిసి ఆందోళన చేపడతామని పొద్దు.బాలదేవ్ హెచ్చరించారు. అంతకుముందు ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గిరిజన మహిళలు ఖాళీ బిందెలతో కుళాయిల వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శరభగుడ హౌసింగ్ కాలనీ గిరిజన మహిళలు పూర్ణిమ, వరహాలమ్మ,కాసులమ్మ,లక్ష్మి, శాంతి,బుజ్జి డొమిని, యువకులు శ్రీను కుమార్, జనార్దన్,పవన్ కుమార్ తదితరులుపాల్గొన్నారు.

## వృద్ధులు-మహిళలకు వస్త్రాల పంపిణీ



**అరకులోయ, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** గిరిజన వృద్ధులు, మహిళలు, పిల్లలకు మానవ హక్కుల నేర నిరోధక సంఘం (హెచ్ఆర్‌ఏసిఏ)రాష్ట్ర మహిళల విభాగం అధ్యక్షురాలు డాక్టర్ కమ్మిడి. కృష్ణకుమారి వస్త్రాలు పంపిణీ చేశారు.వస్త్రాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబానికి చెందిన గిరిజన మహిళలు,వృద్ధులు చిన్నారులకు ఆమె మంగళవారం వస్త్రాలు అందజేసి ఆదుకున్నారు. తనకు తోచిన విధంగా ఏదోక రూపంలో నిరుపేదలకు సహాయం చేస్తూ సంతృప్తి చెందుతున్న డాక్టర్ కమ్మిడి. కృష్ణకుమారి మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయతీకి చెందిన బొండంగుడ గ్రామంలో వస్త్రాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.దట్టమైన పొగ మంచులో చలిగాలులకు వణికిపోతున్న సమయంలో తమకు హెచ్ఆర్ఏసిఏ స్టేట్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కమ్మిడి.కృష్ణకుమారి వస్త్రాలు దానం చేయడం అభినందనీయమని పేర్కొంటూ ఆమెకు గిరిజన మహిళలు,వృద్ధులు కృతజ్ఞతలు తెలిపారు.

## సరుబుజ్జిలిలో రైతన్న మీకోసం కార్యక్రమం



**సరుబుజ్జిలి, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పశుసంవర్ధక శాఖ ఏడి ఆనందరావు తెలిపారు. సరుబుజ్జిలి మండలం సరుబుజ్జిలి పంచాయితీలో రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో రైతుల ఇంటి వద్దకెళ్ళి ప్రభుత్వం రైతులు కోసం చేపడుతున్న కార్యక్రమాలను మంగళవారం వివరించారు. రైతులకు పిఎం కిసాన్- అన్నదాత సుఖీభవ నిధుల ద్వారా పెట్టుబడి సాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల గోవిందరావు, టీడీపీ నాయకులు యండ రామారావు, బి. శ్రీను, కూన రమణమూర్తి, జి.అనంతరావు, రైతులు పాల్గొన్నారు.

## అదనపు గదుల పరిస్థితులను పరిశీలించిన

### – రాష్ట్ర విద్యాసంక్షేమ మౌలిక వసతుల డైరెక్టర్ పీ.ఎంజే.బాబు



**శ్రీకాకుళం, నవంబరు 25, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ మంజూరు చేసిన మరమ్మతు పనులును సంబందించి నూతన డిగ్రీ కళాశాలను ప్రారంభానికి అవసరమైన అదనపు గదుల నిర్మాణానికి కావలసిన పరిస్థితులను మంగళవారం పరిశీలించారు. పెద్దపాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలను సందర్శించారు. పెద్దపాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులం కళాశాలను సందర్శించి, ఇందులో భాగంగా జిల్లా కోఆర్డినేటర్ వై యశోద లక్ష్మి, పాఠశాల/కళాశాల పిన్సిపల్ శ్రీనివాస్ దేవి, కళాశాలకు కావలసిన క్రీడ మైదానం, త్రాగునీరు సదుపాయం, సదుపాయం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ కిరణ్, కళాశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## భవిత పాఠశాలలో ఆరోగ్య అవగాహన సదస్సు

**సరుబుజ్జిలి, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణంలోని భవిత హైస్కూల్లో మంగళవారం కిషోర్ బాలికలకు ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో శ్రీకాకుళానికి చెందిన డాక్టర్ అన్నెపు శశిధర్ ఆసుపత్రికి చెందిన వైద్యాధికారిని స్రవంతి పిల్లలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. యుక్త వయసులో బాలికలకు వచ్చే



వ్యాధులు, తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. చేతులు శుభ్రపరచడం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయ సిబ్బందికి బీపీ చెక్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సువ్వారి మురళీధర్ రావు, హెచ్ఎం కే.వెంకటేశ్వరరావు, ఆసుపత్రి సిబ్బంది రమేష్, పాఠశాల సిబ్బంది, బాలికలు పాల్గొన్నారు.

## కరజాడలో రైతన్నా మీకోసం కార్యక్రమం



**మెలియాపుట్టి, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలంలోని కరజాడ గ్రామంలో మంగళవారం నాడు వ్యవసాయ సహాయకులు పి .స్వాతి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి ఎస్. దేవి ,సర్పంచ్ బి .పున్నయ్య నేతృత్వంలో కూటమి నేతలు సమక్షంలో రైతన్నా మీకోసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ బృందం ఇంటింటికి సర్వే నిర్వహించి వ్యవసాయం లాభసాటిగా మారడం కోసం రైతులకు రబి మరియు ఖరీఫ్ కాలానికి సంబంధించి పంటలు మార్పిడి, ఎరువులు,పురుగు మందులు వినియోగం పై అవగాహన కల్పించారు.వ్యవసాయములో సాంకేతికత, ఫుడ్ ప్రాసెసింగ్, ధరల గిట్టుబాటు, ప్రభుత్వ మద్దతు అంశాలతో పాటు ఖర్చు తక్కువగా ఉన్న ప్రకృతి వ్యవసాయం ద్వారా లాభార్జన తదితర విషయాలు మీద పలు సూచనలు,సలహాలు ఇస్తూ వారి నుండి ఫిర్యాదులను స్వీకరిస్తామన్నారు. వ్యవసాయ అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలపడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.దీనికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హనుమంతు హేమలత,బిజెపి మండల అధ్యక్షులు నెమలిపురి రవి వీఆర్వో రాము,వెల్ఫేర్ అసిస్టెంట్ కె .చాణక్య, ఊహ,నందిని, ఎర్ర పద్మారావు, దాసరి సరస్వతి, పైడి దుర్యోధన, నర్సింగపాడి , రైతులు పాల్గొన్నారు.

# కొత్త రెవెన్యూ డివిజన్ గా"నక్కపల్లి"

### : వెంకటేష్

### – సీఎం చంద్రబాబుకి మంత్రి అనితమ్మకి ప్రత్యేక ధన్యవాదాలు

**నక్కపల్లి, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** కొత్త రెవెన్యూ డివిజన్ గా నక్కపల్లి ఆమోదం అయిందని నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ తెలిపారు. రాష్ట్రంలో పరిపాలనా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం మరో 5 కొత్త రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. అద్దంకి, నక్కపల్లి, బనగానపల్లె, పీలేరు, మడకశిరలను కొత్త రెవెన్యూ డివిజన్లుగా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా నక్కపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ, నక్కపల్లి రెవెన్యూ డివిజన్ గా సీఎం చంద్రబాబు ఆమోదం తెలపడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు. రాబోయే



కాలంలో ఈ ప్రాంతం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి కాబోతుందని, నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు వస్తాయనితెలిపారు. ఒక రెవెన్యూ డివిజన్లో ఆర్టిఓ కార్యాలయం, సబ్ కలెక్టర్ కార్యాలయం, డీఎస్పీ కార్యాలయం, ఆర్టీసీ కాంప్లెక్స్ వంటి అధికార యంత్రంగా కార్యాలయాలు ఏర్పాటయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకున్న హెూమ్ మంత్రి అనితమ్మకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. కొత్తగా రూపొందించబోయే డివిజన్లతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పరిపాలనా సేవలను వేగంగా విస్తరించేందుకు అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తుందని అన్నారు. ప్రజలకందే సేవలలో పారదర్శకతను పెంచేందుకు ఈ చర్యలు దోహదం చేస్తాయని తెలిపారు. ఈ శుభ సందర్భంగా నక్కపల్లి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షుడు గింజల లక్ష్మణరావు ఆధ్వర్యంలో నక్కపల్లి రూపురేఖలు మారిపోతున్నాయని స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్య కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు



మునగపాక, నవంబర్ 25, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన మునగపాక లో మంగళవారం మెయిన్ రోడ్ ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ఎలమంచిలి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, అనకాపల్లి పార్లమెంట్ వైసీపీ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ లు పాల్గొని మాట్లాడుతూ పేదలకు, విద్యార్థులకు, ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఉండాలని ఉద్దేశంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి మెడికల్ కళాశాలలను మంజూరు చేయిస్తే, ఈ యొక్క కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ పేరుతో కార్పొరేట్ కాంట్రాక్టర్లకు అప్పగించాలని చూస్తుందని అన్నారు, విద్యార్థులకు బకాయిలు లేకుండా ఫీజు రియంబర్స్మెంట్ అందించ ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే చెల్లిందని అన్నారు, ఉద్యమాలకు పుట్టినిల్లు అయిన మునగపాకలో వైద్య కళాశాల ప్రైవేటీకరణకు సంతకాలు సేకరణకు స్వచ్ఛందంగా యువకులు విద్యావేత్తలు, ప్రజలు, రైతులు పాల్గొనడం అభినందనీయమని అన్నారు, ఈ కూటమి ప్రభుత్వం చేస్తున్న వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్నారని కరణం ధర్మశ్రీ బొడ్డేడ ప్రసాద్ అన్నారు, ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పెంటకోట స్వామి సత్యనారాయణ, ఆడారి గణపతి అచ్చం నాయుడు, సూరిశెట్టి రాము, దిమ్మల అప్పారావు, దాసరి అప్పారావు, బొడ్డేడ శ్రీనివాసరావు, మొల్లేటి నారాయణరావు, పథకం శెట్టి రామ జోగి నాయుడు, బి శెట్టి గంగప్పలనాయుడు , పిట్ట మంగారెడ్డి, దొడ్డి వరాహ, బొడ్డేడ బుజ్జి,దొడ్డి బుజ్జి, ఆడారి కాశి బాబు, కాంగ్రెగుల జగన్, శరగడం జగన్నాథరావు, ఆడారి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పథక సోషల్ ఆడిట్ పారదర్శంగా నిర్వహించాలి

: డిప్యూటీ ఎండిఓ స్వామి



రావికమతం, నవంబర్ 25, మేజర్‌న్యూస్: ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ పారదర్శంగా నిర్వహించాలని డిప్యూటీ ఎండిఓ ఎన్. సీతారామస్వామి కోరారు. వెలుగు కార్యాలయంలో మంగళవారం సోషల్ ఆడిట్ కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో మండలంలో 1202 పనులు ఉపాధి పథకం లో పూర్తి చేశామన్నారు. దీనికిగాను 16 కోట్ల 67 లక్షల రూపాయలు ఉపాధి కూలీలకు నాలుగు కోట్ల 50 లక్షలు మెటీరియల్ కు నిధులు మంజూరు పూర్తి అయిందని చెప్పారు. ఈ పనులకు సంబంధించి ఆయా గ్రామాలలో ఆడిట్ సిబ్బంది బహిరంగ విచారణ జరిపి అభ్యంతరాలు స్వీకరించాలని కోరారు. ఎట్టి పరిస్థితులలోను ఒత్తిళ్లకు లొంగవద్దని హితవు పలికారు. ఉపాధి కూలీలు వలసలు నిరోధానికి ఉన్నత ఆశయంతో ప్రభుత్వం ఈ పథకం అమలు చేస్తుందన్నారు. ఈ పథకం నిధులు పక్కదారి పట్టకుండా సోషల్ ఆడిట్ సిబ్బంది లోతైన విచారణ జరపాలని కోరారు. ఈ సమావేశంలో సోషల్ ఫారెస్ట్, గృహ నిర్మాణ, పంచాయతీరాజ్ శాఖ ల అధికారులు ఉపాధి పథకం ఏపీవో చిన్నారావు, కాశి , సోషల్ ఆడిట్ సిబ్బంది పాల్గొన్నారు.

# త్రుటిలో తప్పిన పెను ప్రమాదం



అచ్యుతాపురం, నవంబర్ 25, మేజర్‌న్యూస్: ఓ కారు అదుపుతప్పి టిఫిన్ షాప్ లోకి దూసుకు వెళ్ళింది. త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. అచ్యుతాపురం కైట్స్ కాలేజీ స్టేషన్ రోడ్ లో ఓ కారు మలుపు తిప్పుతుండగా అదుపుతప్పి టాటా మ్యాజిక్ ని ఢీకొని కాలేజీ పక్కనే ఉన్న టిఫిన్ షాప్ లోకి దూసుకు వెళ్లి గోడ బద్దలు కొట్టింది. అయితే కారులో ప్రయాణిస్తున్న వారికి ఎటువంటి గాయాలవలేదు. టిఫిన్ షాప్ గోడ పూర్తిగా బద్దలైంది. అదృష్టవశాత్తు అక్కడ ప్రతిరోజు చెప్పులు కొట్టుకునే అతను భోజన సమయం కావడంతో ఇంటికి వెళ్లాడు ఇంతలో చెప్పులు షాపుపై నుంచి కారు దూసుకు వెళ్లిందని స్థానికులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. అయితే ఎవరికీ ఏమీ కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. .పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**- ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి**

**- మండల సమైక్య ఈసీ సభ్యులకు శిక్షణ**



దేవరాపల్లి, నవంబర్ 25, మేజర్‌న్యూస్: మండల మహిళా సమాఖ్య సమావేశ మందిరంలో అధ్యక్షురాలు డి లావణ్య అధ్యక్షతన యాన్యువల్ ఆక్షన్ ప్లాన్ మాడ్యూల్ - 2 పై గ్రామ సంఘ అధ్యక్షులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ బుల్లి లక్ష్మీ, జడ్పీటీసీ కర్రి సత్యం శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. మహిళలందరూ ఆర్థికంగా, తమ కాళ్ళ మీద వారు ఎదగాలని, ప్రతి ఒక్కరూ సుస్థిరమైన జీవనోపాదులు నెలకొల్పుకొని ఆ జీవనోపాదుల ద్వారా ప్రతినెల పదివేల రూపాయల కంటే ఎక్కువగా ఆదాయం సంపాదించుకునేటట్లు అభివృద్ధి చెందాలని, వారి కుటుంబం మొత్తం ఆర్థికంగా ఎదగాలని మండల సమైక్య ఈ సీ మెంబర్లకు సూచనలు, సలహాలు తెలియజేశారు. నాలుగు రోజులు పాటు ఈ శిక్షణా కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ఎస్. ప్రభాకర్, మండల సమైక్య ఈసీ సభ్యులు, సీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# ట్యాంకర్ల ద్వారా కొత్తకోట కాలనీలకు త్రాగునీరు సరఫరా



రావికమతం, నవంబర్ 25, మేజర్‌న్యూస్: మండలంలో మేజర్ పంచాయతీ కొత్తకోట లో రెండు కాలనీలకు ట్యాంకర్ ద్వారా నీరు సరఫరా చేస్తున్నామని డిప్యూటీ ఎండిఓ ఎన్ సీతారామస్వామి మంగళవారం తెలిపారు. ఈ కాలనీలకు నీరు సరఫరా చేసే రక్షిత మంచినీటి పథకం రెండు నెలల క్రితం మరమ్మత్తు కు గురైంది ఆనాటి నుంచి ట్యాంక్ నుంచి కాకుండా నేరుగా బోరు బావి నుంచి నీరు సరఫరా చేస్తున్నందున అన్ని ప్రాంతాలకు పూర్తిస్థాయిలో త్రాగునీరు చేరలేదు. ఈ విషయమై అంబేద్కర్, అరుంధతి కాలనీవాసులు నిరసన తెలియజేశారు. దీనికి స్పందించిన జిల్లా పంచాయతీ అధికారి సందీప్ యుద్ధ ప్రాతిపదికన ఈ కాలనీలకు ప్రత్యామ్నాయంగా నీరు సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి మంగళవారం సాయంత్రం కొత్తకోట చేరుకొని ట్యాంకర్ ద్వారా కాలనీలకు నీరును సరఫరా చేశారు.

# ది విశాఖపట్నం కోపరేషన్ బ్యాంకు లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరసన పోటీలు



అచ్యుతాపురం, నవంబర్ 25, మేజర్‌న్యూస్: అచ్యుత ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ మరియు ది విశాఖపట్నం కోపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, అచ్యుతాపురం సంయుక్తంగా నిర్వహించిన ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ కోఆపరేటివ్ 2025 భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను సాధించిన అచ్యుత ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ పల్లి శేషగిరిరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో మొదటి బహుమతి పొందిన కావిరి శివ 10వ తరగతి, ద్వితీయ బహుమతి పొందిన సారిపల్లి కల్పన 9వ తరగతి, ద్వితీయ బహుమతి పొందిన దాసరి అనురాధ 9వ తరగతి లకు ది విశాఖపట్నం కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్స్ అయిన ఎ జె స్టాలిన్ గారు, జి జగన్నాధరావు బహుమతులను అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ది విశాఖపట్నం కోపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ జోనల్ మేనేజర్ ఆర్ తిరుమల రావు అచ్యుతాపురం బ్రాంచ్ మేనేజర్ ఆర్ ఉమ , బ్యాంకు మెంబెర్స్, అచ్యుత ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు అల్లు శ్రీనివాసరావు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వై బి నాయుడు, బ్యాంకు సిబ్బంది, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డి.ఎర్రవరం నుంచి జిల్లేడుపూడి వరకు ఎన్ ఆర్ ఐ సహకారంతో జంగిల్ క్లియరెన్స్



నర్సీపట్నం, నవంబర్ 25, మేజర్‌న్యూస్: నాతవరం మండలం డి.ఎర్రవరం నుంచి జిల్లేడుపూడి వరకు రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు, తుప్పలు పెరిగిపోయాయి. దీంతో వాహనదారులు తమ ప్రయాణాలకు తీవ్ర అవస్థలు పడేవారు. దీనిపై స్పందించిన ఎన్ఆర్ఐ లెక్కల వెంకటేశ్వరరావు స్పందించి సొంత నిధులతో జంగిల్ క్లియరెన్స్ పనులు చేయడానికి నిర్ణయించారు. ఈ మేరకు జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర, ఎస్ఐ వై. తారకేశ్వరరావు, ఎంపిడిఒ ఎంఎస్.శ్రీనివాస్, మండల టీడీపీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ ఈ జంగిల్ క్లియరెన్స్ పనులను ప్రారంభించారు. జేసీబీ సాయంతో రోడ్డుకు ఇరువైపులా తుప్పలు, పిచ్చిమొక్కలను తొలగించారు. దీంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర మాట్లాడుతూ ఈ రహదారిలో చాలా కాలంగా జంగిల్ క్లియరెన్స్ చేపట్టకపోవడంతో వాహనదారులు ఇటుగా ప్రయాణాలకు అనేక అవస్థలు పడేవారన్నారు. దీనిపై ఎన్ఆర్ఐ లెక్కల వెంకటేశ్వరరావు దృష్టికి రావడంతో ఆయన స్పందించి సొంత నిధులతో జేసీబీ సాయంతో ఈ పనులను చేపట్టడం జరిగిందని వివరించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ ఐ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తాండవ డిసి మెంబర్ నల్లబెల్లి పుల్లయ్యనాయుడు, పంచాయతీ సెక్రటరీ లోవరాజు, ఎన్ఆర్ఐ టీమ్ సభ్యులు రాజేష్, నానిబాబు, జిల్లేడుపూడి సర్పంచ్ లాలం రమణ, వీఆర్వో మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం సీసాలతో వ్యక్తి అరెస్ట్



పాయకరావుపేట, నవంబర్ 25 , మేజర్‌న్యూస్: పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు పాయకరావుపేట ఎస్ఐ తమ సిబ్బందితో శ్రీ రాంపురం గ్రామ శివారులో దాడులు నిర్వహించి ఎటువంటి రసీదులు లేకుండా అక్రమంగా 8 క్వార్టర్ల మద్యం సీసాలతో ఉన్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. పాయకరావుపేట సి.ఐ జి.అప్పన్న ఉత్తర్వులు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ముగిసిన మండల స్థాయి గ్రిగ్స్ ఆటల పోటీలు



**నరసన్నపేట, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం ఈదులవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి గ్రిగ్స్ ఆటల పోటీలు మంగళవారం ముగిసాయి. గత రెండు రోజులుగా నిర్వహించిన ఈ పోటీలలో మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమానికి నరసన్నపేట నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త బగ్గు అర్చన హాజరయ్యారు. రెండు రోజులుగా నిర్వహించిన ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన పాఠశాలల వివరాలు: 1.వాలీబాల్ :విన్నర్ గా ఏపీ మోడల్ స్కూల్ ఈదులవలస, రన్నర్ విశ్వశాంతి పాఠశాల పోలాకి,2. కబడ్డీ : విన్నర్ విశ్వశాంతి పాఠశాల పోలాకి , రన్నర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిరియాగ్రహారము, 3.కోకో :విన్నర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మబగాం, రన్నర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దీర్ఘాసి,4. బ్యాడ్మింటన్ : ఏపీ మోడల్ పాఠశాల ఈదలవలస, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మబగాం,5. సీనియర్ వాలీబాల్: విన్నర్ ప్రగతి ఉన్నత పాఠశాల పిరియాగ్రహారం, రన్నర్ గవర్నమెంట్ ఉన్నత పాఠశాల పోలాకి,6. కోకో బాయ్స్ విన్నర్ ప్రగతి ఉన్నత పాఠశాల, రన్నర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మభగాం, 7. సీనియర్ బ్యాడ్మింటన్ విన్నర్ జిల్లా పరిషత్ పాఠశాల ఈదలవలస, రన్నర్ ఏపీ మోడల్ స్కూల్ ఈదులవలస,8. జూనియర్ వాలీబాల్ గర్ల్స్ విన్నర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుప్పెడుపేట, రన్నర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఈదలవలస,9. జూనియర్ కోకో గర్ల్స్ విన్నర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మబగాం, రన్నర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుప్పెడుపేట, 10. జూనియర్ కోకో గర్ల్స్ విన్నర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుప్పెడుపేట, రన్నర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దీర్ఘాసి,11. జూనియర్ బ్యాడ్మింటన్ గర్ల్స్ విన్నర్ ఏపీ మోడల్ పాఠశాల ఈదలవలస, రన్నర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మబుగాం,12. సీనియర్ వాలీబాల్ గర్ల్స్ : విన్నర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోడూరు, రన్నర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దీర్ఘాసి,13. సీనియర్ కోకో గర్ల్స్ విన్నర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మబగాం, రన్నర్ కేజీబీవీ పోలాకి, 14. సీనియర్ కబడ్డీ గర్ల్స్ విన్నర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోడూరు, రన్నర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఈదలవలస,15. సీనియర్ బ్యాడ్మింటన్ గర్ల్స్ విన్నర్ ఏపీ మోడల్ పాఠశాల ఈదలవలస, రన్నర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మబగాం నిలిచాయి. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, రాష్ట్ర కాలింగ కార్పొరేషన్ చైర్మన్ రోనంకి కృష్ణ నాయుడు అందజేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ పైడి ప్రవీణ, మండల విద్యాశాఖ అధికారులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కూటమి నాయకులు,మండల పిఈటిల బృందం పాల్గొన్నారు.

# పాతపట్నంలో జాతీయ సమైక్యత ర్యాలీ

**- సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు యువతకు తెలియజేయాలి**

**- ఐక్యతా యాత్ర ఉత్తరాంధ్ర కన్వీనర్ ఎచ్చెర్ల శాసన సభ్యులు నడికుదిటి ఈశ్వరరావు**



**పాతపట్నం, నవంబరు 25, మేజర్‌న్యూస్:** సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు యువతకు తెలియజేయాలని ఐక్యతా యాత్ర కార్యక్రమం ఉత్తరాంధ్ర కన్వీనర్ ఎచ్చెర్ల శాసన సభ్యులు నడికుదిటి ఈశ్వరరావు వెల్లడించారు. దేశ ఉప ప్రధాని భారత్ ఐక్యతకు ఏనలేని కృషి జరిపిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయింతి సందర్భంగా కొనసాగుతున్న స్ఫూర్తి కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం ఉదయం పాతపట్నంలో మూడో విడత జాతీయ సమైక్యత ర్యాలీ నిర్వహించారు. నీలమణి దుర్గ గుడి నుంచి కె.యస్.ఎమ్ ఫంక్షన్ హాల్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడలు మంత్రిత్వ శాఖ మేరా యువ భారత్, జాతీయ సేవా పథకం జిల్లా శాఖలు సంయుక్తంగా ఈ ర్యాలీని చేపట్టారు. అనంతరం కె.యస్.ఎమ్ ఫంక్షన్ హాల్ యందు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు యువతకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. భారతదేశపు ఉక్కు మనిషి, ఏకీకృత భారత రూపశిల్పి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. వందేమాతరం రచన జరిగి 150 వసంతాల సంబరాలు దేశవ్యాప్తంగా నిర్వహించు కుంటున్నామని, ప్రతి ఒక్కరూ ఈ మహాకార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం తర్వాత దేశంలో 565 సంస్థానాల ఏకీకరణకు పటేల్ చేసిన కృషి వలన భారత్ నేడు సమైక్యంగా ఉందని అన్నారు. చదువుకున్న యువత విదేశాలకు వెళ్లకుండా వికసిత్ భారత్ లో పాల్గొని దేశానికి అండగా నిలవాలని కోరారు. మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ కె. వెంకట్ ఉజ్వల్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయింతి పురస్కరించుకొని ఆయా పార్లమెంటరీ నియోజకవర్గాల పరిధిలో అక్టోబర్ 31వ తేదీ నుంచి నవంబరు 25వ తేదీ వరకూ విద్యార్థులకు, యువతకు భాగస్వామ్యం చేసి పలు రకాల కార్యక్రమాలు నిర్వహించాలని సర్దార్ వల్లభాయ్ పటేల్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని, వందేమాతరం గేయాన్ని మన జీవనాడిగా చేసుకోవాలి అని అన్నారు. మేరా యువ భారత్ గణంకాధికారి, కార్యక్రమ సహాయకులు డి.శ్రీనివాసరావు ఆత్మ నిర్భయపై ఈ కార్యక్రమంలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. దీనిలో భాగంగా పాతపట్నంలో జరిగిన ర్యాలీ జిల్లాలో మూడవ ర్యాలీ అని, ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దంతులూరి వనజ, పాతపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎన్.సన్యాసినాయుడు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె చక్రపతి, జాతీయ NSS అవార్డు గ్రహీత ఆర్ లీలా ప్రసాద్ రెడ్డి, వివిధ కళాశాల ప్రిన్సిపాల్స్, ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారులు యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతే దేశానికి వెన్నుముక...

**- బగ్గు రమణమూర్తి..**



**నరసన్నపేట, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం, బుడితి లక్ష్మీపురం గ్రామంలో జరిగిన "రైతన్నా మీ కోసం" కార్యక్రమంలో శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని అక్కడి రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నదాతలకు నమస్కారాలు తెలుపుతూ "వ్యవసాయం రాష్ట్రానికి బలం నేను కూడా రైతు బిడ్డనే. రైతు సమస్యలు నాకు తెలుసు.అందుకే రైతును రాజును చేయడం కూటమి ప్రభుత్వం ధ్యేయం" అని తెలిపారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్య కార్యక్రమాలను సంక్షిప్తంగా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, మండల పార్టీ అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ,సారవకోట పిఎసిఎస్ అధ్యక్షులు సురవరపు తిరుపతిరావు ,మార్కెట్ కమిటీ చైర్మన్ తర్ర బలరాం , క్లస్టర్ ఇంచార్జ్ పట్ట ఉమామహేశ్వరరావు, పర్లాం వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ వైస్ చైర్మన్ పొదిలాపు వేణుగోపాలరావు, సర్పంచ్లు పొదిలాపు కృష, పొన్నాన శంకరరావు ,తర్ర లచ్చుము ,మెండ మురళి, నిక్కు జనార్ధన ,బోర ధనుంజయ్ ,శిమ్మ రామకృష్ణ,ఇసా నాగరాజు తహశీల్దార్ ఎంపీడీవో , వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీసీ రోడ్డుపై ఇల్లు నిర్మాణం

**- ఆక్రమణదాడుకి అధికారులు వత్తాసు**



**సంతబొమ్మాళి, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** మండలంలో మలగాం పంచాయతీ బొడ్డువానిపేట గ్రామంలో సిసి రోడ్డుపై ఇరువైపులా ఇల్లు నిర్మాణం చేపట్టడంపై జిల్లా కలెక్టర్ కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే మండలం బొడ్డువానిపేట గ్రామానికి చెందిన గోర్జంగి అప్పలస్వామి, ఆయన కుమారులు శివ, భాస్కరరావు కలిసి ప్రభుత్వ నిధులతో వేసిన సిసి రోడ్డుపై ఇల్లు నిర్మాణం చేపట్టారు. సిసి రోడ్డుపై ఇంటి నిర్మాణంతో ఆగకుండా ఇంటిని నుండి సైడు వాల్ ను తారురోడ్డు అనుకొని నిర్మాణం చేపట్టడంతో స్థానికులు, ద్విచక్ర వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. సీసీ రోడ్డుపై ఇంటి నిర్మాణం చేపట్టడంపై గ్రామానికి చెందిన గొర్జంగి చెంచయ్య అతని భార్య దాలమ్మ నిలదీయడంతో వారిపై దాడి చేయడంతో అక్రమ నిర్మాణాలపై అడగడానికి గ్రామస్తులు వెనకడుగు వేశారు. ఆక్రమణలపై అధికారులు కూడా అక్రమణదారుడికి వత్తాసు పలికి ఆక్రమణ తొలగించకుండా జాప్యం చేస్తున్నారు. మరోపక్క ఆక్రమణలు తొలగించామని ఎండస్మెంట్ కూడా అధికారులు ఇవ్వడం కోసమెరుపు. దీంతో మరోసారి అక్రమ నిర్మాణాలపై కలెక్టరేట్ లో జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు, మంగళవారం ఎంపీడీవో జయంత్ ప్రసాద్ కు చెంచయ్య, దాలమ్మ ఫిర్యాదు చేశారు. సిసి రోడ్డుపై ఇల్లు నిర్మాణం చేపట్టడంతో రాకపోకలు నిలిచిపోయాయని , వర్షపు, వాడిక నీటితో కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, సిసి రోడ్డుపై నిర్మాణాలు తొలగించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. న్యాయం జరగకపోతే ప్రభుత్వ నిధులతో నిర్మాణం చేపట్టిన సిసి రోడ్డుపై ఇల్లు నిర్మాణం చేపట్టడంపై లోకయుక్త లో ఫిర్యాదు చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

# లింగ ఆధారిత వివక్ష పై జిల్లాలో నెల రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు

**- కరపత్రాలు ఆవిష్కరించిన డీఆర్డిఏ, పీ డీ. శచి దేవి**



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** లింగ ఆధారిత వివక్షపై పోరాటం చేసేందుకు పౌరులం దరిలో బాధ్యత పెరగాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు శచి దేవి పిలుపునిచ్చారు. క్రియాశీల అవగాహన కల్పించటం ద్వారా నివారణ చర్యలను బలోపేతం చేయవచ్చని ఆయన పేర్కొన్నారు. స్త్రీ, పురుషుల సమానత్వం ద్వారానే సమాజం అనుకున్నదానికంటే వేగవంతంగా ఎదుగుతుంద న్నారు. అవకాశాలు పెరుగుతాయని అభిప్రాయప డ్డారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 25 నుంచి డిసెంబర్ 23వ తేదీ వరకు నయీ చేతన 4.0- మార్పు కోసం ముందడుగు అనే పేరుతో చేపట్టనున్న కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలను మంగళవారం కలెక్టరేట్ డీఆర్డీఏ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో డీఆర్డీఏ అదనపు పథక సంచాలకులు జి. డైజి, ప్రాజెక్ట్ మేనజేర్లు ఎస్.ఎస్.రత్నప్రభ, కె కుమారస్వామి, పీ రమణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాక్ అసెంబ్లీకి నక్కపల్లి విద్యార్థిని స్నేహలత ఎంపిక కావడం గర్వకారణం

**: హెూం మంత్రి వంగలపూడి అనిత**



**నక్కపల్లి, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న మాక్ డ్రిల్ అసెంబ్లీకి నక్కపల్లి ప్రాంతానికి చెందిన విద్యార్థిని స్నేహలత ఎంపిక కావడం పాయకరావుపేట నియోజకవర్గానికి గర్వకారణమని హెూంమంత్రి వంగలపూడి అనిత అభినందించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులంలో పదో తరగతి చదువుతున్న స్నేహలతను హెూమ్ మంత్రి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. మాక్ అసెంబ్లీలో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అని అన్నారు.

## డ్వాక్రా మహిళలకు ఎంపీడీవో ఆఫీస్ లో శిక్షణ తరగతులు



వి మాడుగుల, నవంబర్ 25, మేజర్‌న్యూస్: మాడుగుల మండలంలో ఎంపీడీవో ఆఫీస్ లో ఎంపీడీవో కొంకే అప్పారావు ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు తడి చెత్త పొడి చెత్త పై వేరు చేసే విధంగా మహిళలకు శిక్షణ తరగతులు ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు గా ఎంపీడీవో కొంకే అప్పారావు మంగళవారం ఉదయం 29 పంచాయతీలు డ్వాక్రా సంఘాల అధ్యక్షులు సెక్రెటరీల కు సి ఆర్ పి లకు పర్యావరణ పరిరక్షణ పచ్చదనం పెంపొందించుట కు కార్యక్రమాలపై శిక్షణ తరగతులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారాం మాట్లాడుతూ మహిళలకు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం అన్ని రకాలుగా ఏర్పాటు చేస్తుందని ప్రతి మహిళ ఈ విషయాన్ని గుర్తించుకొని గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రత పట్ల శ్రద్ధమాపించాలన్నారు ఏపీఎం కుమారి మాట్లాడుతూ గ్రామాల్లో ప్లాస్టిక్ అనేది లేకుండా చేయాలని ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలను ఇంటింటికి వెళ్లి వివోఏలు వివరించాలన్నారు దీని సంబంధించిన శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ డి సురేష్ కుమార్ పంచాయతి కార్యదర్శి షేక్ హుస్సేన్ మండల సమైక్య అధ్యక్షురాలు రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## సంయుక్త కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన

**- కొత్త క్రిమినల్ చట్టాల్లో వచ్చిన మార్పులు, సైబర్ మోసాలపై అవగాహన అవసరం**

**- అనకాపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వెంకట నారాయణ**



అనకాపల్లి, నవంబర్ 25, మేజర్‌న్యూస్: పట్టణంలోని సంయుక్త డిగ్రీ కళాశాలలో అనకాపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వెంకట నారాయణ, ఎస్ఐ డి.శేఖరం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, హెల్మెట్ వినియోగం, ప్రాముఖ్యత, ట్రాఫిక్ నిబంధనలు, కొత్త క్రిమినల్ చట్టాలు, సైబర్ క్రైమ్ నుంచి ఎలా జాగ్రత్తపడాలి అనే అంశాలను విద్యార్థులకు వివరించారు. ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ పట్టణంలోని విజయ మెడికల్ కూడలి వద్ద మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో యువత పాత్ర ఎంతో కీలకమని, ట్రాఫిక్ నియమాలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని సూచించారు. మైనర్ డ్రైవింగ్ పూర్తిగా నిషేధించబడినదని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు వాహనాలు అప్పగించకూడదని తెలిపారు. అలాగే ఎస్ఐ శేఖరం మాట్లాడుతూ కొత్త క్రిమినల్ చట్టాల్లో వచ్చిన మార్పులు, సైబర్ మోసాల నుండి ఎలా రక్షించుకోవాలి, అనుమానాస్పద లింకులు, అన్నౌన్ కాల్స్, ఓటీపీ షేరింగ్ వంటివాటిపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పరుగు పందానికి మేడివాడ విద్యార్థిని ఎంపిక

రావికమతం, నవంబర్ 25, మేజర్‌న్యూస్: మండలంలో మేజర్ పంచాయతీ మేడివాడ గ్రామానికి చెందిన విద్యార్థిని మోపాడ భాగ్యశ్రీ జాతీయ స్థాయి 100 మీటర్ల పరుగు పందెనికి స్టాండ్ బై కి ఎంపికైంది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో మేడివాడ హైస్కూల్ కు చెందిన భాగ్యశ్రీ మండల స్థాయి నియోజకవర్గ స్థాయి డోజర్ స్థాయి జిల్లా స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచింది. ఈ మేరకు రాష్ట్రస్థాయి పోటీలకు ఆమెను ఎంపిక చేశారు. పల్నాడు జిల్లా వినుకొండలో మంగళవారం నిర్వహించిన పోటీలలో కూడ ప్రతిభ కనబరిచింది. దీంతో లక్నోలో నిర్వహించనున్న జాతీయ స్థాయి 100 మీటర్ల పరుగు పందానికి భాగ్యశ్రీని స్టాండ్ బై గా ఎంపిక చేశారు.



## కరక మాజీ సర్పంచ్ యన్నంశెట్టి చిన సత్యారావు మృతి

బుచ్చయ్యపేట, నవంబర్ 25, మేజర్‌న్యూస్: కరక గ్రామ మాజీ సర్పంచ్ యన్నంశెట్టి చిన సత్యారావు మృతి చెందారు. కొద్ది కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతు మంగళవారం తెల్లవారుజాముున కరక గ్రామ తన స్వగృహంలో తుది శ్వాస విడిచారు. గతంలో ఆయన కరక గ్రామానికి సర్పంచ్ గా పనిచేశారు. కొద్ది కాలం పాటు పలు గ్రామాలలో విఆర్వోగా కూడా సేవలు అందించారు. అలాగే ఎల్ఐసి ఏజెంట్ గా కూడా పనిచేశారు. ప్రస్తుతం వారి సతీమణి రమణమ్మ గ్రామ సర్పంచ్ గా పనిచేస్తున్నారు. వీరి కుటుంబ సభ్యులు సుదీర్ఘకాలంగా రాజకీయాల్లో కొనసాగుతున్నారు. జడ్పిటిసి దొండా రాంబాబు, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ సత్య రావు పార్థీవ దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని తెలిపారు. మండలంలోని వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు సత్యారావు అంతిమయాత్రలో పాల్గొన్నారు.



## సినీ డైరెక్టర్ గీతా కృష్ణ వ్యాఖ్యలపై మండిపడుతున్న దళిత సంఘాలు

**- తెలుగు రాజ్యం యూట్యూబ్ ఛానల్ యాజమాన్యం, యాంకర్ లపై ఎస్సీ, ఎస్టీ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలి**

**- దళిత సంఘాల నేత సింగర్ రాజు**



అనకాపల్లి, నవంబర్ 25, మేజర్ న్యూస్: సినీ డైరెక్టర్ గీతా కృష్ణ తెలుగు రాజ్యం యూట్యూబ్ ఛానల్ లో దళితులను కించపరుస్తూ, అంబేద్కర్ మీద, మాల, మాదిగ వంటి దళితుల మీద సోషల్ మీడియా సాక్షిగా అసభ్య పదజాలంతో కించపరిచి మాట్లాడిన నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ చట్ట ప్రకారం సినీ డైరెక్టర్ గీతా కృష్ణ, తెలుగు రాజ్యం యూట్యూబ్ ఛానల్ యాజమాన్యం, యాంకర్ లపై చర్యలు తీసుకోవాలని పట్టణ సిఐ ప్రేమ్ కుమార్ ను కోరారు. ఈ మేరకు ఫిర్యాదు చేసి మాట్లాడుతూ అంబేద్కర్ ప్రవేశపెట్టిన రాజ్యాంగ రిజర్వేషన్ల వలనే సమాజంలో దళితులు మాల, మాదిగలను వ్యంగ్యంగా మాట్లాడారని, దళితులు డాక్టర్లు, ఇంజనీర్లు, ఉన్నతాధికారులు కావడం వలనే సమాజంలో అనేక అన్యాయాలు, అనార్ధాలు జరిగిపోతున్నాయంటూ అన్నారని, సమాజంలో ఉన్నతంగా ఉన్న దళితల వలన ఏమేమి అన్యాయాలు జరిగినవో ఆయన నిరూపించాలని డిమాండ్ చేశారు. డాక్టర్ అంబేద్కర్ పై చేసిన విమర్శలపై కూడా ఎస్సీ, ఎస్టీ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు చెప్పారు. దీనిపై పట్టణ సిఐ స్పందిస్తూ ఉన్నతాధికారుల దృష్టికి ఫిర్యాదు అంశాన్ని తీసుకువెళ్లి వారి ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని అన్నారు.

## దొంగతనాలతో ప్రజల్లో భయం

మునగపాక, నవంబర్ 25, మేజర్‌న్యూస్: మండలంలో నాగులపల్లి గ్రామంలో జగ్గయ్యపేట అగ్రహారం దరి శరగడం నాగలక్ష్మి ఇంట్లో సోమవారం రాత్రి దొంగలు పడి ఇంట్లో ఉన్న విలువైన వస్తువులను దొంగలించారు, సరగడం నాగలక్ష్మి కుమారుడు చెన్నైలో ప్రైవేటు ఉద్యోగం చేస్తుండగా కుమారుడు దగ్గరికి నాగలక్ష్మి వెళ్లడంతో, ఇంట్లో ఎవరూ లేరని భావించి, సుమారు 10 కేజీల వెండి,బంగారు వస్తువులు, పోయినట్లు బాధితులు శరగడం నాగలక్ష్మి, కుమార్తె పద్మ అల్లుడైన బొడ్డేడ నాగేంద్ర మునగ పాక పోలీసులకు ఫిర్యాదు చేశారు, ఎస్ ఐ పి ప్రసాద్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు



## రైతన్నను రారాజుగా చేయాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**- రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు**



దుంబ్రిగుడ, నవంబర్ 25, మేజర్‌న్యూస్: రైతన్నను రారాజుగా చేయాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ టి సుబ్బారావు అన్నారు. మండలంలోని పోతంగి పంచాయితీ పెదపాడు గ్రామంలో మంగళవారం పోతంగి పంచాయితీ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఈశ్వరి ఆధ్వర్యంలో రైతుఇంటింటికి వెళ్లే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రానున్న ఐదేళ్లలో రైతన్నను రారాజుగా చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలుపరుస్తున్న సందేశాన్ని ప్రతి ఒక్క రైతు పాటించి ఆ లక్ష్యం దిశగా అడుగులు వేయాలని చెప్పారు. గిరి రైతులు నూతన సాగు విధానాలను ఆచరించడంతోపాటు రసాయన ఎరువుల వినియోగం తగ్గిస్తూ, సేంద్రీయ వ్యవసాయం ప్రోత్సహించడం, నీటి లబ్ధిదారుగా పంట సాగులో నూతన సాగు పద్ధతులు అవలంబించాలని సూచించారు. ఇదే క్రమంలో ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను రైతులకు వివరించి ముఖ్యమంత్రి సందేశాన్ని రైతులకు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుపరిచే రైతంగ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి స్వామి, మాజీ ఎంపీపీ దన్నే రావు, మాజీ సొసైటీ బ్యాంక్ చైర్మన్ భాస్కరరావు, మండల టిడిపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటర్ మ్యాపింగ్ పై శిక్షణా తరగతులు

అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 25, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ ఎన్నికల ( ప్రత్యేక రివిజన్ ) మరియు ఓటర్ల మ్యాపింగ్ పై ఈరోజు జిల్లాలో గల అందరు ఈఆర్ఓ లు , ఏ ఈఆర్ఓ లు మరియు ఎన్నికల డిటి లతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా ఇప్పటి వరకు జరిగిన మ్యాపింగ్ పురోగతి పై సమీక్ష చేస్తూ ఓటర్ల మ్యాపింగ్ మరియు మ్యాపింగ్ చేసిన ఓటర్లకు వారి సంతానమును కూడ నమోదు చేయవలెనని (యాడ్ ప్రోజెని) త్వరితగతిన చేయవలెనని ఆదేశములు జారీచేసియున్నారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ వై.సత్యనారాయణ రావు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ వాసు నాయుడు పాల్గొన్నారు.



## పాఠశాలలను పరిశీలించిన ఎంఈఓలు




**నరసన్నపేట, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలినాయుడు మంగళవారం పలు పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. విద్యార్థుల అసెస్మెంట్ రికార్డ్స్ ను, పాఠశాల రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల ప్రగతి పై ఉపాధ్యాయులతో చర్చించారు. మెరుగైన విద్యా బోధన అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనాన్ని ప్రభుత్వ మెనూ ప్రకారం అందించాలని నిర్వాహకులకు సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని విజ్ఞప్తి చేశారు.

## జనసేన కార్యాలయంలో ప్రజా సమస్యల వినతులు

**: స్వీకరించిన ఎమ్మెల్యే కొణతాల**



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 25, మేజర్ న్యూస్:** స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో అనకాపల్లి నియోజకవర్గ ప్రజల మరియు కూటమి కార్యకర్తలు నుండి వారి సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మంగళవారం స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను శ్రద్ధగా విని వారి సమస్యలపై సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని ప్రజలకు మరియు కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు.

## ఇల్లు లబ్ధిదారుల పాత బకాయిలు చెల్లించాలి



**కోటబొమ్మాళి, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** వైకాపా ప్రభుత్వ హయాంలో ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారుల మిగతా బకాయిలను లబ్ధిదారులకు చెల్లించాలని పలువురు సభ్యులు కోరారు. మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు ఆద్వర్యంలో, ఎండీవో కె. ఫణీంద్రకుమార్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు సభ్యులు మండలంలోని సమస్యలను అధికారులకు తెలిపారు. దీనిలో భాగంగా హరిశ్చంద్ర పురం ఎంపీటీసీ గ్రామంలోని రోడ్డు మరమ్మత్తులను సరిచేసి సీసీ రోడ్డును వేయాలని ఎన్నిసార్లు అధికారులను కోరిన, రోడ్లు భవనాల శాఖ అధికారులు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ప్రస్తుత ఓటర్ లిస్టుల్లో కుటుంబసభ్యులు పేర్లు విడివిడిగా ఉన్నాయని వాటిని సరిచేయాలని, శ్రీపురం కూరగాయల మార్కెట్ వద్ద శీతల గిడ్డంగి నిర్మాంచాలని రెవెన్యూ అధికారి ప్రసాదరావును ఎంపీటీసీ బొడ్డు అప్పన్న కోరారు. జాబ్ కార్డు కోసం ఉపాధిహామీ వేతనదారులు తప్పని సరిగా ఈకెవై చేయించుకోవాలని, ప్రభుత్వం నుంచి ఇల్లు మంజూరు కావాలంటే వారికి తప్పని సరిగా జాబు కార్డు తీసుకోవాలని ఉపాధిహామీ ఏపీవో జి. హరిప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దుక్క రోజారామక్రిష్ణ, పీఏసీఎస్అద్యక్షురాలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, సభ్యులు హేమసుందరరాజు, బి. దివాకర్, పి. వెంకటరావు, మండల పరిషత్ కార్యాలయ ఏవో నారాయణరావు, అన్నిశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## శక్తియాప్ అవగాహన కార్యక్రమం..



**శ్రీకాకుళం, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం పట్టణంలోని సత్యసాయి ఉన్నత పాఠశాలలో మంగళవారం శక్తి యాప్ అవగాహన కార్యక్రమాన్ని ఏఎస్ఐ అరుణ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులకు శక్తి యాప్ ఉపయోగాలను పనిచేయు విధానాన్ని తెలియపరచి, యాప్ లోని టోల్ ఫ్రీ నెంబర్లు వివరాలు వివరించి ఎలా పని చేస్తాయో తెలియజేశారు. అన్ని రకాల పోలీస్ సేవలు శక్తి యాప్ తో లభిస్తాయి అని, మహిళలు బాలిక సంరక్షణ కోసం యాప్ ఆధునిక టెక్నాలజీతో రూపొందించబడిందని టీం సభ్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

## శ్రీకాకుళంలో తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం సమావేశం



**శ్రీకాకుళం, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం పట్టణంలో తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం సర్వసభ్య సమావేశం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కంపెనీ అధ్యక్ష, కార్యదర్శులు బీవీ రవీంద్ర, బియ్యంనాయుడు, అడిషనల్ సెక్రెటరీ గణేష్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జీవి రమణమూర్తి, వైకుంఠరావు హాజరై కార్మికుల సమస్యలపై, యూనియన్ బలోపేతం విస్తృతంగా చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాంతీయ కార్యదర్శి కే. వైకుంఠరావు మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వంలో ట్రై పార్టీ అగ్రిమెంట్ ని తుంగలో తొక్కి, కార్మిక చట్టాలను మార్చి కార్మికులకు చాలా నష్టం కలిగే విధంగా కొన్ని ఆర్డర్లన్నీ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు దృష్టికి సమస్యలను తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి మళ్లీ పాత పద్ధతిలో ఆర్డర్లన్నీ ఇటీవల కాలం ఇవ్వడం జరిగిందన్నారు. ఉద్యోగుల పట్ల ఈ ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలియజేస్తూ రాబోయే పేరివిజన్ ఉద్యోగులందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సభకు కార్మికులు కార్మిక సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా 15 మంది సభ్యులు తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘంలో సభ్యత్వం తీసుకోవడం జరిగింది.

## పి ఎల్ పురం లోచెత్త సంపద కేంద్రాన్ని తనిఖీ చేసిన డీఎల్పీఓ



**మెలియాపుట్టి, నవంబర్ 25, మేజర్‌న్యూరిస్:** మెలియాపుట్టి మండలం పెద్ద లక్ష్మీపురం గంగరాజుపురం గ్రామాల లోని కేంద్రంలో చెత్త సంపద కేంద్రా లను డి ఎల్ పి ఓ ఐ .వి .రమణ మంగళవారం తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ...సంపద కేంద్రంలో వర్మీ కంపోస్టు తయారీ చేసి రైతులకు అమ్మకాల జరపాలని సూచించారు. సేంద్రియ ఎరువుల పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల పరిశుభ్రంగా ఉంచాలన్నారు .ఆయనతో పాటు గ్రామ సర్పంచ్ బైపోతు ఉదయ్ కుమార్, కార్యదర్శి శివాజీ, సచివాలయ సిబ్బంది ,తదితరులు ఉన్నారు

## నామినల్ రోల్ సమస్యలు పరిష్కారం కోసం ఫిర్యాదుల విభాగం ఏర్పాటు

**– జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు**



**అనకాపల్లి, నవంబర్ 25, మేజర్ న్యూస్:** జిల్లాలోని 2026 మార్చిలో జరగబోయే పదవ తరగతి పరీక్షల నామినల్ రోల్ లో సమస్యలు పరిష్కారం కొరకు జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి, అనకాపల్లి కార్యాలయములో ఫిర్యాదుల విభాగం ఏర్పాటు చేయడమైనదని అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లాలోని అన్ని యాజమాన్య ఉన్నత పాఠశాలల ప్రధానోపాద్యాయులు నామినల్ రోల్ లో ఏదైనా సమస్యలు, సందేహాలు ఉన్నట్లయితే ఏర్పాటు చేసిన ఫిర్యాదుల విభాగంలో ఈ క్రింది తెలిపిన ఫోన్ నంబరులను ఉదయం 10.30 నుంచి 5.00 లోపు సంప్రదించవలసినదిగా కోరడమైందని అన్నారు. అనకాపల్లి జిల్లా కార్యాలయం సహాయ సంచాలకులు ఏ. శ్రీధర్ రెడ్డి సెల్ - 9885393454, పర్యవేక్షకులు కే.రామలింగేశ్వర రావు సెల్- 9490462025, సీనియర్ సహాయకులు ఈ. సంతోష్ కుమార్ శర్మ సెల్- 9550826416 నంబర్లు సంప్రదించాలని కోరారు.

## రహదారుల శాఖ భవనములో కార్పొరేషన్ జనరల్ బాడీ సమావేశం

**- రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు**



అచ్చుతాపురం నవంబర్ 25 మేజర్ న్యూస్.. విజయవాడలో రహదారులు మరియు భవనాల శాఖ కార్యాలయంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అధ్యక్షతన రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ జనరల్ బాడీ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలో జరుగుతున్న పనులు, త్వరలో జరగబోవు కార్యక్రమాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కొంతమంది డైరెక్టర్లు వారి ప్రాంతాలలో చేపట్టబోవు రహదారుల విస్తరణ పనుల కోసం నిధులు కేటాయించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మరియు ఎండి శ్రీనివాస రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

## బల్క్ డ్రగ్స్ పార్క్కు భూములు ఇవ్వం



**నక్కపల్లి, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు కు మా భూములు ఇవ్వడం జరగదని దొండవాక,పెద్దతీనార్ల గ్రామస్తులు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు ఆధ్వర్యంలో నక్కపల్లి తహశీల్దార్ నరసిం హమూర్తి కు వినతి పత్రం అందజేసారు. భూ సాగు దార్లు, కోళ్ళు ఫారాలు పై ఆధారపడి జీవిస్తున్న వారు బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు కు, రోడ్డు కు కానీ మేము భూములు ఇవ్వడం జరగదని మా సమాస్యను ప్రభుత్వం ద్రుష్టికి తీసుకుని వెళ్ళాలని అన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నరసింహం హమూర్తి ప్రస్తుతం రోడ్డు కొరకు మాత్రమే భూములు తీసుకుంటామని తెలిపారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్ గారు ద్రుష్టికి తీసుకుని వెళ్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో భూ సాగు దార్లు కె. నారాయణ, ఎం. సోమోరు, జే. రమణ, ఎం.కాశీఅమ్మోరు, జే. తాతబ్బాయి, కె. దుర్గాలు, కె. దేవి, కె. నూకరాజు, ఎం. మధు, ఎం. దేవుడు, సి. హెచ్. బంగారి తదితరులు పాల్గొన్నారు.

## 27 న విద్యుత్ సరఫరా కు అంతరాయం



కొత్తూరు, నవంబర్ 25, మేజర్‌న్యూస్: కొత్తూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్లు పనులు నిర్వహణ కోసం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడనున్నట్లు ఎలక్ట్రికల్ ఎ ఇ వెల్లడించారు. టెక్కలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహ కుమార్ ఆదేశాలు మేరకు పారాపురం, కుంచాల పేట ,ఒంగ్రుజోల,మెట్టూరు, గూనభద్ర, నీలకంఠపురం,ఉప్పరపేట,ఇరపాడు, గొట్టిపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉదయం 8గంటల నుండి సాయంత్రం 5వరకు నిలిపి వేస్తున్నట్లు ఎ ఇ తెలిపారు. ఈ గ్రామాల ప్రజలు విద్యుత్ శాఖ అధికార్లు కు సహకరించగలరని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నైపుణ్యం తోనే యువతకు ఉపాధి

### - నైపుణ్యాలే అభివృద్ధికి నాంది..!

### - శివరామ టెక్నికల్ ట్రైనింగ్ ఇనిస్ట్యూట్ ప్రారంభోత్సవంలో 'దువ్వాడ' సోదరులు



పలాస, నవంబర్ 25, మేజర్‌న్యూస్: నైపుణ్యం తోనే యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని,నైపుణ్యాలే వారి అభివృద్ధికి నాంది పలుకుతుందని పలాస పిఏసిఎస్ పూర్వ అధ్యక్షులు దువ్వాడ శ్రీధర్ ( బాబా), పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం సీనియర్ కౌన్సిలర్ పలు కార్మిక సంఘాల గౌరవ అధ్యక్షులు దువ్వాడ శ్రీకాంత్ సంయుక్తంగా పేర్కొన్నారు.మంగళవారం పలాస కాశీబుగ్గ పురపాల సంఘం పరిధిలో గల కోసంగిపురం వద్ద నూతనంగా నిర్మించిన ' శివరామ టెక్నికల్ ట్రైనింగ్ ఇనిస్ట్యూట్' ను దువ్వాడ సోదరులు ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా దువ్వాడ సోదరులు మాట్లాడుతూ.. ప్రపంచంలో కార్మికుల కొరత ఉందని,ఈ నేపథ్యంలో ప్రపంచంలోనే అగ్రశ్రేణి టాలెంట్ హబ్ గా ఎదగడానికి మన దేశానికి చాలా అవకాశాలు ఉన్నాయని,అయితే స్కిల్, సెమీ స్కిల్డ్ కార్మిక శక్తి అవసరమని వారు తెలిపారు.రానున్న రెండు దశాబ్దాలు తర్వాత ప్రపంచ కార్మిక కొరత తీవ్రం కానుందని,యువ జనాభా,పెరుగుతున్న శ్రామిక శక్తితో భారతదేశం బలమైన స్థితిలో ఈ అంతరాన్ని పూరించడంలో ముందు వరుసలో ఉండే అవకాశాలు ఉన్నాయన్నారు.మూలపేట ఓడరేవు పూర్తి అయితే శ్రీకాకుళం జిల్లా గొప్ప పారిశ్రామిక ప్రాంతంగా బాసిల్లే అవకాశం ఉందని,ముఖ్యంగా పలాస,టెక్కలి నియోజకవర్గాలలో అనేక పరిశ్రమలు నెలకొల్పేందుకు పెట్టుబడిదారులు సిద్ధంగా ఉన్నారన్నారు.ప్రధానంగా ఉద్దానంలో యువత వలసలు పోవడం పరిపాటిగా మారిందని,అయితే యువత నైపుణ్య అభివృద్ధిలో శిక్షణ పొందితే మంచి ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉంటుందని దువ్వాడ శ్రీధర్ అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో శివ, వల్లభ రావు,నక్క అనిల్,సాయి వర్ధన్,రామారావు,రవి తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రీయ పద్ధతి ద్వారా పంటలు పండించాలి

### - ఎచ్చెర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్

### - సన్నా చిన్న కారు రైతులకు సూచనలిచ్చిన వ్యవసాయ అధికారులు



రణస్థలం, నవంబర్ 25, మేజర్‌న్యూస్: రణస్థలం మండలం రణస్థలం పంచాయతీ లో రైతన్న సేవలో... మన మంచి ప్రభుత్వం లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా సన్న, చిన్నకారు రైతులకు గిట్టుబాటు ధరలు సమకూర్చుటకు మరియు నేలకు తగ్గ పంటలు పండించాలని, సేంద్రీయ పద్ధతి పంటలు పండించాలని, సులువైన మార్గాలతో అధిక దిగుబడి ఇచ్చే పంటలను ఎంచుకోవాలని స్థానిక శాసనసభ్యులు నడికుదుటి ఈశ్వర రావు అన్నారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు ఈ సందర్భంగా మాట్లాడుతూ గిట్టుబాటు ధరలు వచ్చేంతవరకు దగ్గరలో గల గిడ్డంగులలో కొంత స్థలం కల్పిస్తే రైతులు పండించే పంటలను నిల్వ చేసుకోవటానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో , రైతు భరోసా కేంద్ర ప్రతినిధులు, అగ్రికల్చరల్ ఆఫీసర్ , రైతన్నలు ,ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకట రమణ , మహాదాసు రమణయ్య , జనసేన నాయకులు సువ్వాడ రామారావు , కెల్లా హేమంత్, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది, క్లస్టర్ పాల్గొన్నారు.

## రైతులు ప్రత్యామ్నాయ పంటలు పండించాలి

### - జాయింట్ కలెక్టర్ పి పృథ్వి రాజ్ కుమార్



రణస్థలం, నవంబర్ 25, మేజర్‌న్యూస్: రణస్థలం మండలం రణస్థలం పంచాయతీలో మంగళవారం జాయింట్ కలెక్టర్ డి. పృథ్వి రాజ్ కుమార్ రణస్థలం గ్రామం నందు రైతన్న... మీ కోసం కార్యక్రమం అమలు జరుగుతున్న తీరు గురించి స్థానిక రైతులు మరియు వ్యవసాయ అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. రైతుల ఆదాయం పెంచేలా, వరి పంట నుండి ఇతర పంటల వైపు రైతులను ప్రోత్సాహించేలా వారికి అవగాహన కల్పించి ప్రణాళికలు తయారు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానిక ధాన్యం సేకరణ కేంద్రం నందు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఆఫీసర్ , అగ్రికల్చరల్ ఏవో , ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు, ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకట్రావు , ఎక్స్ సర్పంచ్ మహాదాసు రమణయ్య, జనసేన నాయకులు సువ్వాడ రామారావు, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాంధీనగర్ ప్రాంతంలో పందుల స్వైర విహారం..



నరసన్నపేట, నవంబర్ 25, మేజర్‌న్యూస్: నరసన్నపేట మేజర్ పంచాయతీ గాంధీనగర్ 4వ వీధి ప్రాంతంలో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. పెంపకం దారులు పరిసర ప్రాంతాలలోని పందులను ఈ ప్రాంతానికి తరలించి గాంధీనగర్ 4, ఇందిరానగర్ మధ్య వాటి నివాసాన్ని ఏర్పాటు చేశారు. నరసన్నపేట పట్టణంలోని పలు ప్రాంతాల నుండి వ్యర్థపదార్థాలను తెచ్చి ఈ ప్రాంతంలో వాటికి తిండి పెట్టి మేపుతున్నారు. ఊరికి దూరంగా పెంచుకోవాలని సూచించిన గ్రామపంచాయతీ సిబ్బంది, పట్టణం నడుమ పెంచుతున్నా చర్యలు చేపట్టడంలో విఫలమయ్యారు. పట్టణంలో పందుల పెంపకం నిషేధించినప్పటికీ ఈ ప్రాంతంలో మాత్రం ఎటువంటి నిషేధాలు అమలు కావడం లేదు.గాంధీనగర్ నాలుగు వీధులు, ఇందిరానగర్ ప్రాంతాల్లో పందుల సంచారం గతము కంటే సంచారము అధికమైంది. వీటి సంచారం అది కావడం వల్ల పారిశుద్ధ సమస్యతో పాటు ఆరోగ్య సమస్య కూడా ఉత్పన్నమయింది .పలుమార్లు గ్రామపంచాయతీ సిబ్బందికి అధికారులకు తెలియజేసినప్పటికీ, ఎటువంటి చర్యలు చేపట్టలేదని స్థానికులు తెలియజేశారు. గతంలో ఊరికి దూరంగా పందులు పెంపకం నిర్వహించాలని, గ్రామపంచాయతీ అధికారులు పెంపకం దారులను హెచ్చరించినప్పటికీ పెంపకం దారుల్లో ఎటువంటి మార్పు లేదు. పట్టణం నడిబొడ్డున ఉన్న గాంధీనగర్ 4 ప్రాంతాన్ని పెంపకానికి అనువైన కేంద్రంగా పెంపకం దారులు ఎంచుకోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పందులు స్వైర విహారంతో వాటి నుండి దుర్వాసన, దోమల వ్యాప్తి ఈ ప్రాంతంలో ఎక్కువై పలువురు జ్వరాల బారిన పడుతున్నారు. వ్యర్థ పదార్థాలను తెచ్చి పరిసర ప్రాంతాల్లో వెదజల్లడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారి పారిశుధ్య సమస్య ఏర్పడుతుంది. గ్రామపంచాయతీ అధికారులు ఇప్పటికైనా చర్యలు చేపట్టాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు..

## ఆ రెండు కేజీలు ధాన్యం ఎవరికి ?

### - రైతులును నిలువు దోపిడీ చేస్తున్న మిల్లర్లు



కోటబొమ్మాళి, నవంబరు 25, మేజర్‌న్యూస్: అందరికీ అన్నం పెట్టే రైతు వద్ద నుండి మిల్లర్లు నిలువు దోపిడీ చేస్తున్నారని వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు అన్నెపు రామారావు అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సొంత మండలం అయిన కోటబొమ్మాళి లో ధాన్యం కొనుగోలులో అవకతవకలు జరుగుతున్నాయని, మిల్లులకు తీసుకు వస్తున్న రైతుల నుంచి 80 కేజీల బస్తాకు బదులు అదనంగా మరో రెండు కేజీలు ఇస్తే గాని ధాన్యం కొనుగోలు చేయమని మిల్లర్లు నసేమిరా అంటున్నారని ఆయన ఆరోపించారు. మంగళవారం సర్వసభ్య సమావేశానికి వచ్చిన ఆయన ప్రత్యేకంగా విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పండించిన పంటను ప్రతిబస్తకు 80 కేజీలకు బదులు అదనంగా రెండు కేజీలు ఇవ్వడంతో రైతులు నష్టపోతున్నారని, ఈ రెండు కేజీల ధాన్యం యొక్క లక్షల రూపాయలు మొత్తం ఏమవుతుందని, ఎవరికి వెళ్తుందని ప్రశ్నించారు. మంత్రి మాత్రము ప్రతి ఒక్క గింజని కొనుగోలు చేస్తామని, గిట్టుబాటు ధరకే రైతులు వద్దనుండి ధాన్యం కొనుగోలు చేస్తామని చెప్తున్నారని, మిల్లర్లు దోపిడీ చేస్తున్న రెండు కేజీలు ధాన్యంకు మంత్రి లెక్క చెప్పాలని కోరారు. ఇంతలా దోపిడీ జరుగుతున్నా మంత్రికి కానరాదా అని దుయ్యబట్టారు. ఒక వ్యవసాయం మంత్రి సొంత మండలంలోని ఇలా ఉంటే మిగతా మండలాల్లో, రాష్ట్రంలో దోపిడీ ఎలా జరుగుతుందో తెలుసుకోవాలని అన్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు ఎంపీటీసీ సభ్యుడు బొడ్డు అప్పన్న ఉన్నారు.

# ఆంధ్ర టీం కెప్టెన్ గా చంద్రలేఖ

కోటబొమ్మాళి, నవంబరు 25, మేజర్‌న్యూస్: హర్యానాలోని సోనిపాట్ లో ఈ నెల 27 నుండి 30 వ తేదీలలో జరుగు సబ్- జూనియర్ నేషనల్ కబడ్డీ పోటీలలో ప్రాతినిధ్యం వహించే ఆంధ్ర బాలికల జట్టు కెప్టెన్ గా కోటబొమ్మాళి బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని చంద్రలేఖను ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు ఎంపిక చేశారు. ఈమె ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. గోవిందరావు, వ్యాయామ ఉపాధ్యాయులు సి.హెచ్. వాసుదేవరావు, వెంకట్రావు,గణేష్ ఉపాధ్యాయ సిబ్బంది మరియు ఎస్.ఎం.సి చైర్మన్ బోయిన.వెంకటరమణ సంతోషం వ్యక్తం చేశారు.

